ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 320, పేజీలు : 12 వెల : 6.50

హెచ్-1బి వీసా రెన్యువల్ ఇక అమెరికాలోనే.. 9లో


చైనా భూకంపంలో 6 వేలుపైగా ఇళ్లు ధ్వంసం

# మార్పులపై నేతల్లో టెన్షన్



## రాష్ట్రంలో వేడెక్కిన రాజకీయం
## పలువురు ఎమ్మెల్యేలకు స్థానచలనం
## పార్టీ శాసనసభ్యులు, మంత్రులతో విడివిడిగా చర్చలు జరుపుతున్న సీఎం జగన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తాజా రాజకీయం వేడెక్కుతుంది. అధికార పార్టీలో ఎంఎల్‌ఏల సీట్లు మార్పులు ఆ పార్టీ వర్గాల్లో టెన్షన్ వాతావరణం సృష్టిస్తోంది. విడుపులు, చేర్పులు, మార్పులు విషయంలో సీఎం జగన్ ఎలా స్పందిస్తారనే సందిగ్ధత ఆ పార్టీ వర్గాల్లో ఉంది. ఇప్పటికే 11 మంది ఎంఎల్‌ఎలకు సీఎం జగన్ స్థానచలనం కలిగించారు. వారిలో మంత్రులు సైతం ఉన్నారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ తమ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో సీఎం జగన్ పలు అంశాలకు సంబంధించి పలు నియోజక వర్గాల ఎంఎల్‌ఏలను తన కార్యాలయానికి పిలిపించుకుని వరుస మంతనాలు సాగిస్తున్నారు. మంగళవారం కూడా ఆయన పలువురు ఎంఎల్‌ఏలు, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో చర్చలు జరిపారు. రాజమండ్రి గ్రామీణం, పిఠాపురం, పత్తిపాడు, జగ్గంపేట, పి,గన్నవరం, రామచంద్రాపురం, నరసాపురం, పోలవరం, ఉండి, ఉంగుటూరు, విజయవాడవెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, అవనిగడ్డ, పెడన, దర్శి, పొన్నూరు, పెనుగొండ, రాయదుర్గం, కల్యాణదుర్గంతో పాటు మొత్తంగా 35 నుంచి 42మంది ఎంఎల్‌ఏలను సీఎం జగన్ కార్యాలయం నుంచి వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పిలుపులు అందాయంటున్నారు. నేటి సమాచారాన్ని అనుసరించి కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే కిలారు రోశయ్యలకు సీఎం కార్యాలయం నుంచి పిలుపు వచ్చిందంటున్నారు. వీరితో పలు అంశాలపై సీఎం విడివిడిగా విస్తృతంగానే చర్చించారు. ఆయా నియోజవర్గాల నుంచి తమకు అందిన నివేదికలను ప్రస్తావించి, పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశించారు. అవస ≫2



మంగళవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న విపక్ష ఎంపిలు

# మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

పార్లమెంటు వద్ద విపక్ష ఎంపీల ఆందోళన 2లో

# అప్రమత్తంగా ఉండండి

## కరోనా వ్యాప్తిపై అధికారులను హెచ్చరించిన సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ అంశానికి సంబంధించి కేంద్ర హెచ్చరికలను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యశాఖాధికార యంత్రాంగానికి సూచించారు. ముందస్తుగా కొవిడ్ నియంత్రణ చర్యల విషయంలో అప్రమత్తమై అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి వైద్యసహాయక చర్యలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోవిడ్ విషయంలో అప్ర మత్తంగా ఉండాలంటూ కేంద్రం రాష్ట్రానికి హెచ్చరికలు జారీ చేసింది. ఆ మేరకు రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సుదాన్ష్ పంత్ లేఖ రాసారు. కేరళలో వెలుగు చూసిన కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే ఈ వైరస్ ప్రభావంతో 10మందికిపైగా మరణించినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఈ కొత్తవేరియంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్రం రాష్ట్రాలను హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ వేరియంట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తగిన వైద్యసహయక చర్యలు తీసుకోవాలని సీఎంఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం మరో పర్యాయం వైద్య, ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగానికి కీలకాదేశాలు చేసారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా మనం పీవర్స్ సర్వేను నిర్వహిస్తున్నామన్నాం, ≫2

# 17మంది ఐఎఎస్‌ల బదలీ, పోస్టింగ్‌లు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 17మంది ఐఏఎస్‌లకు బదిలీలు, పోస్టింగ్‌లను ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారంరాత్రి ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 9మందిని బదిలీ చేసింది. 8మంది కొత్తవారికి పోస్టింగ్‌లు ఇచ్చింది. శ్యాప్ ఎండీగా హెచ్‌ఎం ధ్యానచంద్రను నియమించారు, గ్రామవార్డు సచివాలయలశాఖ డైరెక్టర్‌గా టీఎస్‌చేతన్, అదనపు డైరెక్టర్‌గా గీతాంజలి శర్మ, బీసీ వేల్ఫేర్‌శాఖ డైరెక్టర్‌గా జె,శివశ్రీనివాస్, తిరుపతి జాయింట్ కలెక్టరుగా శుభం బన్సల్, సత్యసాయిజిల్లా జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టరుగా కొల్లాబత్తుల కార్తిక్, ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ సీఈవోగా ≫2

# ఇది రాష్ట్ర భవిష్యత్తు మార్చే ఆయుధం

## నేడు భోగాపురంలో 'యువగళం' ముగింపు సభకు భారీ ఏర్పాట్లు
## చంద్రబాబు, బాలకృష్ణ, పవన్‌లు రాక



భోగాపురంలో యువగళం ముగింపు సభ ఏర్పాట్ల దృశ్యం

**విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** పుడమి పులకరించేలా .చరిత్ర కొత్త అధ్యాయం లిఃంచేలా యువగళం పాదయాత్ర ముగింపుసభ విజయవంతం చేయడానికి టీడీపీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో మధ్యాహ్నం 3గంటలకు ముగింపు సభ ప్రారంభంకానున్నది. పెద్దఎతున్న ఇరు పార్టీ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యం ≫2






మంగళవారం న్యూఢిల్లీలో సమావేశమైన ఇండియా కూటమి నేతలు

# సీట్ల షేరింగ్‌పై 'కూటమి' కమిటీ

## ఎంపీల సస్పెన్షన్‌పై 22న దేశవ్యాప్త ఆందోళనకు 'ఇండియా' పిలుపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాల కూటమి 'ఇండియా' నేతలు మరోసారి భేటీ అయ్యారు. ఢిల్లీలోని అశోక హోటల్ లో ఈ సమావేశానికి వేదికైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, శరద్ పవార్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ, ఉద్ధవ్‌ఠాక్రే ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే వ్యూహాలు, ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండాగా ఈ సమావేశంలో చర్చించనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తుల కోసం చర్చలు జరిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. 22న దేశవ్యాప్త ఆందోళనకు ఇండియా కూటమి పిలుపునిచ్చింది. ఎంపిల సస్పెన్షన్ నిరసిస్తూ కూటమి దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది. జాతీయ కూటమి కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కమిటీ కన్వీనర్‌గా పార్టీ సీనియర్ నేత ముకుల్ వాస్నిక్‌ను నియమించింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, సీనియర్ నేత మోహన్ ప్రకాష్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇది తక్షణమే అమలులోకి వస్తుందని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు ఏర్పరచుకునే విషయమై అన్ని అంశాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా మల్లికార్జునఖర్గే పేరును ఈ సమావేశంలో పశ్చిమబెంగాల్ సిఎం, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించారు. పిఎం రేసులో తన పేరును తెరపైకి తీసుకురావడం పట్ల ఖర్గే విముఖత వ్యక్తం చేస్తూ సున్నితంగా తిరస్కరించారని విపక్ష కూటమి వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని, ఎన్నికల అనంతరమే ప్రధాని ఎవరనేది ఖరారు చేద్దామని మమతా సోమవారం వెల్లడించగా మరుసటి రోజే ఈ విషయంలో ఆమె యూటర్న్ తీసుకున్నారు. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ నిర్వహిస్తున్న ఈ నాలుగవ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల షేరింగ్ అంశమే ఈ సారి సమావేశంలో కీలక ఎజెండాగా ఉందని. పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన వ్యవహారంలో హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌పై విపక్షాలు, బిజెపి మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశం జరుగుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, లోక్‌సభలో సీట్ల షేరింగ్ కోసం ఐదుగురు సభ్యులతో కూడిన నేషనల్ అలయెన్స్ కమిటీని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. సీట్ల సర్దుబాటు వ్యవహారాలపై కూటమి భాగస్వామ్యులతో కమిటీలోని నలుగురు సీనియర్ నేతలు సంప్రదింపులు జరుపుతారు. ఈ కమిటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోహన్ ప్రకాష్ సారథ్యం వహిస్తారు. ఆయన కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రులు సల్మాన్ ఖుర్షీద్, ముకుల్ వాస్నిక్ ఉంటారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేషనల్ అలయెన్స్ కమిటీని ఏర్పాటు చేశారని, తక్షణం ఇది అమల్లోకి వస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించారు.

# మార్పులపై నేతల్లో టెన్షన్

రాన్ని బట్టి అభ్యర్థులను మారుస్తామని, కొందరిని నియోజకవర్గంనుంచి పోటీకి ఆదేశిస్తామని సీఎం జగన్ వారికి చెప్పినట్లు సమాచారం.ఎవ్వరికైనా పార్టీ టిక్కెట్లు రాకపోతే,వారిని పార్టీ దూరం పెట్టిందని భావించవద్దని,ఆ స్థాయిలో వారికి సముచిత హోదాతో కూడిన పదవులు,గుర్తింపు ఇస్తామని సీఎం జగన్ తెలిపినట్లు సమాచారం.ప్రస్తుతం సీఎం జగన్ మంతనాలు జరిపిన కృష్ణా,గుంటూరు,తూర్పుగోదావరి జిల్లాల ఎంఎల్‌ఏలో అయిదుగురు తిరిగి వచ్చే ఎన్నికల్లో అవకాశం లేదంటున్నారు.సీఎం జగన్ మంత్రులు జోగి రమేశ్,ఉపాధ్యాయశ్రీ చరణ్ తదితరులతో సీఎం జగన్ వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోని పరిస్థితిపై సమీక్షించారు.తమ,తమ నియోజకవర్గాలపైనే దృష్టి పెట్టి పనిచేయాలని ఆదేశించారు.తనకు విధేయంగా ఉంటే సరిపోదని, ప్రజలకు అందుబాటులోను ఉండాలని సీఎం జగన్ వారితో ముక్కుసూటిగా చెప్పినట్లు సమాచారం.ఇద్దరు మంత్రుల నియోజకవర్గాలలో పార్టీ పటిష్టంగా ఉందని,మరింత మందిని పార్టీ దిశకు ఆకర్షించే దిశలో చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.మద్దాలి గిరి,తిప్పల నాగిరెడ్డి,టిజెఆర సుధాకర్‌బాబులకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు లభించే అవకాశం లేదని ఇప్పటికే అధికార పార్టీ స్పష్టం చేసింది.వారి,వారి నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జీలను నియమించి,వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నామని తెలిపింది.సీఎం జగన్ అభ్యర్థులను మార్పు చేస్తున్న నియోజకవర్గాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు అధికంగా ఉన్న నియోజకవర్గాలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను మార్పు చేస్తున్నారు.ఆయా నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ పర్యాయం పలువురు ఎంపీలను ఎంఎల్‌ఏలుగా రంగంలోకి దింపే అవకాశం ఉందంటున్నారు.అభ్యర్థుల మార్పులు,చేర్పుల వలన టిక్కెట్టు దక్కని ఎంఎల్‌ఏలు,ఇన్‌చార్జీలు ఎన్నికల దృష్టిలో ఉంచుకుని ప్రచారాన్ని సాగించాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.ఆ నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను బలిష్టం చేసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.



మంగళవారం భోగాపురం వద్ద యువగళం ముగింపు సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టిడిపి నేతలు

# ఇది రాష్ట్ర భవిష్యత్తు మార్చే ఆయుధం

110 ఎకరాల విశాల ప్రాంగణంలో సభ ఏర్పాటు చేశారు. 8 అడుగుల ఎత్తు , 200 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పుతో వేదిక సిద్ధంచేశారు. వేదికపై 600 మంది ఆసీనులయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. అయిదు కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించిన యువగళం. అరాచకపాలనపై సమరశంఖం పూరించిన యువగళం జైత్రయాత్ర. 226 రోజుల్లో 3132 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర సాగిన విషయం పాఠకులకు తెలిసిందే.సోమవారం సాయంత్రంతో గాజువాక ,అగనంపూడి వద్ద యువగళం పాదయాత్ర పైలాన్ ఆవిష్కరించి ,పాదయాత్ర ముగిసింది. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర విజయోత్సవ సభ -నవశకం పేరుతో భారీ స్థాయిలో టీడీపీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఆరులక్షల మంది ప్రజలు, అభిమాన్లు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు సినీనటులు , ఎమ్మెల్యే బాలకృష్ణ, జనసేన అధినేత ,సినీనటుడు పవన్ కల్యాణ్‌లు హాజరవు తున్నారు.యువగళం -నవశకం బహిరంగసభ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్నాయని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇదీ ఇలా ఉండగా, ఈ సభకు రాష్ట్ర నలుమూలాల నుంచి అభిమాన్లు, కార్యకర్తలు, అభిమాన్లు హాజరుకావడానికి టీడీపీ సన్నాహాలు చేసింది.అయితే ప్రభుత్వం జనం రాకుండా చేసేందుకు పలు అడ్డంకులు సృష్టిం చిందని టీడీపీ ఆరోపించింది. రాష్ట్ర నలుమూ లలు నుంచి ప్రజలు , కార్యకర్తలు అందుబా టులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి చేరుకునే విధంగా టీడీపీ చర్యలు చేపట్టింది. టీడీపీ ఐదు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే మొదటిసారి.ఈ సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూల నుంచి సభకు వచ్చే ప్రజలు తరలించడానికి విశాఖ, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు మూడున్నర లక్షల మంది జనాలను, కార్యకర్తలను తరలించడానికి టీడీపీ ఏర్పాట్లు చేసింది. విశాఖ-విజయనగరం మధ్య కట్టిన కటౌట్లు, జెండాలతో ఆ ప్రాంతమంతా పసుపు జాతరను తలపిస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:19/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 126845
2nd Prize Rs.7000/- 04872
3rd Prize Rs.3500/-
13836 20385 28792 56292 56498
71423 83856 87543 89372 99698
4th Prize Rs.200/-
0906 1291 2147 2285 3319 4188 5096
6008 6300 9927
5th Prize Rs.100/-
1282 1883 2110 2601 6019 6602 8575
9028 9475 9477
6th Prize Rs.50/-
0022 1352 2590 4731 6585 7736 8890
0048 1491 2605 4909 6599 7794 8960
0172 1560 2927 5046 6672 7809 9066
0178 1574 3364 5188 6716 7886 9174
0266 1702 3478 5415 6740 7892 9327
0360 1842 3672 5511 6876 8210 9361
0473 1897 3843 5538 6907 8320 9421
0746 1946 3885 5587 6941 8408 9437
0794 1970 3891 5859 7005 8443 9518
0848 2031 4037 5968 7093 8586 9841
0948 2340 4146 6031 7214 8604
1203 2387 4239 6067 7230 8729
1220 2399 4307 6210 7231 8738
1233 2412 4339 6405 7301 8801
1236 2568 4547 6459 7321 8804

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 417284
2nd Prize Rs.7000/- 61924
3rd Prize Rs.3500/-
00842 09850 19908 38953 43529
47179 49662 79701 82744 99051
4th Prize Rs.200/-
0383 0704 3313 4696 5992 6328 7994
8114 8804 9638
5th Prize Rs.100/-
1073 2303 3421 3553 3802 4394 4856
7090 8309 9191
6th Prize Rs.50/-
0022 1348 2733 4398 6219 8085 9219
0025 1480 2734 4646 6240 8252 9534
0176 1581 2956 4759 6424 8323 9573
0219 1653 3188 4776 6735 8415 9664
0264 1712 3559 4920 6743 8486 9678
0354 1813 3586 4990 6746 8489 9688
0359 1903 3640 5002 6897 8552 9730
0361 2063 3645 5042 7005 8611 9780
0447 2064 3820 5242 7219 8708 9786
0490 2105 4038 5266 7332 8777 9960
0647 2213 4156 5497 7384 9003
0738 2384 4159 5823 7689 9062
0823 2528 4167 5951 7914 9108
1035 2538 4179 6116 7924 9143
1209 2708 4350 6206 7969 9171

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:19/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174949
2nd Prize Rs.7000/- 94206
3rd Prize Rs.3500/-
03804 12146 38750 44113 57800
60773 64700 68915 83116 85602
4th Prize Rs.200/-
0708 1882 2421 2860 3664 5226 5571
6744 7565 9246
5th Prize Rs.100/-
0543 1993 2079 3654 5125 5172 7901
7932 8852 8901
6th Prize Rs.50/-
0011 1577 3214 4028 5706 7017 8550
0054 1623 3249 4155 5732 7047 8621
0422 1799 3261 4245 5942 7125 8988
0503 1948 3264 4311 5981 7137 9015
0587 2036 3306 4364 6103 7251 9080
0630 2296 3352 4551 6309 7307 9230
0646 2304 3476 4578 6415 7342 9308
0705 2360 3504 4741 6483 7430 9506
0706 2538 3584 4807 6487 7528 9707
0809 2595 3691 4827 6580 7594 9821
0930 2647 3710 4835 6582 7660
0952 2664 3740 5132 6692 7665
0994 3020 3887 5210 6747 8145
1339 3082 3923 5427 6759 8273
1529 3126 3942 5474 6818 8289

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 739303
2nd Prize Rs.7000/- 26719
3rd Prize Rs.3500/-
14126 26735 27714 38649 39666
47533 63727 70432 78308 91027
4th Prize Rs.200/-
1659 2355 4706 5594 5596 7655 7662
8652 8928 9243
5th Prize Rs.100/-
0418 0496 1889 2834 5147 5879 7217
8409 8476 8911
6th Prize Rs.50/-
0099 1342 3159 5514 6931 8142 9480
0114 1495 3277 5604 6953 8170 9504
0158 1674 3534 5770 7144 8179 9595
0495 1679 3711 5847 7317 8486 9607
0522 1864 4277 5891 7333 8765 9689
0586 2087 4417 5911 7504 8822 9762
0654 2103 4433 5976 7526 8887 9811
0748 2264 4531 6240 7597 8969 9823
0759 2354 4546 6470 7608 9103 9881
0823 2615 4673 6539 7623 9141 9939
0871 2619 4701 6576 7737 9296
1120 2650 5074 6602 7786 9319
1149 2705 5301 6619 7815 9385
1175 2910 5379 6733 8015 9407
1295 3104 5511 6859 8054 9425

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 252115
2nd Prize Rs.7000/- 61458
3rd Prize Rs.3500/-
00175 29104 30715 40546 50467
55977 66274 77920 80822 94476
4th Prize Rs.200/-
0037 1586 2013 3689 4392 5928 8637
8940 9942 9989
5th Prize Rs.100/-
1031 1951 2010 5803 6990 7441 8054
8176 8555 8933
6th Prize Rs.50/-
0056 1670 2800 4472 5893 7374 9010
0087 1751 3162 4500 5980 7451 9080
0095 1855 3301 4529 6020 7478 9109
0247 2017 3611 4734 6308 7498 9213
0356 2024 3645 4910 6353 7730 9235
0436 2077 3665 5094 6497 7811 9462
0588 2171 3680 5097 6549 8225 9540
0606 2179 3747 5104 6655 8303 9794
0824 2211 4031 5309 6659 8315 9828
0915 2316 4034 5345 6667 8459 9935
1075 2361 4129 5363 6918 8504
1109 2408 4251 5367 6921 8550
1163 2561 4277 5779 6954 8707
1227 2718 4301 5824 7121 8743
1274 2784 4368 5839 7308 8852

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 386891
2nd Prize Rs.7000/- 13003
3rd Prize Rs.3500/-
32845 56415 58096 74922 78214
82569 87627 88388 88755 90322
4th Prize Rs.200/-
0090 1679 1888 2388 3435 4794 5469
5644 6055 7047
5th Prize Rs.100/-
1491 1944 1960 3404 3483 5208 6442
7762 8042 8997
6th Prize Rs.50/-
0037 1167 2580 3782 6181 8229 9377
0114 1260 2660 4272 6393 8242 9484
0243 1419 2716 4314 6453 8298 9505
0255 1426 2906 4604 6589 8392 9513
0333 1477 2917 4891 6606 8448 9520
0377 1547 2970 5053 6724 8520 9726
0458 1749 3006 5178 6846 8650 9762
0495 1759 3019 5231 6871 8677 9803
0550 1822 3047 5289 7044 8737 9834
0696 1851 3122 5414 7108 8764 9892
0699 2263 3371 5588 7151 8850
0945 2342 3497 5605 7550 8923
1023 2437 3535 5706 7759 9115
1047 2444 3657 5740 7761 9204
1103 2556 3686 6166 7832 9298

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 292174
2nd Prize Rs.7000/- 80311
3rd Prize Rs.3500/-
05844 10001 21186 50572 54963
66355 66707 67303 77590 91598
4th Prize Rs.200/-
0352 0827 1306 2971 3853 4872 4917
5159 6508 6546
5th Prize Rs.100/-
1291 1663 1855 2846 3612 4314 5418
7158 7173 8455
6th Prize Rs.50/-
0189 2448 4173 5730 7187 8342 9517
0531 2458 4184 5750 7269 8357 9536
0752 2567 4346 5833 7294 8454 9623
0847 2810 4365 5960 7335 8524 9639
0939 2998 4433 6135 7357 8525 9670
0967 3055 4442 6419 7403 8580 9690
1073 3126 4510 6428 7551 8723 9693
1150 3165 4685 6544 7610 8829 9697
1382 3505 4712 6566 7840 8856 9915
1617 3618 4974 6625 7946 8870 9916
2022 3633 5219 6854 7988 8874
2164 3636 5355 6872 8015 8984
2233 4003 5413 6882 8025 9004
2309 4113 5628 7096 8204 9071
2360 4149 5700 7144 8279 9117

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 697492
2nd Prize Rs.7000/- 57359
3rd Prize Rs.3500/-
00434 14491 38730 38765 40880
55409 62733 73889 78839 87253
4th Prize Rs.200/-
0999 1946 4399 5102 6116 7347 7844
8498 8801 9507
5th Prize Rs.100/-
1637 3222 3986 6903 7227 8067 8311
8714 9652 9721
6th Prize Rs.50/-
0151 1304 2933 4089 5245 6746 9189
0260 1459 3014 4105 5304 7162 9413
0323 1554 3068 4391 5368 7175 9471
0396 1557 3088 4442 5406 7369 9500
0450 1797 3097 4489 5410 7402 9551
0551 1853 3276 4503 5473 7496 9587
0557 2027 3283 4816 5632 7650 9631
0615 2154 3330 5004 5777 7767 9837
0756 2178 3451 5019 5876 8264 9913
0774 2272 3489 5021 5883 8365 9944
1040 2318 3510 5039 6122 8485
1079 2632 3562 5040 6131 8657
1163 2641 3765 5135 6153 8918
1217 2687 3805 5197 6230 9099
1247 2832 3981 5232 6422 9166

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:19/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 425146
2nd Prize Rs.7000/- 36764
3rd Prize Rs.3500/-
07594 09389 11565 19441 32550
53741 58082 58379 61526 70421
4th Prize Rs.200/-
0597 0824 1086 3040 4626 6023 6078
7516 8430 9417
5th Prize Rs.100/-
0634 2395 2434 3434 4847 5534 6612
8288 8712 9031
6th Prize Rs.50/-
0001 1551 2826 4095 5777 7076 8793
0094 1612 2934 4135 5906 7081 8864
0203 1660 3042 4136 5943 7216 8985
0265 1715 3156 4229 5948 7269 9087
0343 1817 3206 4247 6019 7331 9563
0613 1853 3227 4366 6028 7420 9624
0620 1972 3315 4445 6121 7457 9684
0767 1974 3461 4600 6151 8012 9918
0860 2119 3464 4978 6726 8092 9950
0984 2125 3644 5058 6785 8127 9967
1059 2211 3713 5085 6836 8191
1190 2230 3860 5098 6895 8319
1200 2478 3975 5246 6905 8343
1239 2672 3990 5402 7039 8511
1248 2759 4027 5737 7052 8623

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 534241
2nd Prize Rs.7000/- 53347
3rd Prize Rs.3500/-
11149 35436 38921 55717 57569
67750 88438 90891 92953 97332
4th Prize Rs.200/-
1123 2268 2470 2573 3594 5938 6157
6395 7292 8076
5th Prize Rs.100/-
0390 1216 1279 5441 6370 6499 7417
7811 8323 9733
6th Prize Rs.50/-
0167 1256 2624 4954 6789 8197 9484
0207 1275 2644 4972 7019 8276 9515
0219 1302 2663 5024 7104 8295 9618
0258 1331 2734 5154 7295 8381 9643
0279 1355 2748 5166 7328 8578 9654
0317 1676 2787 5378 7411 8611 9719
0318 1743 3233 5399 7433 8721 9777
0574 1901 3290 5506 7584 8826 9814
0691 2038 3300 5521 7699 8853 9825
0779 2258 3441 6084 7769 8984 9919
0821 2337 3818 6312 7800 9120
1050 2346 3969 6352 7880 9299
1054 2517 4406 6447 7934 9412
1078 2568 4758 6656 8002 9434
1253 2616 4785 6753 8148 9437

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:19/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 843327
2nd Prize Rs.7000/- 54464
3rd Prize Rs.3500/-
19364 21622 32210 32759 43919
65448 76139 76900 87455 98637
4th Prize Rs.200/-
1898 2314 3246 6493 6853 7117 7576
8014 8450 9129
5th Prize Rs.100/-
0402 0622 0950 1381 3231 4320 4349
8256 8596 8792
6th Prize Rs.50/-
0002 0876 2257 3307 4744 5971 8182
0105 1017 2305 3430 4753 6029 8200
0126 1042 2309 3519 4774 6274 8606
0227 1062 2556 3563 4877 6585 8635
0277 1127 2674 3584 4998 6589 8854
0290 1200 2687 3626 5025 6795 8987
0341 1341 2761 3865 5030 6813 9504
0354 1434 2819 3899 5113 7012 9652
0445 1527 2853 3974 5134 7129 9747
0458 1551 2894 4019 5253 7342 9851
0612 1684 3030 4107 5344 7484
0679 1794 3047 4136 5385 7545
0698 1802 3084 4173 5465 7600
0711 1836 3232 4286 5611 7762
0803 1911 3263 4705 5885 8034

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 742977
2nd Prize Rs.7000/- 42146
3rd Prize Rs.3500/-
18137 29418 31626 39917 42212
53384 64986 75732 86244 97727
4th Prize Rs.200/-
0148 1511 4680 5006 5040 5936 6878
8197 8489 8932
5th Prize Rs.100/-
1270 1704 4511 5429 6186 6611 8831
9291 9296 9826
6th Prize Rs.50/-
0113 0984 2565 4969 6094 7113 8712
0209 1103 2970 5077 6099 7182 8897
0303 1456 3172 5163 6103 7314 9167
0311 1600 3216 5287 6130 7322 9262
0340 1734 3329 5289 6324 7387 9308
0377 1800 3388 5425 6385 7420 9399
0445 2002 3551 5467 6432 7646 9490
0471 2024 3654 5503 6514 7695 9692
0515 2152 3820 5561 6609 8073 9743
0643 2185 3845 5596 6681 8110 9964
0723 2245 4024 5699 6725 8247
0731 2257 4062 5749 7022 8313
0732 2267 4141 5776 7033 8324
0762 2429 4405 5993 7080 8332
0976 2522 4562 6068 7101 8705

# రాష్ట్ర ప్రభుత్వ ప్రజావిధానాల సలహాదారుగా నేమాని

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ విధానాల సలహాదారులుగా సీనియర్ పాత్రికేయుడు నేమాని వివిఎస్ భాస్కరామం (భాస్కర్) నియమితులయ్యారు. కొద్ది కాలం నుంచి ఖాళీగా ఉన్న ఈ పదవిలో నేమాని నియమితులయ్యారు. విశాఖలో ఓ దినపత్రిక గాజువాక ప్రాంత కంట్రిబ్యూటర పనిచేసిన నేమాని అనంతర కాలంలో పాత్రికేయరంగంలో పలు బాధ్యతలను నిర్వహించారు.ప్రస్తుతం ఆయన ఓ టీవీ చానల్‌లో ఎడిటర్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఆయనను ప్రభుత్వ విధానాల సలహాదారుగా ప్రభుత్వం నియమించింది.



మంగళవారం తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ నజీర్

# స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి: గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించినట్లు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. రెండురోజుల తిరుమల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న గవర్నర్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్,డైరీలను అందజేశారు. ఆలయం వెలుపల భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు నడిచారు. గవర్నర్ వెంట తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్ ఉన్నారు.

# అప్రమత్తంగా ఉండండి

ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం,అదే తరహాలో వెంటనే కేంద్రం తాజా హెచ్చరికలు రీత్యా సర్వే నిర్వహించాలని, కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1 లక్షణాలు ఎవ్వరిలోనైనా గుర్తిస్తే వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు.కోవిడ్ సెకండ్ వేవ్ సమయంలోనే మనం ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. దీని వలన మనం చాలా వరకు కోవిడ్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40వేలకుపైగా ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో వచ్చాయన్నారు. రోజుకు 60వేలపైగా కోవిడ్ పరీక్షలు నిర్వహించే సామర్ధ్యానికి ఏపీ చేరుకుంది.

తాజా సమాచారాన్ని అనుసరించి ఆక్సిజన్‌బెడ్డులు,కోవిడ్ గుర్తింపు పరీక్షల అంశంలో మరింత సమర్ధవంతంగా వ్యవహరించాలన్నారు.విలేజీ క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు కుడా కోవిడ్ వైద్యసేవలు అందించే దిశలో చర్యలుండాల న్నారు. ఆక్సిజన్ ఉత్పత్తి యూనిట్లు, కాన్‌సెన్‌ట్రేటర్లు ఎక్కువ సంఖ్యలో అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో అవసరమై మందులు అందుబాటులో ఉంచాలన్నారు.మందుల విషయంలో ఎక్కడా రాజీ ఉండకూడదన్నారు. కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై ప్రజలకు విస్తృతంగా తెలిసి,వారిని ఏ విధంగా ఆ వ్యాధి శోకకుండా ఉండవచ్చో అనే విషయంలో అవగాహన కల్పించాలన్నారు. మాస్కులు, స్టేరిజైర్స్ విని యోగం దిశలో వారిని సిద్ధం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ సందర్భంలోనే కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై గురించి ప్రయోజనదారులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఈ అంశంపై అన్ని స్థాయిల వైద్యాధికారులతో సమీక్షించి,వారిని కార్యోన్ముఖులను చేసినట్లు ఏపీ వైద్య ఆరోగ్యశాఖాధికారి ముద్దా తిరుమల కృష్ణబాబు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఇది మంచి చర్యని సీఎం జగన్ అంటునే ప్రతి ఆస్పత్రిలో కోవిడ్ వార్డులు. చికిత్స గదులు ప్రత్యేకంగా ఉండాలన్నారు. ఆరోగ్యసిబ్బందికి చికిత్సా సమయంలో వారు వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి అప్రమత్తం చేయాలన్నారు.ప్రతి ఆసుపత్రిలోను ప్రపంచ ఆరోగ్యసంస్థ స్టాండర్డ్స్ అనుగుణంగా నాణ్యమైన మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఆస్పత్రిలో మందుల నాణ్యాతా ప్రమాణాలపై దృష్టి పెట్టాలన్నారు.

ఇదే సమయంలో ప్రజారోగ్య వ్యవస్థ కచ్చితమైన పనితీరుతో వ్యవహరించాలన్నారు. పారిశుద్ధ్య పరిస్థితులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు.ఆ అధికారి పరిధిలోని వివిధ స్థాయిల యంత్రాంగాన్ని కోవిడ్ నియంత్రణ పర్యవేక్షణ చర్యల్లో అప్రమత్తం చేయాలన్నారు, సాధ్యమైనంత వరకు ముందస్తు చర్యలతో కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1 మన రాష్ట్రంలోకి విస్తరించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# 17మంది ఐఎఎస్‌ల బదలీ,పోస్టింగ్‌లు

సేతు మాధవన్, మధ్యాహ్న భోజనం పథకం ప్రత్యేకాధికారిగా ఎస్ఎస్ శోబిక,పాడేరు సబ్ కలెక్టర్‌గా పెద్దిటి ధాత్రిరెడ్డి,పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా అపూర్వ భరత్,కొవ్వూరు సబ్ కలెక్టర్‌గా అశుతోష్ శ్రీవాస్తవ, కందుకూరు సబ్ కలెక్టర్‌గా జి,విద్యార్ధి, తెనాలి సబ్‌కలెక్టర్‌గా ప్రభాకర్ జైన్, మార్కాపురం సబ్ కలెక్టర్‌గా రాహుల్‌మీనా, ఆదోని సబ్ కలెక్టర్‌గా శివనారాయణ శర్మ, రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా ఎస్.ప్రశాంత్‌కు మార్లు నియమితులయ్యారు.వీరిలో9మందిని బదిలీ చేసింది.8మంది కొత్తవారికి పోస్టింగ్‌లు ఇచ్చింది.

# మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

## 141కి పెరిగిన బహిష్కృత సభ్యుల సంఖ్య

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఈ రోజు లోక్‌సభలో గందరగోళం సృష్టించిన 49 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఎంపిలు మొత్తం శీతాకాల సమావేశాల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోయింది. ఈ చర్యతో ప్రస్తుత సెషన్‌లో సస్పెన్షన్‌కు గురైన ఎంపిల సంఖ్య 141కి చేరింది. సోమవారం 33 మంది లోక్‌సభ ఎంపిలు, 45 మంది రాజ్యసభ ఎంపిలు అంటే మొత్తం 78 మంది ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. సస్పెండ్ అయిన ఎంపిల్లో డానిష్ అలీ, ప్రతిభాసింగ్, దినేష్ చంద్ర యాదవ్, ఎస్టీ హసన్, శశిథరూర్, సుప్రియాసూలే, డింపుల్ యాదవ్, రవ్‌నీత్ సింగ్ బిట్టు ఉన్నారు. దీంతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సుశీల్ కుమూర్ రింకూ, కాంగ్రెస్‌కు చెందిన మనీష్ తివారీ, చందేశ్వర్ ప్రసాద్, మాలారాయ్, కార్తీ చిదంబరం కూడా సస్పెండ్ అయ్యారు. ఎంపిల సస్పెన్షన్ ప్రతిపాదనపై పలువురు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఎంపిని తిట్టినవాడు సభలో కూర్చుంటాడని, ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తున్నారని, ఇది ఏ ప్రజాస్వామ్యమని ఓ ఎంపి అన్నారు. నియంతృత్వానికి స్వస్తి పలకాలి. లోక్‌సభలో ప్లకార్డులతో నిరసన తెలిపి, హెచ్చరించిన తర్వాత కూడా రచ్చ కొనసాగించినందుకు ఈ ఎంపిలను సస్పెండ్ చేశారు. మహాబలిసింగ్, ఎం.దనుష్కుమార్, ఎస్.సెంథిల్‌కుమార్, దినేశ్వర్ కామత్‌లను కూడా సస్పెండ్ చేశారు. కొత్త సభకు ఎవరూ ప్లకార్డులు తీసుకురాకూడదని ఇప్పటికే నిర్ణయించామని, అయినా అదే చేశారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రతి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈ ఎంపిలందరినీ శీతాకాల సమావేశాల మొత్తానికి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ తర్వాత, డింపుల్ యాదవ్ మాట్లాడుతూ, మేము మా అభిప్రాయాలను తెలియజేయాలను కుంటున్నాము కాబట్టి ఈ చర్యతీసుకున్నాము. పార్లమెంట్ భద్రత విషయంలో జరిగిన పొరపాట్లపై చర్చ జరగాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాత్రమే కోరుతున్నామని అన్నారు. పోలీసులంతా అమిత్ షా ఉన్న తర్వాత ఇక్కడికి వచ్చి ఎందుకు మాట్లాడలేకపోయారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి మ.1.07, ఉత్తరాభాద్ర రా.11.10,
వ.ఉ.7.24-8.55, దు.ఉ.8.44-9.28,
2) రా.10.47-11.38
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** గంటలు గంటలుగా ప్రతివిషయంలోనూ ఆలోచించే విధానాలకు స్వస్తి చెబుతారు.

**వృషభం:** పొరపాటు సమాచారాన్ని విని నిజమని నమ్ముతారు. పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం:** మీ ప్రణాళికలు ఆలోచనలు, పద్ధతులు నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకోగలుగుతాయి.

**కర్కాటకం:** ఆధునిక కాలానికి తగిన విధంగా వ్యవహార శైలిలో మార్పులను చేయాలని భావిస్తారు.

**సింహం:** అనుకూలమైన ఉత్తర్వులను అందుకుంటారు. చురుకుదనాన్ని కలిగి ఉంటారు.

**కన్య:** గృహం మార్పు చేయాలన్న ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ఓర్పు కలిగి ఉంటారు.

**తుల:** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ సర్దుబాట్లను చేయగలుగుతారు. ఆర్ధిక స్థితి ప్రతికూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** చాలా వరకు నేడు మీ అభిప్రాయాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడతాయి. ధనలాభం.

**ధనుస్సు:** వస్త్రధారణ, అలంకరణ పట్ల ఎక్కువ శ్రద్ధను కనబరుస్తారు. సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**మకరం:** ఉన్నత విద్య, విధి నిర్వహణలో సంతృప్తిని వ్యక్తపరుస్తారు. వస్తు కొనుగోలు.

**కుంభం:** ఇంచుమించుగా ప్రతివిషయంలోనూ ఎంతోకొంత అనుకూలతను సాధిస్తారు.

**మీనం:** నిజమైన ప్రేమాభిమానాలను కనబరచే వారిని గుర్తించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేర్, హైదరాబాద్

# జగన్‌రెడ్డికి అంగన్‌వాడీల ఆవేదన కనిపించడం లేదా?

## - 8 రోజులైనా వారి సమస్యలు పరిష్కరించలేదు
## - అంగన్‌వాడీల సమ్మెలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**
వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి అంగన్‌వాడీ మహిళల శాపం తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె బాటలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు మంగళవారం, ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేస్తుండగా పరిటాల సునీత, కలిసి తన మద్దతు తెలిపారు. మీ పోరాటంలో చివరి వరకు తెలుగుదేశం పార్టీ కలిసి ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అంగన్‌వాడీలకు కేవలం 4200 మాత్రమే వేతనం ఉండేదని, కానీ చంద్రబాబు ఏకంగా 10500కు ఆ వేతనాన్ని పెంచారని గుర్తు చేశారు. అలాగే ఆయాలకు 3వేలు ఉండగా 6వేలు పెంచారన్నారు. కానీ సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే 1000 రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పిన జగన్‌వారిని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీలు అడుగుతుంటే అంగన్‌వాడీల సమ్మెను అణిచివేసే ప్రభుత్వం చేస్తున్నారన్నారు. 8 రోజులైనా వారితో చర్చలకు జరపకుండా సచివాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపిస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఏవైనా వస్తువులు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలపై ఆధారపడి ఎంతో మంది పిల్లలు పేదలు ఉ న్నారని, ప్రస్తుతం వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇవన్నీ జగన్ మోహన్‌రెడ్డి కళ్లకు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను రేపు జరగనున్న యువగళం ముగింపు సభలో చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# జెమ్స్ హాస్పిటల్ కేంద్రంగా ముగ్గురు పేషెంట్ల అవయవదానం

**శ్రీకాకుళం, డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి**
శ్రీకాకుళంలోని జెమ్స్ హాస్పిటల ్ అవయవ దానానికి కేంద్ర బిందువుగా నిలిచింది. గత ముప్పయి రోజుల వ్యవధిలో ముగ్గురు బ్రెయిన్ డెడ్ పేషెంట్ల కుటుంబీకులు తమ వారి అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చారు. తాజాగా బ్రెయిన్ డెడ్ అయిన పేషెంట్ పి.రాజేశ్వరరావు అవయవదానానికి ఆయన కుటుంబ సభ్యులు సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన రాజేశ్వరరావు అనే వ్యక్తి మెదడులో రక్త నాళాలు చిట్లి చికిత్స కోసం ఈనెల 14వ తేదీన జెమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రి వైద్యులు గత ఐదు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయితే, రాజేశ్వరరావు చికిత్సకు ఏమాత్రం స్పందించలేదు. దీంతో వైద్యులు అవయవదానంపై ఆయన కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన కుటుంబ సభ్యులు సుముఖత వ్యక్తం చేయడంతో రాజేశ్వరరావు గుండెను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి, లివర్‌ను విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, కళ్ళను రెడ్‌క్రాస్‌కు శ్రీకాకుళం జెమ్స్ హాస్పిటల్ నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు హెలీకాప్టర్ ద్వారా తరలించారు. అవయవదానం చేసిన రాజేశ్వరరావుకు జెమ్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు.

## భవానీ మాల దీక్ష విరమణలకు పనులు ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 19, ప్రభాతువార్త' :** దుర్గమ్మభక్తులు ఏటా స్వీకరించే భవానీ మలల దీక్షల విరమణల పనులకు మంగళవారం నాంది పలికారు. ముందుగా ఆలయ పండితులు పూజా దికాలు నిర్వహించిన తదుపరి ఇఒ కెఎస్‌రామా రావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు పాల్గొని పనులు ప్రారంభించారు. అనంతరం ఇఒ దీక్ష విరమణలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయ అధి కారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో దీక్ష విరమణలకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# బహుముఖ ప్రతిభతోనే పోటీ ప్రపంచంలో రాణింపు

## - సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి
## - విజయవాడ వేదిక 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్



**విజయ వాడ, డిసెంబరు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో బహుముఖ ప్రతిభను కనబరిచినప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించగలుగుతామని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. కేవలం విద్యకే పరిమిత్త కాకుండా క్రీడా విభాగంలో సైతం విద్యార్థులు తమదైన ప్రతిభను చూపాలన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం 26వఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను కమీషనర్ ప్రారంభించారు. అతిధ్య జట్టు నుండి క్రీడా జ్యోతిని స్వీకరించినగరాణి, శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో క్రీడా సౌకర్యాల పెంపుకు అవసరమైన చర్యలు తీనుకుంటున్నామని తెలిపారు. క్రీడలతో విద్యార్థులు మానసీక వత్తిడిని అధికమించి మరింతగా విద్యపై దృష్టి నిలపగలుగుతారిన చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో కృష్ణా రీజియన్‌కు చెందిన 19 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 508 మంది క్రీడాకారులు తమ సత్తా చాటేందుకుపోటీ పడుతున్నారు. మొత్తం 18 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య, శిక్షణా మండలికార్యదర్శి కెవి రమణ బాబు, పంయిక్త కార్యదర్శి జానకిరామయ్య, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు జెఎస్ఎన్ మూర్తి, ఉప సంచాలకులుకె విజయభాస్కర్, ఎంఎవి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయసారధి తదితరులు పాల్గొన్నారు.



వైద్యులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# అనంత సూపర్ స్పెషాలిటీ మైలురాయి

## - 100 యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రాం పూర్తి
## - కార్డియాలజీ, న్యూరో వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**
అనంత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మైలురాయి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలటీ ఆసుపత్రిలో దిగ్విజయంగా నూరు యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రామ్ శస్త్ర చికిత్సలు పూర్తి అయిన సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కియా సిఇఒ డాంగిలిలు కేక్ కట్ చేసి వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వెబ్ సైట్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెనుకబడిన అనంతపురం వంటి ప్రాంతంలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నానరు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 7 విభాగాలలో స్పెషలిస్ట్ వైద్యులతో సేవలు అందించడం జరుగుతోందన్నారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరో సర్జరీ విభాగాలు అందుబాటులోకి రావడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గతంలో తాను ఎంపిగా ఉ న్న సమయంలో మెడికల్ కళాశాలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు అయిందన్నారు.
కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సూపర్ స్పెషాలిటీని అందుబాటులోకి తీసుకొచ్చి రోగులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా కార్పోరేట్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా కియా ఆర్డిటి వంటి సంస్థలు మ ఉందుకు వచ్చి సూపర్ స్పెషాలిటీకి అవసరమైన వైద్య పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. రాయలసీమలోనే అనంతపురం సూపర్ స్పెషాలిటీ మైలు రాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

# చెంగల్వరాయునికి కోటి దండాలు షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసినో షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



# తిరుమల సమాచారం

## సంప్రదాయంతో వందల సంవత్సరాలుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### - ఉదయం 11గంటలకు సర్వదర్శనం ప్రారంభం



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు మంగళవారం వేడుకగా కోయిల్ ఆళ్వారు తిరుమంజనం నిర్వహించారు. తిరుమల ఆలయంలో వందలసంవత్సరాలుగా ఈ మహాయజ్ఞం కార్యక్రమం చేపడుతున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గర్భాలయం, ఉప ఆలయాల గోడలకు ముప్పు వాటిల్లకుండా సుగంధ భరితమైన పరిమళ ద్రవ్యాలతో ప్రోక్షణం చేసినట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు నాలుగు గంటలపాటు దేవదేవుని ఆలయంలో కోయిల్ ఆళ్వారు తిరుమంజనం చేపట్టారు. మూల విరాట్టును పట్టుపరదాతో కప్పివేసి ఆనంద నిలయం నుండి బంగారువాకిలి, వెండివాకిలి, ధ్వజస్తంభం, ఆలయంలోని ఉప ఆలయాలు, ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామాగ్రి వస్తువులను నీటితో శుభ్రంచేశారు. శుద్ధిపూర్తయిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. చివరగా స్వామివారికి కప్పిన పరదాను తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం నివేదించారు.
ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, అశ్వర్థనాయక్, నాగసత్యం, డాక్టర్ తిప్పేస్వామి, తిరుపతి నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి,
ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, ఆలయ పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి కలియుగవైకుంఠం ముస్తాబు

### - ఆలయం ముందు పుష్పాలంకరణలతో భారీ సెట్టింగ్స్


**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవాలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనంద ˘నిలయంలోని వైకుంఠ ద్వారాలను తెరచే శుభముహూర్తాన భక్తులు భారీగా తరలిరానున్నారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, పరిసరాలను పూర్తిగా విద్యుద్దీపాలంకరణలు, పుష్పాలంకరణలు పనులు మొదలుపెట్టారు. స్వామివారు దేవ వైకుంఠాన్ని తలపించేలా ఆలయం ముందుభారీ సెట్టింగ్స్ రూపుదిద్దుకుంటోంది. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. టోకెన్, టిక్కెట్ లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. ఈ నేపథ్యంలో ఇలాంటి భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేసుకున్న అనుభూతి కల్పించేలా ఈ సెట్టింగ్స్, శ్రీమహావిష్ణువు, వైకుంఠద్వారం, వివిధ దేవతారూపాల సెట్టింగ్స్ చేస్తున్నారు.

# ట్రోలింగ్ చేసిన వారిపై దాఖలైన కేసుపై హైకోర్టు విచారణ

**ట్రోలింగ్‌కేసులపై విచారణ 4 వారాలు వాయిదా**
విజయవాడ, డిసెంబరు19, ప్రభాతవార్తప్రతినిధి: శాసనసభలో విపక్షనేత చంద్రబాబు అరెస్ట్ సందర్భంలో న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ జరిగింది. వీటికి బాధ్యులపై క్రిమినల కంటెంప్ట్ కింద దాఖలైన పిటిషన్లపై మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను న్యాయస్దానం మరో నాలుగు వారాలు వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంలో న్యాయస్దానం 26 మంది ప్రతివాదులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. నేటి విచారణ సందర్భంగా అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశించిన ప్రతివాదులలో అయిదుగురికి నోటీసులు జారీ కాలేదని వెల్లడించారు. వారి ఆచూకి గుర్తించటం కష్టంగా మారిందని కోర్టుకు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో నకిలీ అకౌంటుతో పోస్టింగ్‌లు పెట్టినట్లు ఆయన న్యాయస్దానం దృష్టిలో పెట్టారు. న్యాయమూర్తులను దూషిస్తూ పెట్టిన పోస్టుల్లో ఎక్కువ భాగం ఫేక్ అకౌంట్లు అని వివరించారు. వారికి నోటీసులు ఇవ్వటానికి సమయం కావాలని ఆయన న్యాయస్ధానాన్ని కోరారు. ఈ కేసులో కౌంటరు దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.
నాలుగు వారాల్లో తదుపరి విచారణ జరగనున్న దృష్ట్యా ఆ లోపు కౌంటరు దాఖలు చేయాలని సూచించింది. ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌ల చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆయన పిటిషన్లు విచారించిన న్యాయమూర్తులు, వారికుటుంబ సభ్యులపైన, విజయవాడ ఏసీబీ కోర్టు మహిళా న్యాయమూర్తిపైన దూషణలతో,
అశ్లీలమైన రీతిలో పోస్టింగ్స్ పెట్టడంతో వాటిని ఏపీ ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళింది. న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాల వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది.

# ఏసిబికి చిక్కిన అవినీతి అధికారి

## - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సెబ్ ఉద్యోగి



**ఒంగోలు, ప్రభాతవార్త** పకాశం జిల్లాలో ఏసీబీ అధికారులు అవినీతి మరిగిన చేపలను పట్టుకోవడంలో కాస్త వేగం పెంచారు. వరుసగా అవినీతి అధికారులను కటకటాల వెనక్కు పంపుతున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంగోలు సెబ్ జాయింట్ డైరక్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టి లంచం తీసుకుంటున్న మహ్మద్ ఫరూక్ అనే అధికారిణి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలుకు చెందిన స్వర్ణ మల్లిఖార్జునరావుకు చెందిన ఓ కారును టంగుటూరు మండలం జమ్ములపాలెంకు చెందిన డ్రైవర్ పట్టెల కుమార్ తీసుకుని ఇతర రాష్ట్రాల మద్యం తీసుకువచ్చి జిల్లాలో విక్రయాలను సాగిస్తుండేవారు. ఈ నేపథ్యంలో కుమార్‌ని పట్టుకున్న సెబ్ అధికారులు కారును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. కారు యజమాని మల్లిఖార్జునరావు తన కారు కోసం సెబ్ ఉన్నతాధికారులకు అప్పీలు చేసుకోవడంతో రూ.60వేలు ఫైన్ విధించారు. అధికారులు విదించిన అపరాధ రుసుమును చెల్లించిన అనంతరం మల్లిఖార్జున అధికారులను సంప్రదించారు. అయితే ఫైన్ చెల్లించినా కారు రిలీజ్ ఆర్డర్ కోసం క్యాంప్ క్లర్క్ ఫరూక్ అహ్మద్ రూ.15వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ముందుగా రూ.8వేలు చెల్లించిన మల్లిఖార్జునరావు తాజాగా మరో రూ.7వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఫరూక్ అహ్మద్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# దేశవ్యాప్తంగా భావి ఇంజనీర్ల ప్రతిభ వెలికితీసేందుకే ఆదిత్యలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** ాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. భారతదేశం అంతటా 47 నోడల్ కేంద్రాల్లో ఏకకాలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా న్యూఢిల్లీ ్లలో ప్రారంభమైన కార్యక్రమానికి ఎఐసిటీఇ చైర్మన్ ప్రో టి.జి.సీతారాం అధ్యక్షత వహించగా ఆదిత్య క్యాంపస్ నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐసిటీఇ ప్రతినిధులు ముఖ్య అతిథిగా ీయుక్తిీ అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, గౌరవ అతిథి ఐ4 సి కంపెనీ మేనేజర్ సౌరభ్ ఉబాలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక ్తలు మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఈ రోజు ఉదయం నుంచి రేపు రాత్రి వరకు నిర్విరామంగా విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెడుతూ నూతన ఆవిష్కరణలు ప్రపంచం ముందుకు తీసుకు వస్తారని అవి ఫల ప్రథంగా విజయవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన ఆవిష్కరణలతో దేశ వ్యాప్తంగా ఉన్న భావి ఇంజనీర్ల ప్రతిభను వెలికి తీయడానికి గౌరవ ప్రధాని మోడీ ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారని వివరించారు. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో దేశం నలుమూలల నుండి మొత్తం 27 టీంలు 189 మంది సభ్యులు
ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆలోచనలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లక్ష్మణరావు, డీన్ డాక్టర్ ఎస్. రమాశ్రీ , డీన్ జే.డి. వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన - రూ.39లక్షలతో కొత్త ఆలయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త** కాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలసి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. మంగళవారం ఆయన పరిశీలించిన మీదట మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జాతరలకు భిన్నంగా శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. దేవస్థానం సారధ్యంలో నిర్వహించే జాతరకు సంబంధించి ముత్యాలమ్మగుడివీధిలో ఏడు గంగమ్మల ఆలయాన్ని నిర్మించారు. అయితే ఇది పురాతనమైన ఆలయం కావటంతో నూతన ఆలయాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించుటకు నిర్ణయించినట్లు శ్రీనివాసులు తెలిపారు. రూ.39లక్షలు నిధులు కేటాయించినట్లు తెలిపారు.



భట్టివిక్రమార్కను శాలువా కప్పి అభినందిస్తున్న రుద్రరాజు

# తెలంగాణా డిప్యూటి సిఎంకు రుద్రరాజు అభినందనలు

**విజయవాడ, డిసెంబర్ 19, ప్రభాతువార్త' :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కను ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంగళవారం అభినందించారు.
ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. హైదరాబాద్‌కు వెళ్ళిన రుద్రరాజు డిప్యూటి సిఎంను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ తెలుగు రాష్ట్రాల రాజకీయ అంశాలపై అంతర్గత చర్చలు జరిపారు.

# 2024లో నగరి నుండే పోటీ

## - ఎవరికైనా టిక్కెట్ రాకుంటే అది వారిపొరబాటే - జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందరూ కోరుకుంటున్నాం - మంత్రి రోజా



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం వల్ల స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలందించే శక్తిని ఇస్తారని రాష్ట్రమంత్రి, నగరి ఎమ్మెల్యే ఆర్‌కె రోజా విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రజలు బాగుండాలని, మళ్ళీ ముఖ్యమంత్రి జగన్ రావాలని ,ప్రజా సమస్యలు దూరమై అందరూ బాగుండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. వైసిపి కార్యక్రమాల్లో, మంత్రివర్గ సమావేశాల్లోనూ ముందువరుసలోనే నేనుంటానని, రెండుసార్లు నగరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచానని, 2024లో కూడా తనకు టిక్కెట్ ఇస్తారని, రాదు అని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తూ శునకానందం పొందుతున్నారని రోజా మండిపడ్డారు.

వార్త

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.

-లాంగ్‌ఫెలో

# కలవరపెడుతున్న కరోనా?

కరోనా రక్కసి మళ్లీ విస్తరిస్తున్నదన్న వార్తలు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. పూర్తిగా కనుమరుగైపోయిందని భావిస్తున్న ఈపిశాచి మళ్లీ దేశంలో బుసలుకొట్టేందుకు ప్రయత్నిస్తున్నదనే సమాచారంతో అధికారవర్గాలు అప్రమత్తమయ్యాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల్లో, ఇతర కారణాలో ఏమోకానీ ప్రపంచం మొత్తాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి శాంతించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అస్తవ్యస్తమైన ప్రజాజీవితంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రయాణ సౌకర్యాలు, బస్సులు, రైళ్లు, విమానాలతోపాటు, హోటళ్లు, వాణిజ్యసముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు గత యేడాదిగా యధావిధిగా నడుస్తున్నాయి. ట్రాఫిక్ పరిస్థితి మామూలుస్థాయి కంటే పెరిగిపోయింది. కరోనాకాలంలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పతాకస్థాయికి చేరింది. పాలకులు కూడా ఆదాయం పెరుగుతున్నదని సంతోషపడ్డారు. మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారాలు ఉధృతంగానే నిర్వహించుకున్నారు. కరోనా విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదనే చెప్పొచ్చు. దాదాపు కరోనా అంతర్ధానమైందనే అనుకుంటున్న సమయంలో మళ్లీ ఆ మహమ్మారి దేశంలోకి ప్రవేశించింది. కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని, గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 260 కేసులు నమోదు కాగా ఐదుగురు మృతి చెందినట్లు సోమవారం కేంద్ర, ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళలో నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో మరొకరు పరలోకానికి పయనం కట్టారు. కేరళలో ఈ కరోనా కొత్తరూపంలో జెఎన్-1 బయటపడినట్లు కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా అరవై ఏళ్లపైబడిన వారు ఇతర అనారోగ్య సమస్యలున్నవారు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సోమవారం లేఖ రాసింది. జిల్లాల్లో అవసరం మేరకు కొవిడ్ పరీక్షలు జరిగేలా చూడాలని, ఆర్టీపిసిఆర్ టెస్టులను పెంచాల్సిందిగా సూచించింది. ముఖ్యంగా రాబోయే పండుగల సందర్భంగా వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రం సూచించింది. జెఎన్-1 ఇన్ఫెక్షన్ ఇతర వేరియంట్ల కంటే భిన్నంగా వ్యాధి లక్షణాలను కలుగచేస్తుందా? అనే అంశంపై ఇంకా స్పష్టతలేదని కేంద్రం పేర్కొంది. పొరుగునున్న సింగపూర్‌లో భారీగా కేసులు నమోదవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే లాక్‌డౌన్ దిశగా ఆ దేశం అడుగులు వేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మలేషియాలో కూడా కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. డిసెంబరు రెండోవారంలోనే ఇరవైవేల కేసులకుపైగా నమోదయ్యాయి. జెఎన్-1 వేరియంట్ సోకిన వారికి జలుబు, సాధారణ జ్వరం, దగ్గు, ముక్కుకారడం, తలనొప్పి, ఒంటినొప్పులతోపాటు సాధారణ వైరల్ ఫీవర్ లక్షణాలు ఉండొచ్చని డాక్టర్లు చెబుతున్నారు. ఏదిఏమైనా పొరుగు రాష్ట్రాల్లో, దేశాల్లో వైరస్ పెరుగుతుండడంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది ఏ రూపంలో ఎలా ఎవరికి సోకుతుందో ఇప్పటికీ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందడం లేదు. డాక్టర్లకే అంతుబట్టడం లేదు. అసలు ఈ కరోనా సూక్ష్మక్రిములు ఆయా దేశాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త కొత్త రూపాలతో, గుణాలతో విస్తరిస్తుందనేది మరొకవాదన. అయితే ఈ వ్యాధి సోకిన తర్వాత ప్రజల ప్రాణాలు కాపాడుతారనే నమ్మకం ప్రజల్లో రాను రాను సన్నగిల్లుతుందనే చెప్పొచ్చు. అందుకు కారణాలు ఎన్నోఉన్నాయి. అవసరమైన డాక్టర్లు కిందిస్థాయి సిబ్బంది లేకపోవడం అటుంచి మందుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. మొదటిదశ, రెండోదశ కరోనా రక్కసివిజృంభణ తరుణంలో మనదేశ వైద్యఆరోగ్యవ్యవస్థ డొల్లతనం బయటపెట్టింది. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు తీర్చలేకపోవడంతో ఎందరోప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది పాలకులనే. పొరపాట్లు, తప్పులు చేయడం మానవ సహజం. ఎండకు ఎండని, వానకు తడవని మనుషులు ఎలాఉండరో తప్పులు, పొరపాట్లు చేయని మానవులు ఉండరు. కానీ పొరపాట్లు, తప్పులు జరిగినప్పుడు అవే తప్పులు పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా తమను తామే సంస్కరించుకోవాల్సిన గురుతర బాధ్యత విజ్ఞుల లక్షణం. కరోనా మొదటి దశ ప్రారంభమైనప్పుడు దాని కదలికలో చేసే నష్టాల గూర్చి అంతగా తెలియకపోవచ్చు. కొన్ని నెలలసమయం మొదటి దశలో ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదు. చప్పట్లు, దీపాలు లాంటి కార్యక్రమాలతో కాలం గడిపారే తప్ప పటిష్టమైన చర్యలు చేపట్టలేదు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అలాంటివి ఉపయోగపడి ఉండొచ్చు. చివరకు లాక్‌డౌన్‌వరకు వెళ్లాల్సి వచ్చింది. లాక్‌డౌన్ వల్ల దేశంఎంత నష్టపోయిందో వేరేచెప్పక్కర్లేదు. కోట్లాదిమంది కార్మికులు పడిన కష్టాలు వర్ణనాతీతం. ఒకరకంగా చెప్పాలంటే ప్రజాజీవితమే స్తంభించిపోయింది. ఆర్థికనష్టాన్ని అంచనా వేయలేం. ఇన్ని అనుభవాలు, ఇంతటి అపార నష్టం వాటిల్లిన తర్వాత కూడా రెండోదశగూర్చి అంచనా వేయలేకపోవడం పాలకులకు ముందుచూపు లేకపోవడమే. రెండో దశలో కూడా అవే తప్పులు, అవే పొరపాట్లతో భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడే అసలువిషయం బయటపడుతుంది. ఇప్పుడు మళ్లీకరోనా కదలికలు కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై దృష్టిపెట్టాలి. అవసరం మేరకు నిధులు కేటాయించాలి. మొత్తం వైద్యరంగానికే చికిత్స చేయాలి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్యౌషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామర పువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండ శిలవలె ధైర్యం చెడక ఉందురు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### స.హ కమిషన్‌లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు 18 సంవత్సరాలు అవుతూ ఉన్నది. కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి. గత ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయింది. ఈచట్టంప్రకారం ప్రతిప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ప్రజా సమా చారఅధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి అందు బాటులో ఉంటారు. సమాచార బోర్డులు ఉండాలి. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంక చెబుతున్నారు. ఎన్ని అప్పీలు చేసినా కమిషన్ లేకపోవడం వల్ల చట్టం పూర్తిగా నీరుగారిపోయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బోగస్ ఓట్లు తొలగించండి

రాష్ట్రంలో బోగస్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం లేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలసవెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. అలాగే మహిళలు పెళ్లిఅయిన తరువాత ఇటు అత్తవారిఊరిలో, అటు కన్నవారిఊరిలో ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కుకలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఓటర్ ఐడికి కచ్చితంగా ఆధార్ నంబర్ లింక్ చేయబడితేనే ఓటు వేసే అవకాశం ఇవ్వాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఉపాధి కల్పించాలి

అర్హులైన నిరుద్యోగులకు వారిప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. కూర్చుండితింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పైగాప్రభుత్వం అత్తగారిచ్చే కానుకగా భావించి వారు బద్ధకస్తులుగా తయారయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఆర్థికంగాకుంటుపడిన వ్యవస్థనుగాడిలో పెట్టుటకు కొత్త ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తే వారి కాళ్లపై వారేనిలబడతారు. నిరుద్యోగులకు ఊపిరి పోసినట్లే.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 12వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను ఉపసంహరింపచేయకుండా అంగన్‌వాడీ పిల్లలను ప్రభుత్వపాఠశాలకు అటాచ్ చేసి మిడ్ డే మీల్ పెట్టమని చెప్పడాన్ని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య వ్యతిరేకించడం జరిగింది. కానీ నంద్యాల జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ ఉపాధ్యాయుల విధులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు కేటాయించారు. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద పని ఒత్తిడి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అంగన్ వాడీ విధులు కూడా ఉపాధ్యాయులకు చేర్చడం వల్ల ఉపాధ్యాయుల బోధనా విధులకు ఆటంకం కలుగుతుంది. కావున ప్రభుత్వం వెంటనేఅంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఉచిత ప్రయాణం ఎందుకు?

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

–ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

### ధర్నాచౌక్‌ని ఏర్పాటు చేయాలి

తెలంగాణ ప్రభుత్వం మరో సముచితమైన నిర్ణయం తీసుకున్నది. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉన్నదని వారి ప్రాథమిక హక్కులలో అది కూడా అంతర్భాగం అని రాజ్యాంగంలో ఉన్నదని గుర్తించి ధర్నాచౌక్‌ను నిరసన స్థలంగా గుర్తించడమే దాని పరమార్థం. ఆర్టికల్ 19ఏప్రకారం తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే ఉందని 19 బి ప్రకారం సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందని 19సి ప్రకారం సంఘాలు స్థాపించే హక్కు ఉందని మనకు తెలుసు. స్వయంగా పోలీసు కమిషనరే ధర్నాచౌక్‌ని పరిశీలించాలి.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సామాజిక న్యాయానికి కులగణన ఏకైక సాధనం!

*1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహిం చడం నిలిపివేశారు. జనాభా గణనతోపాటు ఎస్సీ, ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరిం చడం లేదు. కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం.*

**జి. వెంకటేశ్వరరావు**

చారిత్రకంగా భారతదేశంలో సామాజిక ఆర్థిక అంశాలు కులం ఆధారంగా నిర్ణయించబడ్డాయి. అందువలన కులం ఆధారంగానే రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. అయితే రిజర్వేషన్లు ఒక్కటే అసమానతలను రూపుమాపలేవని 75 వసంతాలు అమలు తర్వాత కూడా మనకళ్లకు కనబడుతున్న సత్యం. అంతేకాక 1990ల తర్వాత నూతన ఆర్థిక సంస్కరణలు అమలులో భాగంగా ప్రైవేటీకరణ పెరిగిన తర్వాత రిజర్వేషన్ల ఫలితాలు నానాటికి కుదించుకుపోతున్నాయి. మొత్తం ఉద్యోగాలలో కేవలం రెండు శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలున్నాయి. ప్రస్తుతం 90 మంది కేంద్ర ప్రభుత్వం కార్యదర్శిలో ముగ్గురు మాత్రమే ఒబిసిలు ఎందుకు ఉన్నారు అనిప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవసరమైన ఉన్నత విద్యలో 2020-21 ప్రకారం జిఇఆర్ బిసిలు 35.8శాతం, ఎస్సీలు 23.1శాతం, ఎస్టీలు 18.9శాతం ఉంది. ఇది పెరిగినా ఉన్నత విద్య ఆకాంక్షలకు అవకాశాలకు మధ్య అంతరాన్ని సూచిస్తుంది. ఉన్నతవిద్యలో ప్రభుత్వ పెట్టుబడి పూర్తిగా తగ్గించడం, ప్రైవేటీకరణ పెరగడం వంటి కారణాలు వెనుకబడిన వర్గాల వారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత విద్య అవకాశాలను పొందడానికి ఆటంకంగా మారాయి. ఎఐఎస్‌హెచ్‌ఇ ప్రకారం భారతదేశంలో 65.1శాతం కాలేజీలుప్రైవేట్ రంగంలో 21.4శాతం మాత్రమే ప్రభుత్వరంగంలో ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో ప్రవేశాలు 35శాతం మాత్రమే. ఓబిసిలు కేంద్రప్రభుత్వం ఉద్యోగాలలో రిజర్వేషన్ కోటా కూడా చేరుకోలేకపోతున్నారు. కేంద్రబడ్జెట్ గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 2014లో 33.38 లక్షల నుండి 2022 నాటికి 31.69లక్షలకు, గ్రూప్ ఎ సర్వీసులలో ఈ సామాజిక తరగతులు కోటా కన్నా తక్కువగా ఉన్నారు. 2014 నుండి 2022 మధ్య ప్రభుత్వరంగ సంస్థలలో ఐదులక్షల ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు 8.86 లక్షల (2012-13) నుండి 7.5 లక్షలకు తగ్గారు. ఈ గణాంకాలు వెనుకబడిన తరగతుల ఉద్యోగ అవకాశాలను ఎంత తీవ్రస్థాయిలో కుదించి వేస్తున్నాయో తెలియచేస్తున్నాయి. ఇటీవలకాలంలో బీహార్‌లో నిర్వహించిన కులగణనల్లో వాస్తవాలు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వ జోక్యం చేసుకోవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. మొత్తం జనాభాలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, మధ్యస్థవెనుకబడిపోయినవారు 27.13 శాతం, మొత్తం వెనుకబడిన తరగతులు 63.13 ఉన్నారు. కానీ రాష్ట్రంలో 16శాతంతో మైనారిటీగా ఉన్న ఉన్నత కులాల వారి చేతుల్లో అత్యధిక శాతం భూమి, ఇతర వనరులున్నాయి. ప్రభుత్వరంగ సంస్థల ఆధిపతుల లో కూడా వారే అధికంగా ఉన్నారు. అత్యధికంగా ఉన్న దిగువ తరగతులవారు అనగా బిసి, ఎస్సీ, ఎస్టీలు భూమిలేని పేదలుగా, పట్టణాలలో కార్మికులుగా మిగిలారు. ఈ నేపథ్యంలో మేమెంతో మాకు అంత అనే వాదన పెరగడం సహజమైన, న్యాయమైన విషయం. దాని కొరకు దేశవ్యా



ప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి పెరిగింది. దీనికి దాదాపు మెజార్టీ రాజకీయ పక్షాలు మద్దతుగా నిలుస్తున్నాయి. కానీ కేంద్రంలో అధికార పార్టీ కులగణనను ఎస్సీ, ఎస్టీలకు మినహా మిగిలిన కులాల లెక్కలు సేకరించే ఉద్దేశ్యంలేదని పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. భారతదేశంలోని సమగ్రమైన సామాజిక విస్తృతిని తెలుసుకొనడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి, వనరులను జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయడానికి, సామాజికంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తగిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన మాత్రమే సమర్థవంతమైన సాధనం. రాజ్యాధికారంలో కూడా జనాభా అనుగుణంగా ప్రాతినిధ్యం ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జనగణన ఆధారంగానే కేటాయించడం జరుగుతుంది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల కులగణన నిర్వహించి రాజకీయ రంగంలో కూడా రిజర్వేషన్లను కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 340 ద్వారా సామాజికంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులు అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ను 1953లో కాక కలేల్కర్ ఆధ్వర్యంలో నియమించిన కమిషన్ నివేదికను 1955లో ఇచ్చారు. కానీ దీనిని కేంద్రప్రభుత్వం అమలు చేయలేదు. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ను బి.పి. మండల్ చైర్మన్‌గా 1978లో నియమించిన మండల కమిషన్ నివేదికను 1980లో ఇచ్చారు. మండల కమిషన్ మొత్తం జనాభాలో 52శాతం మంది వెనుకబడిన వారు ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో 12.5 శాతం మాత్రమే ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 15(4), 16(4)లపై వ్యాఖ్యానిస్తూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని అభిప్రాయపడింది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత కులాలలోని వారికి ఈడబ్ల్యూఎస్ పేరిట 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించింది. దీనిని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 1989లో అమలు చేసింది. దీనికి వ్యతిరేకంగా ఆనాటి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించింది. ఆనాడు మండల్ వర్సెస్ కమాండల్‌గా గుర్తింపు పొందింది. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా వెనుకబడిన తరగతులను గుర్తించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం లేకుండా తొలగించారు. కానీ 127వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రస్థాయిలో వెనుకబడిన తరగతులు గుర్తించే అధికారం రాష్ట్రపతికి, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వారి సొంత వెనుకబడిన తరగతుల జాబితాను తయారు చేసే అధికారాన్ని ఇచ్చింది. దీని ఆధారంగా బీహార్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కులగణన చేపట్టింది. 1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహించడం నిలిపివేశారు. జనాభా గణనతోపాటుఎస్సీ, ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరించడం లేదు. కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం. •

# వ్యవసాయరంగంలో సంస్కరణలు అవసరం

**మోటె చిరంజీవి**

దేశంలో వ్యవసాయ రంగం యేటేటా అతివృష్టి లేకపోతే అనావృష్టి కోరల్లో విలవిల్లాడుతుంది. అందువల్ల ఈ రంగంలోని కొన్ని అంశాలలో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. దేశంలో ఆహార భద్రతకు ఢోకాలేని నేపథ్యంలో వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉందని చెప్పవచ్చు. ఇది ప్రస్తుత వ్యవసాయరంగ ముఖచిత్రం. ఆహార భద్రత ఇప్పుడొక సమస్య కాకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో ప్రపంచ దేశాలమధ్యపోటీలు పెరిగిన దృష్ట్యా, భారత ప్రభుత్వం ఈ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. నేటికీ ఆర్థిక రంగంలో వ్యవసాయం బలమైన శక్తి అని తక్కిన అన్ని రంగాలు దీని చుట్టూ పరిభ్రమిస్తాయనే విషయాన్ని విస్మరించారు. మరి ఈ వ్యవసాయం అభివృద్ధి సాధించాలంటే దానికి వెన్నుముఖ గ్రామ రైతు. గాంధీజీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం, గ్రామం నుండి మొదలవుతుంది అన్నట్లుగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పవచ్చు. రోజురోజుకు వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. మరి వ్యవసాయం తగ్గడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. అలాగే వాటికి అడ్డంకులు, సంస్కరణలు కూడా కచ్చితంగా అవసరమని చెప్పకనే చెప్పవచ్చు. దురదృష్టవశాత్తు ఆర్థిక రంగాన్ని పరిపుష్టం చేయడానికి వ్యవసాయం శక్తివంతమైన సాధనం అనే విషయాన్ని భాతర విధాన నిర్ణేతలెవరూ గ్రహించడం లేదు. ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్న తర్వాత ఆర్థిక పెరుగుదలకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైననే దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయ రంగాన్ని కూడా పరిశ్రమగా గుర్తించే విషయంలో నేటివరకు చిత్తశుద్ధిగా ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉండడం, లాభాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశాలలో ముఖ్యమైనవి. వ్యవసాయరంగంలో దినదినం లాభాలు చాలా తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితి నివారించడం నేటికీ జరగ లేదనే చెప్పాలి. ఇంతవరకు వ్యవసాయరంగంతో ప్రమేయం ఉన్న ప్రతిరంగం దేనికదే విడివిడిగా వ్యవహరించిందే తప్ప అవి పరస్పర సమన్వయంతో కుంటుపడ డానికి ఇది కూడా ముఖ్య కారణం. వ్యవసాయాభివృద్ధికి ఈ గందరగోళ పరిస్థితి నివారించాలన్నది అందరూ అంగీకరించిందే. అయితే లాభాల



కోసం వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, ఇతర కీలకరంగాల సంస్కరణల ఫలితాలను ఒక్కతాటి మీదకి తీసుకురావాలన్న విషయం మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా వ్యవసాయం చేస్తున్న రైతు నలుదిక్కులా చూస్తున్నాడే తప్పఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడం లేదు. వర్షాకాలంలో వర్షాలులేవు. చలికాలంలో చలిఉండదు. ఇలా ఏ కాలంలో అవిలేక పంట చేతికివచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తమ పంట దిగుబడిని పొందలేకపోతున్నారు. ఎలాగో కష్టపడి పంటపండిస్తే మార్కెట్లోకి వచ్చాక పండించిన పంటకు సరైన గిట్టుబాటుధర లేక ఆ ధరలను దళారుల చేతిలో మోసపోతున్నారు. చాలా వరకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయంకోసం కొన్ని సబ్సిడీలను అందచేస్తున్నాయి. అందులో వ్యవసాయం విద్యు చ్ఛక్తి, ఎరువులు, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు కొంత చేరువైనప్పటికీ అవి పూర్తిగా ఫలప్రదం కావడంలేదనే చెప్పాలి. అలాగే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి కూడా సెక్యూరిటీగా ఇన్సూరెన్స్‌లను చేయించుకోవాలని, రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయని, అప్పులనుండి రైతులు బయటపడే అవకాశం ఉందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడంకోసం అనేక బృహత్తర కార్యక్రమాలు మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యుచ్ఛక్తి వంటివి ఇచ్చినా కాని ఇంకా వ్యవసాయం అనుకొన్న స్థాయిలో జరగడం లేదనే విషయం వాస్తవం. ఇంకా చెప్పాలంటే వ్యవసాయ కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలుఎంతో కష్టపడి కొత్త వంగడాలను సృష్టించి వాటిని రైతులకు అందచేయడంలోను, రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లలో వాతావరణాలకు అనుకూలంగా రైతుల పంటలు పండించే భూమిలో ఏ విధమైన పంటలుపండుతాయో పరిశీలించిన తర్వాతనే పంటలు వేసుకుంటే రైతుకు లాభదాయకం. లేనట్లయితే పెట్టుబడికి తెచ్చిన డబ్బులు కూడా రాక ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏదిఏమైనా ఊకే వేసిన పంటలే వేయకుండా పంటల మార్పు చేసుకోవాలి. అలాగే అంతర పంటలను ఆరుతడి పంటలను వాతావరణాలకు అనుకూలంగా వేసుకోవాలి. వ్యవసాయంఅంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల హరితవిప్లవం, చేసిన శ్రమకుతగినంత ఫలితం ఉంటేనే గిట్టుబాటుధర ఉంటేనే రైతు పది కాలాల పాటు చల్లగా ఉంటాడు. యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. •

# ప్రాగ్ కోర్టులో మగ్గుతున్న నిఖిల్ గుప్తా కేసు!

**లక్కాకుల కృష్ణమోహన్**

అమెరికా పౌరుడు, ఖలిస్థాన్ వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్ను హత్యకు భారత ఉన్నతాధికారుల కుట్ర ఉందంటూ అమెరికా ఆరోపిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు బెడిసికొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికాలోని భారత రాయబారి కార్యాలయంలో ఉన్నతాధికారి నిఖిల్‌గుప్తా అమెరికాలో కిరాయి హంతకులతో మాట్లాడి పన్నును న్యూయార్క్‌లో కానీ, లేదా కాలిఫోర్నియాలో చంపాలని లక్ష డాలర్లకు బేరం కదుర్చుకున్నట్లు అమెరికా అధికారులు ఆరోపిస్తున్నారు. తీరా గుప్తా మాట్లాడుకున్న కిరాయి ముఠా సభ్యుడు అమెరికాకు సీక్రెట్ ఏజెంట్ కావడంతో సీన్ రివర్స్ అయింది. గత కొన్ని నెలల నుంచి అమెరికా ఇదే విషయంపై భారత్‌పై ఒత్తిడి పెంచుతోంది. ఇటీవల అమెరికా ఉన్నతాధికారులు కూడా ఇండియాకు వచ్చి విదేశాంగమంత్రి జైశంకర్‌ను కలిసి ఈ విషయంపై చర్చించి వెళ్లారు. ఇక నిఖిల్ గుప్తా విషయానికి వస్తే ఆయన ఈ యేడాది జూన్‌లో ఓ శుక్రవారం నాడు ప్రాగ్‌లోని వాక్లావ్ హావెల్ విమానాశ్రయం నుంచి బయటికి వెళ్లే సందర్భంలో అమెరికాకు చెందిన సీక్రెట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుప్తాను ఓ నల్లటి ఎస్‌యూవీలో తోసేసి సుమారుమూడు గంటల పాటు ఆయనను ప్రాగ్ నగరంలో తిప్పి పన్ను హత్యకు సంబంధించి విచారించారు. ఆయన మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. అటు తర్వాత గుప్తాను చెక్ పోలీసులకు అప్పగించారు. తమ అనుమతి లేకుండా ఆయనను విడుదల చేయరాదని హుకుం జారీ చేసి వెళ్లిపోయారు. గత ఐదు నెలల నుంచి ఆయన ప్రాగ్ జైలులో మగ్గుతున్నారు. ఈ ఐదునెలల తర్వాత అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్ 15 పేజీల నేరారోపణ పత్రాన్ని భారతీయ పౌరుడైన నిఖిల్ గుప్తాకు వ్యతిరేకంగా విడుదల చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురపత్వంత్ సింగ్ పన్నును హత్య చేయడానికి గుప్తా కిరాయికి మనుషులను మాట్లాడుకున్నాడని నేరారోపణ పత్రంలో వివరించింది. కాగా పన్ను విషయానికి వస్తే ఆయన అమెరికాతో పాటు కెనడాకు చెందిన పౌరుడు ద్వంద పౌరసత్వం కలిగి ఉన్నాడు. ఇదిలా ఉండగా గత శుక్రవారం నిఖిల్ గుప్తా కుటుంబం ఇండియాలోని సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈపిటిషన్‌లో భారత ప్రభుత్వం చొరవ తీసుకొని ఆయనను సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు. ఇక పిటిషన్ విషయానికి వస్తే మిస్టర్ ఎక్స్ వర్సెస్ ది యూనియన్ ఆఫ్ ఇండియా టైటిల్‌గా పేర్కొన్నారు. పిటిషన్‌లో అమెరికాతో పాటు చెక్ అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గుప్తాను చెక్ జైల్లో చిత్ర హింసలు పెట్టారని, అమెరికా అధికారులు గుప్తాను విచారించిన విషయాన్ని బహిరంగ పర్చలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా గుప్తా కుటుంబం రిట్ పిటిషన్‌లో యూఎస్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ జూన్ 13వ తేదీన సేల్ వేసిన నేరారోపణ కాపీతోపాటు, యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌జస్టిస్ ఈ యేడాది ఆగస్టులో చెక్ ప్రభుత్వానికి నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించాలని విజ్ఞప్తి చేసిన లేఖను జతపర్చింది. కాగా యూఎస్ డిపార్ట్‌మెంట్ నిఖిల్‌గుప్తా పన్నును హత్య చేయడానికి గల సాక్ష్యాలను కూడా జత చేసింది. వాటిలో అసిస్టెంట్ యూఎస్ అటార్నీ ఆఫ్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ఆష్లే సీ నికోలస్, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (డీఈఎ) స్పెషల్ ఏజెంట్ మార్క్ జెఫ్రాంక్స్ వీరంతా గుప్తాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సమర్పించారు. దీంతో యూఎస్‌లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ 15పేజీల నేరారోపణ పత్రాన్ని గత నెల బహిరంగపర్చింది. అయితే గత శుక్రవారం నాడు సుప్రీంకోర్టు గుప్తా తరపున వేసిన పిటిషన్‌దారుడి పేరు మాత్రం బహిరంగపర్చలేదు. బదులుగా మిస్టర్ ఎక్స్ అని మాత్రం ప్రస్తావించారు. అనుబంధ పత్రాల్లో రెండు చోట్ల తప్పించి మిగిలిన చోట్ల గుప్తా పేరు ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారు. అయితే ఈ యేడాది జూన్ 13వ తేదీన ఆయనపై మోపిన చార్జీల్లో అధికారికంగా గుప్తాను అమెరికాకు అప్పగించాలని కానీ, ఇండియన్ గవర్నమెంట్ ఏజెంట్ ప్రమేయం ఉన్నట్లు ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే ఇటీవల విడుదల చేసిన నేరారోపణ పత్రంలో మాత్రం గుప్తా పేరును ప్రముఖంగా ప్రస్తావించారు. తాజాగా గుప్తాపై వచ్చిన ఆరోపణల విషయానికి వస్తే కీలక సమాచారాన్ని నేరారోపణ పత్రంలో వెల్లడించింది. ఈ యేడాది ఆగస్టులో యూఎస్ ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ గుప్తాకు వ్యతిరేకంగా నేరారోపణ చేసింది. గుప్తా డబ్బు ఇచ్చిన నాలుగు రోజుల తర్వాతఅంటే జూన్ 13న సౌథరన్ డిస్ట్రిక్ ఆఫ్‌న్యూయార్క్ కౌంట్ క్లర్క్ గుప్తా పేరుపై అరెస్టు వారెంట్ జారీ చేశాడు. ఇక గుప్తా విషయానికి వస్తే అమెరికా ఏజెంట్లు మాత్రం ఆయనపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆయన డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు స్మగ్లర్ అని 2016నుంచి ఆయన ఫోన్ సంభాషణలు విన్నట్లు తెలిపారు. కొలంబియాకు చెందిన కొకైన్ సప్లయర్స్‌తో సంబంధాలున్నాయని కూడా చెబుతున్నారు. ఈ యేడాది జూన్ 9వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు మధ్యవర్తి ద్వారా 15వేలడాలర్లను ఇచ్చి గుప్తాను చంపాలని బేరం కుదుర్చుకున్నారు. ప్రస్తుత ఈ డబ్బే కీలక సాక్ష్యంగా అమెరికా అధికారులకు లభించింది. ఇదిలా ఉండగా సుప్రీంకోర్టులో గుప్తా కుటుంబం వేసిన పిటిషన్‌లో చెక్ రిపబ్లిక్ జైలులో నిఖిల్‌గుప్తా పట్ల మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. ఆయనకు సరైన ఆహారం సమకూర్చడం లేదని, శాఖాహారి అయిన గుప్తాకు బీర్, పోర్క్ పెడుతున్నారని, వెజిటేరియన్ ఫుడ్ ఇవ్వమన్నా ఇవ్వకుండా వేధించారని చెబుతున్నారు. అదీకాకుండా జైల్లో ఏకాంతంగా విసిరేసినట్లు ఒక్కడిని ఉంచడంతో ఆయన మానసికంగా కుంగిపోతారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రాగ్‌లోని భారత రాయబారి కార్యాలయ అధికారులు కూడా గుప్తాను అరెస్టు చేసిన 20 రోజుల తర్వాత మాత్రమే కలిశారు. అటు తర్వాతి నుంచి వారు ముఖం చాటేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని గుప్తా ఆరోపిస్తున్నారు. కాగాగుప్తా కుమారుడు ఈ యేడాది అక్టోబర్ 10న విదేశాంగమంత్రి జైయశంకర్‌కు ఈ-మెయిల్‌లో తన తండ్రి పట్ల ప్రాగ్ జైల్లో జరుగుతున్న దారుణాల గురించి ప్రస్తావించారు. మొత్తానికి గత శుక్రవారం నాడు గుప్తా కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణను జనవరి 4కు వాయిదా వేసింది. •

# భిక్షాటనతో అంగన్‌వాడీల నిరసన

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: పట్టణంలోని సురేష్‌మహల్ రోడ్డు నందు అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 8వ రోజు మంగళవారం కొనసాగింది. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దీక్షా శిబిరం నుంచి పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ళ వద్ద భిక్షాటన నిర్వహించారు. మాట ఇచ్చి మడమ తిప్పిన సీఎం అంటూ నినాదాలు చేశారు. సమస్యలు




పరిష్కరించపోగా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలకొట్టడం సమంజసంగా లేదన్నారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, హెల్పర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుంటూరు వార్త



# యార్డుకు 59వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 59,428 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 57,412బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 25,598 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000 నుంచి 23,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.11,500నుంచి 18,000 వరకు, 273 నంబర్ రకం రూ.12,400 నుంచి రూ.18,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి 20,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,200వరకు, బాడిగి రూ.11,000 నుంచి 24,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.



**వైద్యరంగంలో నూతన విప్లవానికి నాంది:** మంగళవారం గుంటూరులో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డులను విడుదలచేసిన మంత్రి రజనీ.చిత్రంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు (వివరాలు మెయిన్‌లో)




మంగళవారం రాత్రి జడ్పీసమావేశ మందిరంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్ హెనీక్రిస్టినా తదితరులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



## నౌషాద్ కుటుంబాన్ని మోసం చేసిన ఎంపి అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలి:తెదేపా

అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని లాలాపేటలకు చెందిన నౌషాద్‌ను అతని కుటుంబాన్ని నమ్మించి బాపట్ల ఎంపి అనుచరుడు సన్నీ ఇసుక రీచ్ ఇప్పిస్తానని చెప్పి రూ.25లక్షలు తీసుకుని మోసం చేయటంతో ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన నౌషాద్‌కున్యాయం చేయాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెదేపా నేతలు విజ్ఞప్తిచేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా ఎస్పీ అరీఫ్ హఫీజ్‌కు పార్టీ నేతలు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ వినతి పత్రం అందజేశారు. టిడిపి నాయకులు అబ్దుల్ గని,, ఖరీముల్లా హఫీజ్, జమీర్, సలీం, ఉస్మాన్, బాషా, మొహమ్మదా ఖాసీం, వలి తదితరులున్నారు.

## ‘లఘు ఉద్యోగ భారతి’ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తులసి యోగిష్ ఎన్నిక

అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: సూక్ష్మ, చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) అభ్యున్నతి, సేవలకై కేంద్రస్థాయిలో ఏర్పాటైన ‘లఘుఉద్యోగ భారతి’ రాష్ట్రస్థాయిలో తమ సేవలను విస్తృతం చేస్తోంది. మంగళవారం గుంటూరు అరండల్‌పేటలోని యోగి భవన్‌లో ఈమేరకు సమావేశం నిర్వహించారు. లఘు ఉద్యోగ భారతి ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు జి.అనంత్ అధ్యక్షత వహించారు. ఎస్‌బిఐ అరండ్‌పేట శాఖ చీఫ్‌మేనేజర్ ఎన్.ప్రభాకర్‌రావు, తులసి గ్రూప్ సంస్థల చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ మాదాల వెంకటేశ్వరరావుమాట్లాడుతూ, లఘుఉద్యోగ



భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తులసి యోగిష్ ఎన్నికైనట్టు తెలిపారు. తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ, ఎంఎస్ఎంఇ సంస్థలు దేశాభివృద్ధికి వెన్నెముక వంటివని, ఈ చిన్నతరహా పరిశ్రమలుఎంతగా అభివృద్ధి చెందితే యువతకు అంతగా ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. పరిశ్రమల్లోముందు వనరులను సక్రమంగా వినియోగించుకోవటం, వృధాను తగ్గించుకోవటం వంటి అంతర్గత సమస్యలను సామరస్యంగా పరిషనకరించుకున్నపుడే బహిర్గత సమస్యలను కూడ తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు.. ప్రభాకర్ రావు మాట్లాడుతూ, లఘు ఉదోనయగ భారతి సభ్యులకు బ్యాంకు రుణాల విషయంలో కావాల్సిన సలహాలు, సంప్రదింపులకు అన్నివేళాలా సిద్ధంగా ఉంటానన్నారు. లఘు ఉద్యోగ భారతి అంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి అనంత్ మాట్లాడుతూ, యోగిష్‌ను అభినందించారు. అనంతరం యోగిష్ మాట్లాడుతూ,తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. లఘుఉద్యోగ భారతి ద్వారా లఘు పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లోని ఆయా శాఖల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. లఘు ఉద్యోగ భారతి జిల్లా సభ్యులు, సత్యా ఇంపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ తోట రామకృష్ణ, మహేష్ స్పైసెస్ మేనేజింగ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్, తదితర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# శాంతా బయోటెక్ వ్యవస్థాపకునికి ఏఎన్‌యు విశిష్ట ప్రతిభా పురస్కార్

**- ప్రదానం చేసిన వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్**
**- సమాజ సేవలో వరప్రసాద్ రెడ్డి సేవలు అనన్య సామాన్యం**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు19, ప్రభాతవార్త: ఆశయం గొప్పదైతే దానిని కార్యరూపంగా మలుచుకోవడం ఒక వరం. అటువంటి వాటిని శాంతా బయోటెక్నిక్స్ ద్వారా సమాజానికి సేవ చేస్తున్న శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.ఐ వరప్రసాద్ రెడ్డి ముందు వరుసలో ఉంటారు. ఇటువంటి అత్యున్నత మేథోసంపత్తి గల వారిని అన్వేషించి వారికి తగు సత్కారం చేయడం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఆనవాయితీ. ఏఎన్‌యులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు, యం.డి డాక్టర్ కై.ఐ.వరప్రసాద్ రెడ్డికి విశిష్ట ప్రతిభా పురస్కారంను ప్రదానం చేశారు. సమాజంలో విశిష్ట వ్యక్తులుగా ఉన్న వారికి ఇటువంటి సత్కారం వారిలో మరింత సేవా గుణాలను పెంచుతాయని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. రెండేళ్ళ క్రింత ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారిని అదుపులో






పెట్టేందుకు, ప్రజల ప్రాణాలకు కాపాడేందుకు శాంతా బయోటెక్నిక్ రూపొందించిన వేక్సిన్ ఎంతో కీలకంగా మారిందన్నారు. కరోనా వేక్సిన్ ద్వారా ప్రాణనష్టం జరుగకుండ విశేషకృషి చేసిన వరప్రసాద్ రెడ్డి ఆదర్శప్రాయునిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆయన సేవలు ప్రపంచం గుర్తించిందని, ప్రపంచ మెడిసిన్ రంగంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఇటువంటి మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని పురస్కార గ్రహీత డాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందించిన పురస్కారం మరువలేనిదన్నారు. వేక్సిన్ తయారీలో తామంతా ఒక టీం వర్క్‌గా పనిచేశామన్నారు. నేడు ప్రపంచీకరణలో ప్రతీది వ్యాపారంగా మారిందని వాటిని అందిపుచుకునే క్రమంలో అనేక సంస్థలు పుటుకొస్తున్నాయన్నారు. అయితే నేటి యువత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. . ప్రపంచంలో ఏమూలన రాణించాలన్నా ప్రతీ ఒక్కరిలో నూతన ఆవిష్కరణలు చేసేందుకు కొత్త ఆలోచనలు రావాలన్నారు. ఆ ఆలోచనలను కార్యరూపం దాల్చి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. యువత భారతదేశ సంపద అని నేడు చాలా మంది ఇక్కడ ఉన్నత విద్యను అభ్యసించి ఆ జ్ఞానాన్ని విదేశాల్లో చిన్న చిన్న ఉద్యోగాలకు వాడుకుంటున్నారన్నారు. ఇది తమనుతాము తక్కువ అంచనా వేసుకోవడమే అన్నారు. వీరంతా భారతదేశ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. వారిలో ఉన్న నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, నూతన ఆవిష్కరణలు అన్నీ కూడా దేశ అభ్యున్నతికి వినియోగించాలన్నారు. విద్యార్థులు దేశ ఔన్నత్యాన్ని నిలిపేందుకు కృషిచేయాలని వరప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్, డాన్స్ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, సైన్స్, వ్యాయామవిద్య, ఇంజనీరింగ్, ఫార్మశీ,



స్కిట్ ప్రదర్శన చేస్తున్న వర్సిటీ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విద్యార్థులు

ఆర్కిటెక్చర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు, పి.జాన్సన్, ప్రొఫెసర్ పి.సిద్దయ్య, ప్రొఫెసర్ ఎ.ప్రమీళా రాణి, ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరెడ్డిలు శాంతా బయోటెక్నిక్స్ సేవలను కొనియాడారు.

## ‘యువగళం-నవశకం’ సభకు నసీర్ ఆధ్వర్యంలో
# భారీగా తెదేపా శ్రేణులు పయనం

గుంటూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా ముగియటంతో బుధవారం విజయనగరం జిల్లా పోలేపల్లిలో జరగనున్న ‘యువగళం-నవశకం’ సభకు తెదేపా శ్రేణులు భారీగా తరలివెళ్లారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో



మంగళవారం రాత్రి పార్టీనాయకులు, కార్యకర్తలు ఇక్కడి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి బయలు దేరారు.. నసీర్ మాట్లాడుతూ బుధవారం విజయనగరం భోగాపురం పోలేపల్లిలో జరగబోయే యువగళ: నవశకం సభను టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి పాల్గొని విజయవంతం చేయబోతున్నారని అన్నారు. ఈసభతో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకబోతున్నామని, ఈ సభతో వైకాపాలో ప్రకంపనలు రావటం ఖాయమన్నారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు అభిమానులతో తరలివెళ్తున్నామన్నారు.

## ఫుడ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మిల్లెట్ ఫెస్ట్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 19,ప్రభాతవార్త : వర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ అండ్ డైటీటిక్స్ విభాగం బుధవారం మిల్లెట్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి డాక్టర్ కె.వి.శాంతిశ్రీ తెలిపారు.అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సర వేడుకల సందర్భంగా ఈ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఫెస్టులో చిరుధాన్యాల్లో వరి ధాన్యం కన్నా పోషక విలువలు,పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయని ఈ చిరుధాన్యాలను సిరి ధాన్యాలుగా గుర్తించి ఇప్పటి నుంచి మన ఆహారంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.తద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని డాక్టర్ శాంతిశ్రీ కోరారు.విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం వికాసభవన్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు, అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు ఈ ఫెస్టును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ‘78 మంది ఎంపీల సస్పెన్షన్ దారుణం’

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 19,ప్రభాతవార్త : పార్లమెంట్ భవనాన్ని ప్రజాప్రతినిధులను భద్రంగా ఉంచలేకపోయారని ప్రజలకు అర్థమైందని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు. జరిగిన ఉదంతం మీద తమకు తాముగా ఓ ప్రకటన చేసిన సభ్యులకు,ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కేంద్రం తమకు జవాబు చెప ్పమని అడుగుతున్న వారిమీద వరుస సస్పెన్షన్లతో ఎదురుదాడి చేయడం దారుణమని ఖండించారు. అగంతకులు సభలో కొన్ని నిమిషాలపాటు వీరంగం చేసి,వాయువులు చిమ్మనంతమాత్రాన పార్లమెంట్‌కు వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ పెద్దలు అనుకోవడం సరికాదని పేర్కొన్నారు. .హోంమంత్రి సమాధానం చెప్పాలని అడిగినందుకు విపక్ష ఎంపీలు మొత్తం 78మందిని సస్పెండ్ చేయడం గత మూడున్నర సంవత్సరాల్లో ఓ ఘనమైన రికార్డు అని ఎద్దేవాచేశారు.

సిట్టింగ్ ఎమ్మెల్యేకా? బిసికా? ‘లోకల్’కా?
## గురజాల వైకాపా టిక్కెట్ ఎవరికి దక్కేనో?
పార్టీవర్గాల్లో సంచలనం రేపిన ‘జంగా’ వ్యాఖ్యలు
8

పల్నాడు జిల్లా వార్త



## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నా క్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట,డిసెంబర్19,ప్రభాతవార్త: ఆకలితో అలమటించే అభాగ్యులకు బిడ్డల ఆదరణకు నోచని వృద్ధులకు, పూట గడవని అనాధలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ అండగా నిలుస్తుంది. అన్నక్యాంటిన్ వద్ద నిత్యం వందలాదిమంది పేదలు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు మంగళవారం కళ్యాణి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ వద్ద 618 మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయ్‌శంకర్‌సింగ్‌లు తమ సేవలను అందించారు.

## సెమీక్రిస్మస్ పోస్టర్ ఆవిష్కరణ



చిలకలూరిపేట,డిసెంబర్19,ప్రభాతవార్త: వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 21వతేదీన జరగనున్న సెమిక్రిస్మస్ పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్సీ, కృష్ణ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ ఈనెల 21వతేది గురువారం పట్టణంలోని పాత పశువుల సంత పక్కనే ఉన్న గోల్కొండ గార్డెన్స్‌లో సెమిక్రిస్మస్ వేడుకలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్లను, కరపత్రాలను ఈ రోజు ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌పెదవల్లి చిన్నబాబు, వైఎస్ఆర్‌సిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఎవియం సుభాని, మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ తులం సుధాకర్, మాజీ ఎంపిటిసి సభ్యులు తాళ్లూరి ప్రభుదాస్, గణపవరం మాజీ ఉపసర్పంచ్ షేక్ రహంతుల్లా, మాదం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రతి ఇంటికీ సహకార సేవ ఉద్యమం' ఆవిష్కరణ



చిలకలూరిపేట, డిసెంబర్ 19,ప్రభాత వార్త: పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి ఇంటికి సహకార సేవ ఉద్యమం అనే పుస్తకాన్ని సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తగా మల్లెల రాజేష్ నాయుడు నియమితులు అయిన సందర్భంగా కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కొండవీటి ఆంజనేయులు తదితరులు మల్లెల రాజేష్‌నాయుడిని పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

చిలకలూరిపేట,డిసెంబర్19,ప్రభాతవార్త: పట్టణంలోని 19వ వార్డు సచివాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ముఖ్యఅతిధిగా పాల్గొని మహిళలకు ఆరోగ్యశ్రీ



కార్డులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీకి మరిన్ని మెరుగులు దిద్దుతూ పేదవారి ఆరోగ్యరీత్యా చికిత్స ఖర్చులకుగాను రూ25లక్షలకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ చికిత్సపై కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఛైర్మన్ రఫాని అవగాహన కల్పించారు. పట్టణ మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, 19వ వార్డు కౌన్సిలర్ నసీమాబేగం, 12వ వార్డు కౌన్సిలర్ యడ్ల ఇందిరా, డాక్టర్ బాలాజీ, డిపిహెచ్ఎన్ఓ సురేఖ, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ20వేల ఆర్థికసాయం

నాదెండ్ల,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలంలోని తూబాడు గ్రామానికి చెందిన గోళ్లమూడి బాలస్వామికి ప్రమాదవశాత్తు కాలు విరిగి శస్త్ర చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో ఉన్నారు.



విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ద్వారా ప్రత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రూ 20వేలు బాలస్వామికి అందించారు. తూబాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, శివశంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయపార్టీ నేతలతో ఓటరు నమోదు అధికారి సమావేశం

చిలకలూరిపేట,డిసెంబర్19,ప్రభాతవార్త: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతలతో మంగళవారం ఓటరు నమోదు అధికారి జి



వసంతబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నవంబర్12వ తేదీనుండి డిసెంబర్18వతేది వరకు జరిగిన ఓటరు జాబితా ధరఖాస్తులు, మరియు అభ్యంతరములు, చేర్పులు, తొలగింపులు, సవరణల గురించి సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీ నేతలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, వివిధ రాజకీయపార్టీల తరుపున పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి శాంతి, ప్రేమను పంచిన క్రీస్తు : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ప్రపంచానికి శాంతి, ప్రేమను ఏసుక్రీస్తు అందించారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలో డాక్టర్ అరవింద్‌బాబు నాయకత్వంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మత పెద్దలు దైవ



ప్రార్థనలను నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ తదితరులు హాజరయ్యారు. క్రిస్మస్ సందర్భంగా ఎస్.సి.సోదరులకు ప్రేమ విందును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశంపార్టీ హయాంలో ఎస్సీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. క్రిస్మస్ పండుగ వస్తే ప్రత్యేకంగా అప్పటి సిఎం చంద్రబాబు క్రిస్మస్ కానుకను అందజేసేవారని గుర్తు చేశారు. అదే విధంగా ఎస్సీ సోదరులకు సంబంధించి ఉన్నటువంటి అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం తొలగించిందన్నారు. వచ్చే క్రిస్మస్ పర్వదినాన్ని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా నియోజకవర్గంలో జరుపుకుంటామని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా ప్రకటించారు.

## రాఘవేంద్ర హాస్పటల్‌లో క్లిష్టమైన తొంటి శస్త్ర చికిత్స విజయవంతం

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో అత్యంత క్లిష్టమైన తొంటి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వివరాలను



హాస్పటల్ డాక్టర్ కనకగరి అరురుధ్ ఫణిభార్గవ్ మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. చిలకలూరిపేటకు చెందిన ఏడుకొండలు గత కొన్ని సంవత్సరాలుగా తన తొంటి ఆపరేషన్ వికటించిన కారణంగా మంచానికి పరిమితం కావడం జరిగిందన్నారు. ఆయన తమను సంప్రదించి సమస్యను తెలియజేశారన్నారు. ఏడుకొండలుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ విత్ యస్తబిలర్ కేజ్ రి కన్‌స్ట్రక్షన్ అనే విధానంలో శస్త్ర చికిత్స చేశామన్నారు. పల్నాడు జిల్లాలో ఇటువంటి శస్త్ర చికిత్స ప్రప్రథమని వారు తెలిపారు. శస్త్ర చికిత్స విజయవంతం అయ్యేందుకు సహకరించిన డాక్టర్ విజయ్, దిలీప్‌కుమార్, హాస్టటల్ సిబ్బందికి ఈ సందర్భంగా డాక్టర్ కనకగరి అరురుధ్ ఫణిభార్గవ్ అభినందనలు తెలియజేశారు.



## గ్రామ రెవెన్యూ సహాయకుల సమావేశం

సత్తెనపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : గ్రామ రెవిన్యూ సహాయకుల డివిజన్ కమిటీ సమావేశం పుతుంబాక వెంకటపతి భవన్‌లో మంగళవారం జరిగింది. తొమ్మిది మండలాల ముఖ్య నాయకులు, విఆర్ఏలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్.బందగీసాహెబ్ మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు దాటినా ప్రభుత్వం విఆర్ఏల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఆగస్టు 15న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తే డిఏ రూ.500లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే జీవో కూడా విడుదల చేయలేదన్నారు. ఈ నెల 21న అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించాలని నాయకులు సంజీవరావు, సుబ్బారావు, దినేష్, సిద్ధయ్య, కోటేశ్వరరావు, సైదా, సరిత, సుందరరావు, కాసులు, శ్రీకాంత్ తదితరులు కోరారు.

## ఎన్నికల పరిశీలకునికి తెదేపా వినతి



సత్తెనపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎన్నికల పరిశీలకులు బి.శ్రీధర్‌కు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంకణాలపల్లి గ్రామంలో టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారన్నారు. కొంతమంది బ్రతికి ఉన్నవారిని చనిపోయినట్లుగా చూపి అధికారులకు ఫామ్-7 సమర్పించడం శోచనీయమన్నారు. ప్రతిపక్షాల ఓట్లను తొలగించి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దొడ్డి దారిన అధికారంలోకి తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రమంత్రి అంబటి రాంబాబు కనుసన్నల్లో అధికారులు పని చేస్తున్నారని కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూజల వెంకటకోటయ్య, షేక్.హనీఫ్, కట్టా రమేష్, ఆదినారాయణ, రామచంద్రరావు, సుధీర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర ముగిసింది-దండయాత్ర మొదలు కాబోతుంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,డిసెంబర్19,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్ర ముగిసిందని, ఇక రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన అంతం చేయడానికి దండయాత్ర ప్రారంభం కాబోతుందని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యువగళం ఆర్థిక వనరుల కన్వీనర్ ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం విశాఖ టిడిపి కార్యాలయంలో విశాఖ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిలు, నాయకులతో యువగళం ఆర్థిక వనరుల కమిటి కన్వీనర్ ప్రత్తిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 226 రోజులపాటు 3,132 కిలోమీటర్ల మేర సాగిన యువగళం పాదయాత్ర ప్రతిఘట్టంలో ప్రజల గొంతుకై నిలిచిందని, ఆదే స్ఫూర్తితోనే యాత్ర ముగింపుసభ వేదికనుంచే ఎన్నికల సమరశంఖారావం పూరిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. లోకేశ్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 20న విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి వద్ద నిర్వహిస్తున్న యువగళం నవశకం బహిరంగ సభను దిగ్విజయం



చేసేందుకు అనుసరించ వలసిన విధానలపై ప్రత్తిపాటి సమీక్షించారు. ముగింపు సభకు భారీగా జనసమీకరణ ఉంటుందని, జనసమీకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నేతలకు ప్రత్తిపాటి దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులు, అభిమానులతోపాటు జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున తరలిరావలిసినదిగా ప్రత్తిపాటి కోరారు. అనంతరం యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా విశాఖ ఉత్తరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రత్తిపాటి కేక్ కట్‌చేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళంలో లోకేష్ వేసిన ఒక్కొక్క అడుగు జగన్‌రెడ్డి అరాచక పాలన పాలిట ఒక్కో అంకుశంగా మారిందన్నారు. ప్రస్తుతం యాత్రముగింపుసభ నిర్వహిస్తున్నప్పటికి, రాష్ట్రానికి జగన్‌పీడ విరగడైనప్పుడే యువగళం అంతిమలక్ష్యం చేరుకున్నట్లు భావిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. అసలైన ఆ యుద్దానికి సన్నద్ధంగా నిర్వహిస్తున్న యువగళం ముగింపుసభ రాష్ట్ర చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆస్థాయిలో విజయవంతం చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందని, యువగళం ముగింపు సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని, ఈ భాధ్యత కార్యకర్తలు, మద్దతుదారుల అందరిపై ఉందని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే 'బొల్లా': తెదేపా నేతల ధ్వజం

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా స్థానిక వైకాపా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కక్షపూరిత ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని, తెదేపాకు చెందిన నాయకులు, సానుభూతిపరులను టార్గెట్‌గా చేసుకొని దాడులు చేయడం, పంట పొలాలు



నాశనం చేయడం, అక్రమ కేసులు పెట్టి వేధించడం వంటి రాజకీయ ఆకృత్యాలకు తెగబడుతున్నారని తెదేపా సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు తదితర నేతలు అన్నారు. మండలంలోని నడిగడ్డ గ్రామానికి చెందిన తెదేపా నాయకులు బోడేపూడి వీరాంజనేయులు ఆయన సోదరి వనజాక్షి కుటుంబాలును తెదేపా నాయకులు మంగళవారం పరామర్శించి వైకాపా దాడిలో ధ్వంసమైన మిరప పంట పొలాన్ని పరిశీలించారు. కక్షతో మిరప పంటను వైకాపాకు చెందిన దుండగులు నరికి ధ్వంసం చేయడం బుద్ధిలేని చర్య అన్నారు. వినుకొండ చరిత్రలో ఎందరో రాజకీయాలు హుందాతనంగా చేశారే కానీ ఇటువంటి హీనమైన చర్యలకు ఎవ్వరూ కూడా పాల్పడలేదన్నారు. ఇలాంటి విష సంస్కృతిని ఎమ్మెల్యే బొల్లా పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెదేపాకు ప్రజలు పెద్ద ఎత్తున అండగా ఉన్నారని దీన్ని ఓర్చులేని వైకాపా ఆకరుకు పంట పొలాల విధ్వంస, వికృత చర్యలు పాల్పడటం సిగ్గు చేటని ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూజెండ్ల జడ్పీ స్కూల్‌లో మండల స్థాయి సైన్స్ ప్రదర్శన

నూజెండ్ల,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల ఎంఈవో ఎన్. రవిచంద్ర, స్కూల్ హెచ్‌ఎం వి. శ్రీనివాసరావులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.



వ్యక్తిగత విభాగంలో మొదటి బహుమతి జె. మోహన్‌రెడ్డి ఏపీ మోడల్ స్కూల్, రెండవ బహుమతి శ్రీరామ్ చరణ్ ములకలూరు జెడ్పి స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అలాగే గ్రూప్ ఎగ్జిబిషన్ నందు మొదటి, రెండవ బహుమతులను నూజెండ్ల జెడ్పి విద్యార్థులు, అంబేద్కర్ గురుకులం ఉప్పలపాడు విద్యార్థులు పొందారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంది పంట పరిశీలించిన ఏవో సుగుణాబేగం

నూజెండ్ల,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలంలోని చింతలచెరువు, మూర్తిజా పురం ఆర్బికేల పరిధిలోని కంది పంటలను ఏవో సుగుణాబేగం మంగళవారం పరిశీలించారు. కందిలో మారుకామచ్చల పురుగును గుర్తించి నివారణ చర్యలు రైతులకు సూచించారు. ఈ పురుగు లేత ఆకులను, పూతను, పిందెలను చుట్టగా చుట్టుకొని లోపల ఉండి గీరి తింటుందని తగిన



చర్యలు తీసుకోవాలని పలు సస్యరక్షణ నివారణ చర యలు, మందులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అధికారం అండతో పంట ధ్వంసం చేయడం దుర్మార్గం: సిపిఐ

వినుకొండ,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలంలోని నడిగడ్డ గ్రామంలో రైతు యక్కల చిన్న వెంకటేశ్వర్లు మిర్చి పంట పొలాని రాజకీయ కక్షతో నాశనం చేయడం హేయమైన చర్య అని సిపిఐ నాయకులు జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాద్ అన్నారు. మంగళవారం రైతు సంఘాల నాయకులతో కలిసి ధ్వంసమైన పంట పొలాన్ని పరిశీలించి రైతు చిన్న



వెంకటేశ్వర్లు కుటుంబంతో మాట్లాడారు. వినుకొండ ప్రాంతంలో ఎన్నడూ లేని ఫ్యాక్షన్ రాజకీయాలు అధికార పార్టీ నాయకులు చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము తదితర నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లాపల్లి మండలంలో మిరప పంటల పరిశీలన

బొల్లాపల్లి,డిసెంబర్19,ప్రభాతవార్త: మండలంలోని ఘాటి తండా, కనుమలచెరువు గ్రామం నందు



మిరప పంటలను ఉద్యాన అధికారి షేక్. నబి రసూల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సస్యరక్షణ చర్యలు తెలియజేశారు. వర్షాలు పడిన తరువాత పొలంలో అధికంగా ఉన్న నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వాలిపోయిన మొక్కలను నిలబెట్టి మొదలు చుట్టూ మట్టి ఎగదోయాలని చెప్పారు. వర్షాలు ఆగిన వెంటనే పంటపై యూరియా వంటి పోషకాలు పంటపై పిచికారి చేసుకోవాలని పేర్కొన్నారు. బూడిద తెగులు, ఆకుమచ్చ తెగులు, ఎండు తెగులు నివారణ చర్యలు గూర్తి రైతులకు అవగాహన కల్పించారు.

## రాజుపాలెం పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి

రాజుపాలెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ మంగళవారం రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మలేరియా ల్యాబ్‌ను ఈ సందర్భంగా పరిశీలించారు. ల్యాబ్‌లో జరిగే రక్త పరీక్షలు, రికార్డులను పరిశీలించారు. గ్రామ సచివాలయ పరిధిలోని ఆర్ఆర్ సెంటర్‌లో ఫ్రైడే డ్రై డే పై అవగాహన కల్పించారు. ఫీవర్ సర్వే నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులకు దోమలు కారణమని తెలిపారు. దోమలను అరికట్టాలన్నారు. నీరు నిల్వ లేకుండా ఇళ్ళ వద్ద చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవన్‌రావు, హుస్సేన్, భరత్, రాజ్యలక్ష్మి, పద్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## 'యువగళం' ముగింపు సభను జయప్రదం చేయాలి



రొంపిచర్ల, డిసెంబర్ 18 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర జనవరి 27న ప్రారంభమైందన్నారు. మొత్తం 3132 కిలో మీటర్లు లోకేష్ పాదయాత్ర చేశారన్నారు. దాదాపు 97 నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగిందన్నారు. యువత, మహిళలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలి : ఎమ్మార్పీయస్

రొంపిచర్ల, డిసెంబర్ 18 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీయస్ పల్నాడు జిల్లా తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లు న్యాయమైనవన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలకాలంలో ఇచ్చిన హామీ మేరకు జీతాలు పెంచలేదన్నారు. బాబూరావు, అంకమ్మరావు, నాగరాజు, పుల్లయ్య పాల్గొన్నారు.

## శంకరభారతీపురం జెడ్పీ పాఠశాలలో మండలస్థాయి విజ్ఞాన ప్రదర్శన

నకరికల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఉప విద్యాశాఖాధికారి కె.వేణుగోపాల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏప మధుకుమార్ అధ్యక్షత వహించారు. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఏసుబాబు, హెచ్‌ఎం భారతీ, ఉపాధ్యాయులు చింతా శ్రీనివాసరెడ్డి, అనీత, రఘురాం, బి.శ్రీనివాసరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫార్మసీ పోటీల్లో ఏఎంరెడ్డి విద్యార్థులకు బహుమతి




నరసరావుపేట టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి ఫార్మసీ కళాశాలల క్రికెట్ పోటీలలో ఏఎంరెడ్డి కళావాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ఫైనల్ మ్యాచ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. క్రీడాకారులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపారని తెలిపారు. కళాశాలలో చదువుతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు. విద్యార్థులు వివిధ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఫార్మసీ కళాశాల అనేక సదుపాయాలు కల్పిస్తుందని అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవభూషణ్‌రావు, డీన్, డాక్టర్ ఎం.లక్ష్మిసురేఖ, జి.కిరణ్, డి.సందీప్ పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ డిపిటిఓ'

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : డయల్‌యువర్ ఆర్టీసీ డిపిటిఓ కార్యక్రమాన్ని ఈ నెల 20వతేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు మంగళవారం తెలియజేశారు. ఆర్టీసీ ప్రయాణికులు తమ సమస్యల పరిష్కారానికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. 20వతేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు డయల్‌యువర్ ఆర్టీసీ డిపిటిఓ కార్యక్రమాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలన్నారు. ప్రయాణికుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి మెరుగైన సేవలు అందించేందుకు 9959225664ను సంప్రదించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు తెలియజేశారు.

## జాతీయ పోటీలకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎంపిక



నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ఆక్వాటెక్ (స్విమ్మింగ్) ఛాంపియన్‌షిప్ (2023-2024) నాలుగు బంగారు పతకాలు, రెండు రజిత పతకాలు, ఒక కాంస్య పతకాన్ని తమ కళాశాల విద్యార్థి ఎస్.జగదీష్, వై.మధుకిషోర్‌లు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారిని అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు. రాష్ట్రస్థాయి జూనియర్స్ పోటీలలో జగదీష్ బంగారు పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా 50 మీటర్ల విభాగంలో కాంస్య పతకాలను సాధించారని వారు తెలియజేశారు. కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, సుబ్బరాయగుప్తాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమమల్లయ్య, డాక్టర్ వై.మధుసూదనరావు, కోచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్క్‌త్రోలో తిరుమల విద్యార్థి ప్రథమం

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థికి డిస్క్‌త్రోలో ప్రథమ బహుమతి లభించింది. కళాశాలకు చెందిన కొణతం మణికంఠను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16,17 తేదీలలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పోటీలు జరిగాయన్నారు. జెఎన్‌టియు కాకినాడ యూనివర్శిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ మీట్‌లో తమ విద్యార్థి మణికంఠ పాల్గొన్నారని తెలిపారు. డిస్క్‌త్రో ఈవెంట్‌లో తన ప్రతిభ చూపడం ద్వారా ప్రథమ బహుమతిని మణికంఠ కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు విజేతను అభినందించారు.

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఫుల్ మెంబర్ క్లబ్‌ల క్రికెట్ పోటీలు

నరసరావుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఫుల్ మెంబర్ క్లబ్‌ల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు మంగళవారం నిర్వహించారు. ప్రెసిడెంట్ కప్‌లో భాగంగా గుంటూరు గాంధీ మెమోరియల్ క్లబ్, బ్లాక్ షర్ట్స్ క్రికెట్ క్లబ్ (ఏలూరు) మధ్య జరిగిన మ్యాచ్‌లో గాంధీ మెమోరియల్ క్లబ్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన బ్లాక్ షర్ట్స్ క్రికెట్ క్లబ్ 121 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో లక్ష్మణ్ 21 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన గాంధీ మెమోరియల్ క్లబ్ ఐదు వికెట్లు కోల్పోయి విజయానికి అవసరమైన 122 పరుగులు చేశారు. ఆ జట్టులో భానుచంద్ 53 పరుగులు చేశారు. 25వతేదీ వరకు టోర్నమెంట్ జరుగుతుందని పరిశీలకులు ఎ.శ్రీనివాస్ తెలిపారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పిద్దాం: ఓటు నమోదు అధికారి హరిహరనాథ్

పొన్నూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త: నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిద్దామని, అందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఓటర్ల జాబితా తయారీలో మీ అందరి సహకారంతో పారదర్శకంగా తయారు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12వ తేదీ వరకు స్వీకరించిన వివిధ రకాల క్లెయిములను విచారణ చేసి అందుకు తదనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వీటికి సంబంధించిన వివరాలన్నీ జనవరి ఐదో తేదీన విడుదల చేసే నూతన ఓటర్ల జాబితాలో చూసుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులను తొలగించడం, వివిధ రకాల మార్పులకు సంబంధించి చాలా వరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇక మీదట వచ్చేవి చాలా స్వల్పంగా ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల నాయకులు తీసివేతలు, చేర్పులకు సంబంధించి పెద్ద మొత్తంలో దరఖాస్తులు పెట్టినట్లయితే వాటిని స్వీకరించి అందులో తప్పుడు సమాచారం ఉంటే సంబంధిత వ్యక్తులపై ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు ఓటర్ల జాబితాను ఫిల్టర్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోనే మన నియోజకవర్గంలో ఓటర్ల జాబితా పారదర్శకంగా, పక్కాగా ఉందన్నారు. తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వైకాపా నాయకులు ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, బొనిగల నాగమల్లేశ్వరరావు, గోపిశెట్టి వాసు, బిజెపి నాయకులు మొగిలిపువ్వు సాంబశివరావు, టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, టి.లక్ష్మీనారాయణచౌదరి, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, మైలా వెంకటరామరాజు తదితరులున్నారు.

## ప్రభుత్వం మొద్దు నిద్ర వీడనాడాలి

పొన్నూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త: ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అంగన్‌వాడీ కార్యకర్తల, సిబ్బంది, టీచర్ల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించే విధంగా చర్యలు జరపాలని టిడిపి రైతు విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం



వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మంగళవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బొర్రు రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమానికి అంగన్‌వాడీలను వాడుకొంటున్న ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించేందుకు వెనుకడుగు వేయడం శోచనీయమన్నారు. సమ్మె చేస్తే చేసుకోండి, జీతాలు పెంచం, సమస్యలు పరిష్కరించడం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల చేత అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపిస్తాం అని హుకుం జారీ చేయడం సరైన విధానం కాదన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, ప్రజా సంఘాలు, సంస్థలు మద్ధతు తెలియజేస్తుంటే ప్రభుత్వం తమకేమి పట్టనట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెట్టు దిగి చర్యలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, షేక్ బాజిసాహెబ్, మైలా వెంకట రామరాజు, నిమ్మకూరి రమేష్‌బాబు, సుకన్య, విజయలక్ష్మి తదితరులున్నారు.

## జాతీయ యోగా పోటీలకు విజ్ఞాన్స్ విద్యార్థుల ఎంపిక

పొన్నూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి యోగాసనా ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్సలర్,ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన



మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జు యూనివర్సిటీలో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(వైఎస్ఎఎపి) నిర్వహించిన నాల్గవ రాష్ట్రస్థాయి యోగాసనా చాంపియన్‌షిప్‌లో తమ యూని వర్సిటీకి చెందిన కె.సాయికృష్ణ(బయో మెడికల్), ఈ.వరుణ్‌గణేష్‌రెడ్డి(ఈసీఈ) అనే విద్యార్థులు రిథమిక్ పెయిర్ యోగాసనా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని వెల్లడించారు. కట్ల రాజ్‌కుమార్(బీఎస్సీ), దారావునేని ఓం వెంకట సాయి చైతన్య(బీఎస్సీ) అనే విద్యార్థులు ఆర్టిస్టిక్ యోగాసనా పెయిర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు ఎపికయ్యారని తెలియజేశారు. ఈ.మృనాల్(సీఎస్ఈ), జే.ఆనంద్ అనే విద్యార్థులు ఆర్టిస్టిక్ యోగాసనా పెయిర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు మొదటి స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపికయ్యారని చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి దాతలు ముందుకు రావాలి

పొన్నూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త: పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు రావాలని వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షుడు లంకిపోతు పిచ్చిరెడ్డి కోరారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పోలూరు కరుణకుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సుమారు రూ.50వేలు విలువ చేసే మైక్ సెట్‌ను అందజేశారు. అదే విధంగా అంగన్‌వాడీలకు, హెల్త్ సెంటర్స్‌కు మూడు ర్యాక్‌లను పాములపాటి



శైలానందిని అందజేశారు. అదే విధంగా ప్రింటర్‌ను కూడా అందజేశారు. ఈ సందర్భంగా పిచ్చిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. గతంలో పాఠశాలల్లో మౌళిక వసతులు ఉండేవి కావని, విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు కూడా సరిగ్గా ఉండేవి కావన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక విద్య,వైద్యానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాలలకు అవసరమైన వస్తువులను అందజేయడం అభినందనీయమన్నారు.

## నిబంధనల ప్రకారమే క్లెయిమ్‌లు అందజేశాం: టిడిపి నాయకులు

పొన్నూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త: ఎన్నికల నియమ నిబంధన ప్రకారమే ఫారం-6,7లెట్టడం జరిగిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన్నవ గ్రామంలో ఎప్పటి నుండో ఉండని వారిని, అసలు ఉన్నారో, లేరో కూడా తెలియనివారి ఓట్లు మాత్రమే ఫారం-7 దరఖాస్తు చేయడం జరిగిందన్నారు.వైకాపా నాయకుల మాదిరిగా టిడిపి సానుభూతిపరుల ఓట్లు తీసివేయడం, గ్రామంలో లేకపోయినా వారికి కూడా కొత్త ఓట్లను చేర్పించడం వంటివి తాము



చేయలేదన్నారు. ఇలాంటి కుయుక్తులు పన్నడం వైకాపా నాయకులకు మాత్రమే తెలుసునని చెప్పారు. వైకాపా నాయకుల మాదిరిగా నెట్ సెంటర్లలో కూర్చుని 100కిపైగా టిడిపి సానుభూతి పరుల ఓట్లు తీసివేయడం వంటివి తాము చేయలేదన్నారు. ఇంటింటి ఓట్ల వెరిఫికేషన్ జరిగినప్పుడు బిఎల్వో ప్రతి ఇంటికి తిరిగి చేసిన ఓట్లను తీసివేశారన్నారు. తాము కూడా గ్రామంలో లేనివారు, గ్రామానికి సంబంధం లేని వారి ఓట్లకు మాత్రమే ఫారం-7 ఇవ్వడం జరిగిందన్నారు. అవసరమైతే విచారణ చేయించుకోండన్నారు. అధికారంలో వైకాపా ఉంటే ప్రభుత్వాధికారులు టిడిపికి అనుకూలంగా ఉన్నారని చెప్పి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక టిడిపి నాయకులపై దాడి చేయడం, వారి ఓట్లను తీసివేయడం చేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మీరు ఎన్ని కుయుక్తులు పన్నినా 2024లో టిడిపి, జనసేన కలిసి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మీవి మీరు చక్కబెట్టుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు, సమ్మెద్రాల ఆశీర్వాదం,మధు, విల్సన్ రవి, యేసుపాదం తదితరులున్నారు.




## సార్వత్రిక ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లు

బాపట్ల,డిసెంబర్19,ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల స్ట్రాంగ్ రూమ్,ఓట్ల లెక్కింపుకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం స్ట్రాంగ్ రూమ్,ఓట్ల లెక్కింపుకేంద్రాలను ఏర్పాటు చేయడానికి అనువైన ప్రాంతాను ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న



సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎం, వివిప్యాడ్స్,కంట్రోల్ యూనిట్ యంత్రాలు కట్టుదిట్టంగా భద్ర పర్చాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు అనుభం దంగా నిర్వహించే కార్యక్రమాలకు ఎటువంటి విగాతంకల్గకుండా అధికారులు చూడాలన్నారు. ఎన్నికల కమీషన్ నిభందనలకు లోబడి భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు సంబందించిన ఈవిఎం యంత్రాలు,భద్రపర్చడానికి అసెంబ్లీ,పార్లమెంట్‌కు సంబందించి 12 స్ట్రాంగ్ రూమ్స్ అవరసమన్నారు.అదే విదంగా ఓట్ల లెక్కింపుకేంద్రాలకు మరో 12 గదులుకావాలన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు కేంద్రాలనుసిద్దం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధకారి పి.వెంకటరమణ,అర్డీవో జి.రవీందర్,డిఎస్పీ వెంకటేశులు,ఎసీ ్బ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ,రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,పట్టణసిఐ శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన పై తాత్సారం ఎందుకు? : కేసన

బాపట్ల,డిసెంబర్19,ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం బీసీ కులగణన పై ప్రతే ్యక దృష్టి సారించకపోతే భవిష్యత్‌లో సరైనగుణపాఠం చెప్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



కేసన శంకరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక విశ్వశాంతి పాఠశాలస మీపంలోని కార్యాల యంలో మంగళవారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ శీతాకాల పార్లమెం ట్ సమావేశంలో బీసీ కులగణన చేపట్టే అంశం పై స్పష్టమైన ప్రకటన కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనిడిమాండ్ చేశారు.పార్లమెంట్‌లో అన్నిరాజకీయపార్టీలు బీసిపార్లమెంట్ సభ్యులుసమావేశంలో ఈ అంశం పై వత్తిడి తీసుకురావాలన్నారు. తమను గెలిపిస్తే అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేస్తామని శుష్క వాగ్ధానాలకే రాజకీయ పార్టీలు పరిమితమతున్నాయన్నారు.బ్రిటీష్ ప్రభుత్వం హాయాంలో జరిగినకులగణన లెక్కలు మరళాచేయకపోవడం దౌర్భాగ్యం అన్నారు.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గమనిస్తున్నా ఇప్పటికి బీసీలకు రాజ్యాధికారం దక్కలేక పోవడం భాధాకరమన్నారు.ప్రతి పదేళ్ళకు ఎస్సీ కులగణన చేస్తున్నప్రభుత్వం జనాభాలో 52 శాతం ఉన్న బీసీకులాలను లెక్కించడంలో తాత్సారం చేయడం శోచనీయమన్నారు.బీసీ కులగణన చేస్తే దమాషాలెక్కల ప్రకారం పాలక పార్టీలు తమకుసముచిత స్థానం ఇవ్వడానికి ఇష్టం లేక ఈ విదంగా మీనమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన పై వాయిదాలు చేయడం సరికాదన్నారు. యువజన విభాగం రాష్ట్ర ఉపాధ ్యక్షులు ద్వారకా శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్లరవికుమార్,జిల్లా గౌరవ అద్యక్షులు మద్దిబోయిన తాతయ్య,యువజన కార్యదర్శి నర్రా సాంబు,నాగూర్, పాల్గొన్నారు.

## 'విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలి'

పిట్టలవానిపాలెం,,డిసెంబర్19,ప్రభాతవార్త : విద్యార్థులు పాఠశాల స్థాయినుంచి సృజనాత్మకతను అలవర్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఉయ్యూరు వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిదిలో ని ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం మండల స్థాయి ఎగ్జిబీషన్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర



వేత్తలను అదర్శంగా తీసుకుని అభివృద్ది చెందాలన్నారు. చదువు తో పాటు నూతన విషయాలను కనిపెట్టెందుకు కుతుహాలం కల్గి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు విద్యా ర్థులకు తగిన విధంగా ప్రోత్సా హం అందిస్తే పరిశోధ కులుగా మారతారన్నారు. విద్యా ర్థులు బంగారు కళలు కనాలని వాటిని సాకారం చేసుకునెందుకు ప్రయతి ్నంచాలన్నారు. పాఠశాల్లో నిర్వహించిన గణిత మేళవిద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో వ్యక్తిగత విభాగంలో ఖీజీపాలెం జడ్పీహెచ్ . పాఠశాల .మంతేన వారిపాలెం జడ్పీహెచ్ ఎస్ పాఠశాల ,అల్లూరు జడ్పీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతిరావు,సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,మహేశ్వరి,మల్లేశ్వరీ,వివిధ పాఠశాలల ఉపాద్యాయులు,విద్యార్ధినీ విద్యార్థులు

## కాలువ నిర్మాణ పనులు వేగవంతం

పొన్నూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త: జీబిసి రోడ్డు విస్తరణలో భాగంగా రహదారికి ఇరువైపులా విస్తరణ చేపట్టారు. దీంతో ఈ ప్రాంతం అంతా శిధిలమైన ప్రదేశంగా దర్శనమిచ్చింది. సుమారు మూడు నెలల క్రితం రహదారి విస్తరణ పనులు చేపడితే,కాలువల నిర్మాణం జరుగుతుందో..జరగదో అనే అనుమానం ప్రజల్లో ఉండేది. రోడ్ల విస్తరణలో స్థలాలు, భవనాలు కోల్పోయిన వారికి



పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించలేదు, బాండ్లు ఇస్తామని బాండ్లు ఇవ్వలేదు. ఒకరికో ఇద్దరికో ఇచ్చిన బాండ్లను ఉన్నతాధికారులు బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. దీంతో భవన యజమానుల్లో పెద్ద ఎత్తున అనుమానం ప్రారంభమైంది. ప్రతి ఒక్కరూ రోడ్ల విస్తరణ చేశారు. కాలువలు, రోడ్లు నిర్మాణం జరుగుతుందా..?జరగదా..? అనే అనుమానం ప్రజల్లో ఉంది. ఇదిలా ఉండగా టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ భవన యజమానులకు నష్టపరిహారం అందించకుండా, బాండ్లు ఇవ్వకుండా ఏ విధంగా నిర్మాణ పనులు చేపడతారంటూ నిరసన తెలియజేయడం, అధికారుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. అయితే దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య భవన యజమానులందరికీ న్యాయం చేస్తాం. ఎవరికీ నష్టం రానివ్వమని హామీ ఇవ్వడంతోపాటు అధికారులతో మాట్లాడి కాలువ, రోడ్డు నిర్మాణ పనులు చక చకా జరగాలని హుకుం జారీ చేశారు. దీంతో ఆర్ అండ్ బి అధికారులు ఆఘమేఘాలపై రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలువ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. అయితే లబ్దిదారులకు బాండ్లు ఇంకా రాకపోవడంతో యజమానులు అసంతృప్తిగా ఉన్నారు. ఇచ్చిన బాండ్లు బ్లాక్ లిస్ట్‌లో పడడంతో మిగిలిన వారు కూడా మనకు ఇచ్చే బాండ్ల పరిస్థితి కూడా ఇంతేనా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలపై అధికారులు స్పందించి, భవన యజమానుల్లో ఉన్న అనుమానాన్ని తొలగించి, అవసరమైన ఆంక్షలు తొలగించి అయినా రోడ్డు విస్తరణకు సహకరించిన వారికి న్యాయం చేయాలని స్వర్ణపురి ప్రజానీకం కోరుతున్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అధికారులను పురికొల్పుతున్నా, అధికారులు మాత్రం విస్తరణలో భవనాలు, స్థలాలు కోల్పోయినవారిని మాత్రం వివిధ రకాలుగా వేధిస్తున్నారని చెప్తున్నారు. రోడ్ల విస్తరణలో స్థలం కోల్పోయిన వారు స్థలానికి సంబంధించిన దస్తావేజులు చూపిస్తున్నా, సర్వే సర్టిఫికెట్ తీసుకురా..? లేక పోతే లింకు డాక్యుమెంట్ తీసుకురా..? ఈ స్థలం నీదేనని పత్రాలు తీసుకురా అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కొంత మంది చెప్తున్నారు. అసలు రోడ్ల విస్తరణ జరిగే సమయంలో ఎవరిది ఎంత మేరకు స్థలం కోల్పోతున్నారో..భవనం కోల్పోతున్నారో. మునిసిపల్ అధికారుల వద్ద సమాచారం ఉన్నప్పటికీ, మునిసిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో భవన యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు తీరు మార్చుకొని త్వరగా యజమానుల సమస్యలు పరిష్కరించాలని ఆశిద్ధాం.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మెను కొనసాగింపు:ములకా

కొల్లిపర,డిసెంబరు 19 ప్రభాతవార్త: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగించనున్నట్లు ఏపిరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీల సమ్మె 8 వ రోజుకు చేరుకుంది.అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ సందర్భ ంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ గత 8 రోజులుగా అంగన్ వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవటం లేదన్నారు.22 సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత లేకుండా విధులు



నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు కాలేషావలి,ఐటీయూ నాయకులు కోటా చంద్రశేఖర్,మండల స్థాయి నాయకులు భూషణకుమారి,గెడ్డం నిర్మలా జ్యోతి,అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి.శివపార్వతీ,ఆదిలక్ష్మీ,గుంటూరు స్వర్ణలత,దీప్తి,శ్రీలక్ష్మీ, సువర్ణలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకం పెంపు సీఎం చారిత్మాత్మక నిర్ణయం - ఎంపీపీ పద్మావతి

కొల్లిపర,డిసెంబరు 19 ప్రభాతవార్త: ఆరోగ్యశ్రీ పథకం క్రింద వైద్య చికిత్సల పరిమితిని రూ.26 లక్షలకు పెంచుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్మాత్మకమైందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగిం చారు. ఎంపీడీఓ విజయలక్ష్మీ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో పద్మావతి మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు చెప్పారు. తదనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసారు.కార్యక్రమంలో



తహశీల్ధార్ నాంచారయ్య,మండల వైద్యాధికారి లక్ష్మీసుధ,మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు,వైసీపీ మండల కన్వినర్ అవుతు పోతిరెడ్డి,సర్పంచ్ పిల్లి రాధిక,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,ఎంపీటీసీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## 'హిందూ దేవాలయాల వద్ద చర్చి నిర్మాణాన్ని నిలిపివేయాలి'

కొల్లిపర,డిసెంబరు 19 ప్రభాతవార్త: హిందూ దేవాలయాల వద్ద చర్చి నిర్మాణాన్ని నిలిపివేయాలని,దేవాలయాల సమీపంలో చర్చిని నిర్మించటం వలన గొడవలు జరిగే అవకాశం ఉందని మండల పరిధిలోని వల్లభాపురంలో మంగళవారం ఆలయ ఇఓ పద్మావతికి విశ్వహిందూ పరిషత్ నాయకులు రెడ్డి వెంకటప్పారెడ్డి,కొండా కిషోర్‌రెడ్డి,వంగా సాంబిరెడ్డి,గ్రామపెద్దలు మాకిరెడ్డి బుచ్చిరెడ్డి,అవుతు సత్యన్నారాయణరెడ్డి,గణేష్‌లు,తహశీల్ధార్ నాంచారయ్యకు,ఎస్ఐ రవీంద్రరెడ్డికి వినతి పత్రం అందించారు.



## లోకేష్‌ను కలిసిన మంగళగిరి తెలుగు తమ్ముళ్ళు

మంగళగిరి,డిసెంబర్ 19,ప్రభాతవార్త : రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి అరాచక పాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా ఈ ఏడాది జనవరి 27వ తేదిన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి



ప్రారంభమైన యువగళం పాదయాత్ర 226రోజులు,3132కిమీల మేర అవి శ్రాంతంగా కొనసాగి విశాఖజిల్లా అగనంపూడి వద్ద దిగ్విజయంగా పూర్తయింది.యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ నాయకులు లోకేష్‌ను కలిశారు.వీరిలో సమన్వయకర్త నందం అబద్దయ్య,గుంటూరు పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,మంగళగిరి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,కంతేటి వెంకటేశ్వరరావు,బండ్ల నగేష్ లు ఉన్నారు.

## డ్రైన్ నిర్మాణ పనులు,చేనేత భవన్ పరిశీలన

మంగళగిరి,డిసెంబర్ 19,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అబివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి,కమీషనర్ నిర్మల్‌కుమార్,అధికారులతో కలసి పరిశీలించారు.మార్కెట్ సెంటర్లో సుమారు రూ.50లక్షల



వ్యయంతో జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాతబస్టాండ్ సెంటర్లో నిర్మాణం జరుగుతున్న చేనేత భవన్ పరిశీలించారు.చివరి దశలో ఉన్న ఈ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి వ్యాపారస్తులకు అందిస్తామని ఎమ్మెల్సీ తెలిపారు.ఈ సందర్భంగా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి మాట్లాడుతూ నేత పనులకు,చేనేత వ్యాపారులకు ఉపయోగపడేలా ఈ భవన నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా తెనాలిరోడ్డులో ఉన్న దుకాణాల వారికి ఈ భవనంలో చోటు కల్పించే విధంగా అధికారులకు సూచించామని తెలిపారు.త్వరగా ఈ భవన నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. వైసిపి నేతలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'యువగళం' బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన

తాడేపల్లి,డిసెంబర్ 19,ప్రభాతవార్త : యువగళం బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు అంకమ్మరావు,తదితరులు పాల్గొన్నారు.



## నేడు నగరపాలకసంస్థలో సెమీక్రిస్మస్ వేడుక

గుంటూరు నగరపాలక సంస్థ,డిసెంబర్ 19,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ (ఏపి జేఏసి అమరావతి అనుబంధం) విన్నపాన్ని మన్నించి గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అధికారికంగా సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించుటకు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అంగీకరించి అధికారులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు తెలిపారు.ఈ నెల 20వ తేదిన జరిగే ఈ సెమీ క్రిస్మస్ వేడుకలకు నగరపాలక సంస్థలో ఔట్‌సోర్సింగ్ పద్దతిపై పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్,మలేరియా,టౌన్ ప్లానింగ్ కార్మికులందరూ,ఉద్యోగులందరూ పాల్గొని యేసుక్రీస్తు ప్రభువు ఆశీర్వాదం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని కాంగ్రెస్‌పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యా లయం ఎదుట అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన



సంఘీబావం తెలిపి మాట్లాడారు. గత ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెలబెట్టు కోవాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, రాగిడి ప్రతాప్‌బాబు, షేక్ బాబు, గాదె పుల్లారెడ్డి, దొడ్డా శ్రీను ు పాల్గొన్నారు.

## సిట్టింగ్ ఎమ్మెల్యేకా? బిసికా? 'లోకల్'కా?
## గురజాల వైకాపా టిక్కెట్ ఎవరికి దక్కేనో?

గురజాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిలను మారుస్తున్న విషయం విదితమే. మరికొందరినీ మారుస్తారనే చర్చ కూడా నడుస్తోంది. ఈ క్రమంలో గురజాల నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతోంది. ఇటీవల మాచవరం బీసీ సభలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తనకు రెండు మార్లు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం ఉందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఒప్పించి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణం. జంగాకు ఎమ్మెల్యేగా చేసిన అనుభవంతోపాటు ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. వీటికితోడు వైసీపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరో సీనియర్ నేత వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి కూడా ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నారని తెలుస్తోంది. కాగా సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన కాసు మహేష్‌రెడ్డికి మరోమారు అవకాశం ఇస్తారా అనే చర్చ కూడా నడుస్తోంది. అయితే నాన్ లోకల్ ప్రచారం, ప్రతిపక్షాల విమర్శలు, అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని మండలాలకే పరిమితం అనే కారణాలతో వైసీపీ టిక్కెట్ ఎవరికనేది హాట్ టాపిక్‌గా మారింది. కాగా ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. ఏది ఏమైనప్పటికీ దీనిపై వైసీపీ అధిష్టానమే వీటన్నింటికీ తెరదించాల్సి ఉంది.

## వృద్ధుడిపై ఎస్ఐ దాడి అవాస్తవం: డీఎస్పీ పల్లపురాజు

గురజాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త: కారంపూడి తిరునాళ్లలో రంగులరట్నం వద్ద సోమవారం రాత్రి వృద్ధుడిని ఎస్ఐ కొట్టారని వచ్చిన వార్తలలో వాస్తవం లేదని గురజాల డీఎస్పీ పల్లపురాజు అన్నారు.




మంగళవారం రాత్రి పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని ఎస్ఐ కొట్టాడనేది అవాస్తమని తమ దర్యాప్తులో తేలిందన్నారు. రంగుల రట్నంకు సంబంధించి ఆర్గనైజర్లు రాజకీయ నేతలకు 250 పాసులు ఇవ్వగా, సుమారు 3 వేల పాసుల రావడంతో జనానికి, ఆర్గనైజర్స్‌కు గొడవ జరుగుతుండగా ఆర్గనైజర్స్ ఎస్ఐకు ఫోన్ చేయడంతో అక్కడికి వచ్చి పరిస్థితి చక్కదిద్దినట్లు మా దర్యాప్తులో తేలిందన్నారు. ఈ సమావేశంలో కారంపూడి ఎస్ఐ రామాంజినేయులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

గురజాల, పిడుగురాళ్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ఎస్‌వీఎన్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యాన క్రిస్మస్, న్యూఇయర్ సందర్బంగా మంగళవారం జానపాడు గ్రామంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యుడు ఉన్నం నాగమల్లి కార్జునరావు పాల్గొన్నారు. పేద లకు



దుస్తులు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో హర్షణీయమన్నారు. కంపెనీసన డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రూ. 15 లక్షల వరకు ఇటువంటి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో గడిపూడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సృజాత్మకతను వెలికితీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

దుర్గి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహద పడతాయని జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద అన్నారు. మంగళవారం దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. దుర్గి, ముటుకూరు, ఓబులేశునిపల్లె, అడిగొప్పల, ఎపి



మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందిం చారు. మండలస్థాయిలో నిర్వహించిన ప్రదర్శనలో జిల్లాస్థాయికి దుర్గి హైస్కూల్ విద్యార్థి బి.జయ చంద్రకుమార్ రూపొందించిన యాగ్జలరీ హోల్డర్, ఎపిమోడల్ స్కూల్ విద్యార్థులు యశ వ్వంత్, జయదీప్ సంయుక ్తంగా రూపొందించిన గ్రాస్ కట్టర్ ప్రాజెక్టులు జిల్లాస్థాయికి ఎంపికయ్యాయి. కార యక్రమంలో యంఈఒ బెంజిమెన్, పాఠశాల పియస్ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ, మల్లిఖార్జునరావు, రమేష్, అనంతరామయ య్య, అప్పారావు, బాబుల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవగాహన...లో 'హాస్యవల్లరి'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతినెల హాస్యప్రియుల కోసం నిర్వహించే హాస్యవల్లరి నవ్వానవి ్వంచు కార్యక్రమం డిసెంబర్ 20 బుధవారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. మంచి జోక్స్, మంచి పాటలు, వినటానికి నవ్వా నవి ్వంచు కార్యక్రమంలో హాస్యాభిమానులు హజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఎదుగుదలకు ఆర్థికలేమి కారణం కారాదు

### --బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : విద్యార్జ నలో పేదరికం కొలమానం కాదని దాతలు అందిస్తున్న చేయూతకు తోడు స్వయం ప్రతిభతో విద్యార్థినిలు తాము అనుకున ్న లక్ష్యాలను సాధించాలని బొమ్మిడాల కృష్ ్ణమూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాల్లో పేద, ప్రతిభావంతులైన విద్యార్థినిలు



12మందికి రూ.1,65,000లు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జోత్స్నకుమారి మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ ద్వారా శ్రీకృష్ణమూర్తి అందిస్తున్న ఆర్థికసాయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో స్కాలర్‌షిప్పు కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ కుటుంబరావు, డాక్టర్ పి.విజయలక్ష్మి, ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కృషితో క్రీడాకారులు రాణించాలి

గుంటూరు స్పోర్ట్ ్స, డిసెంబర్ 19, ప్రభాతవార్త : స్థానిక టిజేపిఎస్ కళాశాల్లో గత రెండు రోజుల నుండి జరుగుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల వాలీబాల్ ఆటల పోటీలు ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏబిపి మనోహర్ తెలియజేశారు. లీగ్‌లో ప్రవేశించిన 4జట్లలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల(నరసరావుపేట) ప్రథమస్థానం, హిందూ కళాశాల (గుంటూరు) ద్వితీయస్థానం, టిఆర్ఆర్ డిగ్రీ కళాశాల(కందుకూరు) తృతీయసా ్థనం, ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల (చౌడవరం) నాల్గోవస్థానం కైవశం చేసుకున్నారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త (రెమాండ్స్ షోరూమ్) టి.అరుణ్‌కుమార్ విచ్చేసి నేటితరం విద్యార్థులు ఇంటర్నెట్, మొబైల్, పేస్‌బుక్‌లతో సమయం వృథా చేయకుండా మీకు ఆసక్తి ఉన్నటువంటి క్రీడలు ఆడటం వలన స్పోర్ట్ ్స కోటాలో ఉద్యోగాలు త్వరగా వచ్చే అవకాశాలున్నాయని, ఇలాంటి పోటీలను అవకాశాలుగా తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడే విధంగా క్రీడాకారులు ఉండాలని పేర్కొన్నారు. అంతేకాకుండా నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గుంటూరు నగరం 35వార్డు డివిజన్ అధ్యక్షులు టి.ఎల్.వి.వీరాంజనేయులు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడినంత మాత్రాన అధైర్య పడకుండా మరల కష్టపడి గెలవాలని చెప్పారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథి చేతులమీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ట్రెజరర్ వి.కృష్ణానంద్, నంబూరు శంకరరావు, యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ పి.గౌరీశంకర్, టీమ్ సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ జి.ధనుంజయరావు, డాక్టర్ పి.శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా వాలీబాల్ సెక్రటరీ ఎస్.నిరంజన్, పూర్వ విద్యార్థి డాక్టర్ వై.కిషోర్, ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ వై.శివాజీ, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, డాక్టర్ అంజనీకుమార్, మేజర్ పి.కుమార్ రాజా, జి.సురేష్, ఆర్.స్వామి, షేక్ బాజీ, జయశైలజ, వినీలా సా ్టన్లీ, అన్నపూర్ణ, సిహెచ్ మణి, కవిత, వివిధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతీయ వాలీబాల్ పోటీలకు ఉర్దూ బాలుర గురుకుల విద్యార్థి ఎంపిక

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : 67వ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు స్థానిక నందివెలుగురోడ్డులోని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ బాలుర గురుకుల విద్యాలయం 9వ తరగతి విద్యార్థి వి.బాలాజి నాయక్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల అల్లూరి



సీతారామరాజు జిల్లా అరకులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో అండర్-14 విభాగం లో తమ పాఠశాల విద్యార్థి అసమాన ప్రతిభను కన బరిచారని పేర్కొన్నారు .20 23డిసెంబర్ 22నుంచి 26వ తేది వరకు భువనేశ్వర్‌లో నిర్వహించే 67వ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరుపున వి.బాలాజీ నాయక్ పాల్గొననున్నట్లు తెలిపారు. వి.బాలాజీ నాయక్, పిఈటి ఆర్.శ్రీనివాసులు ను ఏటిపి ఐ.జయప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

### ప్రత్యేక అవసరాల పిల్లల మధ్య
## సెమీక్రిస్మస్ వేడుకలు

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : సమగ్ర శిక్షా ప్రత్యేక అవసరాల పిల్లల డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్‌లో సెమీ క్రిస్మస్ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మేరీ చంద్రిక మాట్లాడుతూ ఈ క్రిస్మస్ సందర్భంగా యేసుక్రీస్తు యొక్క బోధనలు వారు చేసిన సేవలు తెలుపుతూ ఈ ప్రత్యేక అవసరాలు గల పిల్లల విషయంలో కూడా ప్రేమ, దయ, జాలి కరుణ, కలిగి ఉండాలని, సమాజంలో అందరూ ఎదుటి వారిని ప్రేమించి మంచిగా ఉండాలి, క్రీస్తు



చూపిన కరుణ, దయామార్గంలో నడవాలని తెలియజేశారు. గుంటూరు సమగ్ర శిక్షా ఏపిసి విజయలక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అందరూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరించాలని, ఈప్రత్యేక అవసరాలు కల బాలబాలికల విషయంలో మంచిగా ఉండాలని, వారికి కావలసిన అవసరాలు తీర్చడంలో సహాయం చేయాలని ప్రేమానురాగాలతో అందరూ నడవాలని మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పెట్టడం జరిగింది. రాష్ట్ర అసిస్టెంట్ ఐడి కో-ఆర్డినేటర్ వనజ, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, గుంటూరులో జ్యోతికిరణ్, నాగేంద్రమ్మ, ఆర్‌పిలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'యువగళం-నవశకం' సభను జయప్రదం చేయండి

కారంపూడి, డిసెంబరు 19 ప్రభాతవార్త: యువగళం నవశకం ముగింపు సభను జయప్రదం చేయాలని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్లన్ల సురేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 226 రోజుల్లో 3132 కి.మీ. కొనసాగి 97 నియోజకవర్గాల్లో 2100 పైచిలుకు గ్రామాలను చుట్టి విజయవంతంగా జరిగిన సందర్భంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలేపల్లి గ్రామంలో ముగింపు బహిరంగ సభ జరుగుతుందని తెలిఎపారు. ఈ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, హిందూపురం శాసనసభ్యులు నందరమూరి బాలకృష్ణలు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. కావున మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

కారంపూడి, డిసెంబరు 19 ప్రభాతవార్త: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి టి.రవికుమార్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.ప్రసన్నకుమార్ కార్యమ్రాన్ని ప్రారంభించారు. పిల్లలు ప్రదర్శించిన 45 రకాల విద్యావైజ్ఞానిక



అంశాలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. భవిష్యత్తులో మరెన్నో ప్రదర్శనలలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక ఎస్‌బీఐ చీఫ్ మేనేజరు కె.ఏడుకొండలు విద్యార్థుల ప్రదర్శనను తిలకించారు. జిల్లాస్థాయికి అర్హత పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్‌బీఓ (ఎఫ్ఐ) మేనేజరు ఎ.గిరిబాబు, ఉపాధ్యాయులు, మండల సైన్స్ ఆఫీసర్, ఎ.ప్రసన్న లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు

### జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి

విజయపురిసౌత్, డిసెంబరు 19 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి



సాయిమార్కొండారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల మండలం నాగులవరం గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేసిన గులాబీ, బంతిపూల తోటలను, మిర్చి పంటను ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి గ్రామాలలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. వ్యవసాయం చేసేందుకు అవసరమైన సేవలన్నీ అన్నదాత ఇంటి ముందుకే వస్తున్నాయన్నారు. తక్కువ ధరలకే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం సరఫరా చేస్తుండటంతో అన్నదాతలు ఆనందంగా వ్యవసాయం చేస్తున్నారన్నారు. తెదేపా హయాంలో తుపానులు, వరదలు వచ్చినప్పుడు పంట నష్టం అందించలేదన్నారు. ప్రస్తుతం జగన్ పాలనలో నష్టపరిహారం తక్షణమే అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి రైతుల సమస్యలు తెలుసుకొని, రైతు భరోసా కేంద్రాలు, ఈ క్రాప్, ఈకేవైసీల గురించి వివరించారు. కార్యక్రమంలో మాచర్ల ఎంపీపీ బూడిద మంగమ్మ, ఏఓ లక్ష్మారెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఐనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### 'మహిళను వివస్త్రను చేసిన ఘటనలో
## గ్రామస్థులందరికీ జరిమానా గొప్ప విషయం'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త : ఓ మహిళను వివస్త్రనుచేసి కట్టేసి కొడుతున్నా గ్రామస్థులెవరూ అడ్డుకోకపోవడంపై కర్నాటక హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ గ్రామస్థులందరికి జరిమానా విధించాలని మౌఖికంగా ఆదేశించడం గొప్ప విషయమని అవగాహన సంస్థ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఆ సంఘటనను గుడ్లప్పగించి చూస్తూ విడియోలు, ఫోటోలు తీస్తున్నవారిపైన హైకోర్టు ఆగ్రహం వెలిబుచ్చుతూ ఇలాంటి సంఘటనల్లో దురా ్మర్గంగా వ్యవహరించేవారి కన్నా మౌనంగా చూస్తూ ఉండేవారే అత్యంత ప్రమాదకరమైన వారని, కిరాతక చర్యలను అడ్డుకోక పోవడం కూడా తప్పుచేసినట్లే నని ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు నూటికి నూరుశాతం వాస్తవమని అవగాహన సంస్థ ఆ అభిప్రాయాన్ని స్వాగతిస్తుంది. కర్నాటక రాష్ట్రంలోని "బెళగావి" జిల్లా "వంటమూరి" గ్రామంలో జరిగిన ఘటనపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బాలచంద్ర వరాళె, న్యాయమూర్తి జస్టిస్ దీక్షిత్ లు గ్రామస్తులందరూ మౌనంగా ఉండడంపై తీవ్రంగా మండిపడుతూ ఇలాంటి వాటిని అడ్డుకోకపోతే నిందితులు హీరోలవుతారని, ఇది సామూహిక మూర ్ఖత్వం, గ్రామస్థులందరి బాధ్యతా రాహిత్యం అని ధర్మాసనం పేర్కొనడం గొప్ప విషయమని, ఇలాంటి సంఘటనలను నియంత్రించకుంటే మనది అనాగరిక సమాజ మవుతుందని పేర్కొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో తనిఖీ

గుంటూరు విద్య, డిసెంబర్ 19, ప్రభాతవార్త : స్థానిక నందివెలుగురోడ్డులోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ్ధ ప్రాథమిక పాఠశాల, స్కూల్ నెంబర్ 70ను మండల విద్యాశాఖాధికారి వి.వేంకటేశ్వరరావుతో కలసి ఉర్దూ ్ధ పాఠశాలల ఉప తనీఖీ అధికారి ఎండి ఖాశీం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో



విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. సమ్మేటివ్ పరీక్షలో విద్యార్థులు సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హాజరుని ప్రతిరోజు సమీక్షించాలని, గైర్హజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, అమ్మఒడి పథకానికి విద్యార్థుల హాజరు పరిగణనలోనికి తీసుకుంటారు కాబట్టి ప్రతిఒక్కరూ దీన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. సమ్మేటివ్ పరీక్ష మారు ్కలను ఆన్‌లైన్‌లో త్వరగా పొందుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# ఇజ్రాయెల్‌కు షాక్..'ఐరన్ డ్రోమ్'పై హిజ్బుల్లా దాడులు



**జెరూసలెం, డిసెంబరు 19:** హమాస్ నెట్‌వర్క్‌ను అంతం చేయడమే లక్ష్యంగా గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. హమాస్‌కు మద్దతుగా లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా అత్యంత దుర్భేధ్యమైన ఐరన్ డోమ్ గగనతల రక్షణ వ్యవస్థపై ఈ సంస్థ దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్‌కు గణనీయంగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని కబ్రి ప్రాంతంలో రెండు ఐరన్ డోమ్ వ్యవస్థలపై దాడి చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. దీంతో రెండు లాంచింగ్ ప్లాట్‌ఫామ్‌లు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. అయితే హెచ్‌బొల్లా ప్రకటనపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించలేదు. మరోవైపు ఈ మిలిటెంట్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని దక్షిణ లెబనాన్‌పై ఇజ్రయెల్ క్షిపణి దాడులు చేసినట్లు కొన్ని కథనాలు వచ్చాయి. ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగనట్లు తెలుస్తోంది. దీంతో ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత నుంచి గాజాపై ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడుతున్న విషయం విదితమే. దీంతో హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా రంగంలోకి దిగి పలుమార్లు రాకెట్లు, మోర్టార్ షెల్స్‌ను ప్రయోగిస్తోంది. వాటిని ఐడిఎఫ్ తిప్పికొట్టింది. హెజ్‌బొల్లా ఇలాగే దాడులు కొనసాగిస్తే, లెబనాన్‌ను మరో గాజా వలే మార్చేస్తామని ఇప్పటికే ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఐరన్ డోమ్‌ను హెజ్‌బొల్లా దాడి చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసినట్లయింది. ఐరన్ డోమ్ అనేది ప్రపంచంలోనే అత్యుత్తమ గగనతల రక్షణ వ్యవస్థల్లో ఒకటి. ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. దీనికి అమెరికా తోడ్పాటు అందించింది. దీన్ని ఇజ్రాయెల్‌లో పలు చోట్ల మోహరించారు. శత్రువులు ప్రయోగించే రాకెట్లను ఐరన్ డోమ్‌లోని డిటెక్షన్ అండ్ ట్రాకింగ్ రాడార్ పసిగట్టి, దాని గమనానికి సంబంధించిన సమాచారాన్ని ఆయుధ నియంత్రణ వ్యవస్థకు చేరవేస్తుంది. ఆ వ్యవస్థ రాకెట్ దిశగా క్షిపణిని ప్రయోగించి ప్రత్యర్థి అస్త్రాన్ని గాల్లోనే ధ్వంసం చేస్తుంది. 2006లో జరిగిన లెబనాన్ ఘర్షణల సమయంలో హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై వేల రాకెట్లతో విరుచుకు పడింది. అనేక మంది పౌరులు అప్పట్లో ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి దాడులను తిప్పికొట్టడానికి గగనతలం రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. దీంతో 2011లో ఐరన్ డోమ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

### ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో

### 24 గంటల్లో 110 మంది దుర్మరణం

**జబాలియా (గాజాస్ట్రిప్), డిసెంబరు 19:** హమాస్ మెరుపుదాడి తర్వాత నిరంతరాయంగా కొనసాగిస్తున్న భీకర దాడులను ఇజ్రాయెల్ మరింత



పెంచింది. ఉత్తర గాజాలోని జబాలియా పట్టణంలో గత 24 గంటల్లో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 110 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. డజన్లకొద్ది మంది గాయాలపాలయ్యారు. 'శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకున్నారు. నా బంధువుల పిల్లలు ముగ్గురు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. 110మంది మృతదేహాలను దగ్గర్లోని అల్- ఫలూజా శ్మశానవాటికకు తరలించలేని పరిస్థితి. అక్కడ ఆగకుండా బాంబుల వర్షం కురుస్తోంది. దిక్కులేక దగ్గర్లోని నిరుపయోగంగా ఉన్న పాత శ్మశాన వాటికలో పూడ్చిపెట్టాం' అని గాజా ప్రాంత ఆరోగ్య విభాగ డైరెక్టర్ జనరల్ మునీర్ చెప్పారు.

# ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ స్పీకర్‌గా రమణ్‌సింగ్ ప్రమాణం

## గతంలో మూడుసార్లు సిఎంగా ఉన్న రమణ్‌సింగ్

**రాయ్‌పూర్, డిసెంబరు 19:** మూడు రాష్ట్రాల్లో విజయకేతనం తర్వాత బిజెపి అనూహ్య నిర్ణయాల పరంపర కొనసాగుతోంది. ఈ మూడు రాష్ట్రాలకు కొత్త ముఖ్యమంత్రులను నియమించి రాజకీయ పండితులను ఆశ్చర్యానికి గురిచేసింది. చత్తీస్‌గఢ్‌కు మూడుసార్లు సిఎంగా విధుల నిర్వర్తించిన రమణ్‌సింగ్‌ను ఈసారి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎంపిక చేసింది. ఆయన మంగళవారం సరికొత్త బాధ్యతలు చేపట్టారు. రమణ్‌సింగ్ స్పీకర్ పదవికి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్, మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, బిజెపి సభ్యులు రమణ్‌సింగ్ పేరును ప్రతిపాదించారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. రమణ్‌సింగ్ మొత్తం ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాజ్‌నంద్‌గావ్ నియోజక



వర్గం నుంచి ఆయన నాలుగుసార్లు (2008, 2013, 2018, 2023) గెలిచారు. స్పీకర్‌గా ప్రమాణస్వీకారం సందర్భంగా రమణ్‌సింగ్ మాట్లాడుతూ తాను సాధారణ బిజెపి కార్యకర్తనని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ ఆయనను అభినందించారు.

**అనూహ్యంగా మిత్రుడికి పీఠం అప్పగించి..**

ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో బిజెపి 54 ఎమ్మెల్యే స్థానాలు సాధించి అధికారం చేజిక్కించుకొంది. దీంతో ముఖ్యమంత్రి పీఠం కోసం మాజీ సిఎం రమణ్‌సింగ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరంలాల్ కౌశిక్, మాజీ ఐఎఎస్ అధికారి ఒపి చౌదరి తీవ్రంగా పోటీపడ్డారు. కానీ, చివరికి అధిష్ఠానం వీరందరినీ కాదని కేంద్ర మాజీ మంత్రి విష్ణుదేశ్‌సాయ్ వైపు మొగ్గు చూపింది. సాయ్ పేరును రమణ్‌సింగే ప్రతిపాదించారు. వారిద్దరూ సన్నిహితులుగా పార్టీలో పేరుంది. ఇప్పుడు తాజాగా స్పీకర్ హోదాలో తన మిత్రుడితో కలిసి రమణ్‌సింగ్ పనిచేయనున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ముఖ్యమంత్రి స్థాయి పదవిలో ఒక్కసారి పని చేసినా.. రాష్ట్ర స్థాయిలో మరో పదవి చేయడానికి నేతలు ఇష్టపడరు. కానీ మూడుసార్లు ముఖ్య మంత్రిగా చేసిన రమణ్‌సింగ్ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషం.

# బిజెపి ప్రభుత్వాన్ని కూలదోయడమే 'ఇండియా కూటమి' లక్ష్యం: మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కానీ కేంద్రంలోని తమ ప్రభుత్వాన్ని కూలదోయడాన్నే ఇండియా కూటమి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల వ్యవహారశైలిని ఆయన తప్పుపట్టారు. పార్లమెంటులో జరిగిన భద్రతా ఉల్లంఘనను ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలి. కానీ ప్రతిపక్షాలు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఇలాంటి ప్రవర్తన కారణంగా 2024 సార్వత్రిక ఎన్నికల్ల వారి సీట్ల సంఖ్య మరింత తగ్గి, బిజెపి అధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిపక్షం తీవ్ర నిరాశకు గురైంది. అందుకే పార్లమెంట్ నిర్వహణకు అడ్డుపడుతోంది. దేశానికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుంటే, కేంద్ర ప్రభుత్వాన్ని కూలదోయాలని 'ఇండియా కూటమి' లక్ష్యంగా పెట్టుకుంది అని ప్రధాని నరేంద్ర మోడీ ఎంపీలతో వ్యాఖ్యానించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాకు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి బిజెపి ఎంపిలకు ప్రధాని కీలక సూచనలు చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు మర్యాదపూర్వకంగా స్పందించాలని, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని ఆయన ఎంపీలకు సూచించారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఎంపీలు



సరిహద్దు గ్రామాల్లో పర్యటించాలని ప్రధాని కోరినట్లు ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి తొలి సమావేశం ఢిల్లీలో జరగనుంది.

# కర్ణాటకకు కరవు సాయంగా 18177కోట్లు మంజూరు చేయాలి

## ప్రధానిని కోరిన సిఎం సిద్దరామయ్య



మంగళవారం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభా ప్రాంగణంలో ప్రధాని మోడీను కలిసిన సిఎం సిద్దరామయ్య,రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ

**బెంగళూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరవు వలన 223 తాలూకాల్లో జరిగిన పంటనష్టం నుంచిరైతులకు పరిహారం ఇచ్చి ఆదుకునేందుకు కేంద్రప్రభుత్వం వెంటనే 18177 కోట్లు మంజూరు చేయాలని సిఎం సిద్దరామ య్య ప్రధాని మోడీకి మనవి చేశారు.ఆయన మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభాంగణంలో ప్రధాని మోదీ ను భేటీచేసి కర్ణాటక కరవు పరిస్థితుల గురించి వివరించారు.ఈ ఏడాది జూన్ నుంచి రాష్ట్రంలో వానలు కురవకపోవటంతో 223 తాలూకాల్లో భీకరమైన కరవు పరిస్థితి నెలకొందని ప్రధానికి తెలిపారు.48లక్షల హెక్టార్లలో సాగుచేసిన పంటలు నీరు లేక ఎండిపోవటంతో రైతులు అప్పుల బాధలో మునిగిపోయారని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు కేంద్ర సర్కారు వెంటనే 12577కోట్లు ఎమర్జన్సీ పరిహారం,4663కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, 566కోట్లు తాగునీరు సరఫరాకు మరియు పశువుల సంరక్షణ కోసం363కోట్లు మంజూరు చేయాలని మనవి చేశారు.కరవు పరిస్థితుల గురించి సెంట్రల్ టీం అధికారులు కర్ణాటకలో పర్యటించి మూడునెలలు దాటిందని ఈమేరకు కేంద్ర అధికారుల బృందం కేంద్రానికి మనవి పత్రం సమర్పించిందని చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సాయంగా4633 కోట్లు విడుదల చేయాల్సిందిగా ప్రధాని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ను ఆదేశించాలని కోరారు. వానలు జాడలేక ఉద్యానవన పంటలు,ఖరీఫ్,రబీ పంటలు పూర్తిగా ఎండిపోయాయని చెప్పారు. కేంద్ర సాయం విడుదల చేస్తే 83లక్షలమంది రైతులకు ఉపయోగం ఉంటుందని పరిహారం దొరుకుతుందని చెప్పారు.రైతులు మళ్లీ స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వాలని మనవి చేశారు.సిఎం మనవికి స్పందించిన ప్రధాని మోదీ తాను అమిత్‌షాతో మాట్లాడి కర్ణాటక పరిహారం గురించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సిఎం తెలియ జేశారు. సిఎం వెంట రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ ఉన్నారు.

# చైనా భూకంపంలో 6వేలకుపైగా ఇళ్లు ధ్వంసం

**చైనా, డిసెంబరు 19:** చైనాలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రతతో పలు భవనాలు నేలమట్టం కాగా, సుమారు 116 మందికిపైగా మృతి చెందారు. 400 మందికిపైగానే గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చైనాలోని వాయువ్య గన్సు, కింగ్‌హై ప్రావిన్స్‌ల్లో భూకంపం సంభవించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.2గా నమోదైంది. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి దాటాక భూకంపం సంభవించినట్లు వెల్లడైంది. ప్రస్తుత విపత్తు నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రంగంలోకి దిగారు. అధికారులను అప్రమత్తం చేశారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనతో రోడ్లపై పరుగులు తీశారు. భూకంపం ధాటికి ఇప్పటి వరకు 6,381 ఇళ్లు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. చాలా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రోడ్లు ధ్వంస మయ్యాయి. ఎల్లో రివర్‌పై వంతెన బీటలువారింది. సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. నేలకూలిన భవనాలకు సంబంధించిన ఫోటోలు,



విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కింగ్‌హై ప్రావిన్స్, టిబెట్‌కు సమీపంలో ఉంటుంది. ఆ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. కింగ్‌హై పక్కన ఉండే గ్జిన్జియాంగ్ ఉయ్‌గుర్‌లో మంగళవారం మరోసారి భూమి కంపించింది. భూకంపం కారణంగా ప్రాణనష్టాన్నితగ్గించేందుకు పూర్తిస్థాయి సహాయక చర్యలు చేపట్టాలని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. తక్షణ సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, గాయపడినవారికి తక్షణమే చికిత్స అందించాలని అధికారులకు స్పష్టంచేశారు. భూకంపం ప్రభావంతో సంభవించే మార్పుల వల్ల పరిస్థితులు మరింత దిగజారకుండా చూడాలన్నారు.

# హెచ్1బి వీసా రెన్యూవల్ ఇక అమెరికాలోనే..

## జనవరి నుంచే అమలు




**వాషింగ్టన్, డిసెంబరు 19:** అగ్రరాజ్యం అమెరికాలో హెచ్1బి వీసాతో ఉద్యోగం చేస్తున్న భారత సంతతి పౌరులకు భారీ ఊరట లభించనుంది. ఇకపై హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం ఇండియాకు రావాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనలలో మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా 20వేల హెచ్1బి వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే యేడాది జనవరిలో ఈ ప్రక్రియను అమల్లోకి తీసుకువచ్చేందుకు అక్కడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అమెరికాలోని భారత సంతతి ఉద్యోగులకు ఊరట లభించనుంది. ఈ వీసా రెన్యూవల్‌కు సంబంధించి విధివిధానాలపై ప్రస్తుతానికి స్పష్టత లేదని, ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని బ్లూమ్ బర్గ్‌లా వెల్లడించింది. ఈ ప్రాసెస్‌కు సంబంధించి వైట్ హౌస్ యంత్రాంగం ఈ నెల 15న చర్చించి ఆమోదం తెలిపింది. హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం వీసా హోల్డర్లు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు.గతంలో వీసా రెన్యూవల్ కోసం హెచ్1బిహోల్డర్లు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. పక్క దేశాలకు లేదా మాతృదేశానికి వెళ్లి అక్కడి నుంచి రెన్యూవల్ దరఖాస్తు చేసుకునేవారు. గత జూన్‌నెలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా ప్రకటించింది.



# ఐస్‌లాండ్‌లో పేలిన అగ్నిపర్వతం ఉబికివస్తున్న లావా

**ఐస్‌లాండ్, డిసెంబరు 19:** ఐస్‌లాండ్ దేశంలో నైరుతి భాగంలో సోమవారం రాత్రి అగ్నిపర్వతం పేలుడు సంభవించింది. ఆ అగ్నిపర్వతం నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికివస్తున్నది. దాంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఐస్‌లాండ్ వాతావరణ విభాగం అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. అగ్నిపర్వతానికి సమీపంలోని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూమి కింది శిలలు ద్రవంగా మారడంతో ఐస్‌లాండ్‌లో కొన్ని వారాల క్రితం పలు భూకంపాలు సంభవించాయి. వాటి ప్రభావతంతో ఇప్పుడు రెయిక్‌జాన్స్ ద్వీపకల్పంలో అగ్నిపర్వతంలో పేలుడు సంభవించింది. అగ్నిపర్వతం పేలుతుందన్న అంచనాల నేపథ్యంలో నాలుగువేల మందిని ఖాళీ చేయించారు. ఐస్‌లాండ్ రాజధానికి దక్షిణంగా హగాఫెల్‌కు దగ్గరలో ఉన్న అగ్నిపర్వతం పేలిందని ఐస్‌లాండ్ అధికారులు తెలిపారు. కాగా, అగ్నిపర్వతం విస్ఫోటనం పరిమాణం, కచ్చితమైన ప్రదేశాన్ని నిర్ధారించడానికి కోస్ట్‌గార్డ్ హెలికాప్టర్ బయలుదేరింది. ఇదిలా ఉంటే ఐస్‌లాండ్ దేశంలో మొత్తం 33 అగ్నిపర్వతాలు ఉన్నాయి. ఇవి తరచుగా పేలుతుండటంతో ఐస్‌లాండ్ ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు.

# శబరిమలలో భారీ రద్దీ, తొక్కిసలాట, లాఠీఛార్జి

**తిరువనంతపురం, డిసెంబర్ 19:** శబరిమలలో అయ్యప్ప భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. అయ్యప్ప భక్తుల రద్దీతో శబరిగిరులు కిక్కిరిసిపోతున్నాయి. పంబ నుంచి శబరిమల వరకు అయ్యప్ప భక్తులతో భారీ క్యూలైన్ ఏర్పడింది. దీంతో అధికారులు అయ్యప్ప భక్తుల్ని మధ్యలో నిలిపివేస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఇలా చేస్తున్నామని వారు చెబుతున్నారు. ఇక, భక్తులల్ని నియంత్రించే క్రమంలో పోలీసులు వారిపై ఇప్పటికే పలుసార్లు లాఠీచార్జ్ చేశారు. దీంతో కేరళ ప్రభుత్వంపై పోలీసులపై అయ్యప్ప భక్తులు మండిపడుతున్నారు. అయితే, అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో కంపార్ట్‌మెంట్ అన్ని కిక్కిరిసిపోయాయి. స్వామి దర్శనంకోసం దాదాపు 16 గంటలకుపైగా సమయం పడుతుంది. శబరిమల మార్గమధ్యంలోనే భక్తుల్ని గంటల తరబడి పోలీసులు నిలిపివేస్తున్నారు. దీంతో ఆలయ ట్రస్ట్ బోర్డు ట్రావెన్స్‌కోర్ తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి నిల్చుని ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. దాదాపు 10గంటలకు పైగా భక్తులు మార్గమధ్యంలోనే నిలుచుని ఉండాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 2కిలో మీటర్లకు పైగా క్యూలో వేచి ఉన్న అయ్యప్పభక్తులు నిలుచున్నారు. భారీ క్యూ కారణంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తొక్కిసలాట తర్వాతకూడా మారని కేరళ ప్రభుత్వం, ట్రావెన్స్‌కోర్‌తీరు, అధికారులు పోలీసుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితిఏర్పడిందని భక్తులు అంటున్నారు.

# విపక్ష ఎంపిల సస్పెన్షన్ వేళ లోక్‌సభలో 'క్రిమినల్ లా బిల్లుల'పై చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, సాక్ష్యాధార చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందిన మూడు నేర శిక్షాస్మృతి బిల్లుల పై లోక్‌సభ చర్చ చేపట్టింది. లోక్‌సభలో 2,3 వంతుల మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు అనంతరం ఈ బిల్లులపై దిగువ సభలో చర్చ జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ యేడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తొలిసారి ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే వీటిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో తాజా శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తర్వాత వీటిల్లో కొన్ని మార్పులు చేసి, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య బిల్లు 2023 పేరుతో మళ్లీ కొత్తగా బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిపై మంగళవారం లోక్‌సభ చర్చ చేపట్టింది.




శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లులను ఆమోదించుకోవాలని కేంద్రం ఆశిస్తోంది. అయితే విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేళ ఈ బిల్లులపై లోక్‌సభలో చర్చ జరుగుతుండటం గమనార్హం. పార్లమెంట్‌లో ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై చర్చకు పట్టుబట్టి నిరసన వ్యక్తం చేసిన విపక్ష సభ్యులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభలో 95, రాజ్యసభలో 46 మందిని సభల నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్షాల సంఖ్య మూడో వంతుకు పడిపోయింది. ఈ మూకుమ్మడి సస్పెన్షన్‌పై విపక్షాలు భగ్గుమన్నాయి.

కొన్ని కీలకమైన చట్టాలను ఏకపక్షంగా పార్లమెంట్‌లో ఆమోదిం చుకునేందుకే తమను సస్పెండ్ చేశారంటూ ప్రతిపక్ష ఎంపిలు కేంద్రంపై మండిపడ్డారు.

# ఎర్రసముద్రంలో ఏకకాలంలో రెండు నౌకలపై దాడి

**సన, డిసెంబరు 19:** ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలే లక్ష్యంగా దాడులను మరింత తీవ్రం చేశారు. 'స్వాన్ అట్లాంటిక్' అనే వాణిజ్య నౌకపైకి యెమెన్‌లోని తమ ఆధీనంలో ఉన్న భూభాగం నుంచి ఓ డ్రోన్, యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారు. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. సరిగ్గా స్వాన్ అట్లాంటిక్‌పై దాడి జరిగే సమయంలోనే మరో బల్క్ కార్గో షిప్ ఎం/వి క్లారాకు అత్యంత సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఈ రెండు దాడుల్లో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు తమకు సమాచారం లేదని యుఎస్ సెంట్రల్ కమాండ్ చెప్పింది. మరోవైపు హౌతీ వర్గాలు మాత్రం ఈ నౌకలకు ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉండడంతోనే దాడి చేశామని వెల్లడించాయి. తాము చేసే కాల్స్‌కు నౌకలోని సిబ్బంది స్పందించకపోవడంతో బలప్రయోగానికి దిగినట్లు వెల్లడించాయి. కాగా స్వాన్ అట్లాంటిక్ నౌక నార్వేకు చెందినదిగా తెలుస్తోంది.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చించేందుకు అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్, టెల్ అవీవ్‌లో ఉన్న వేళ ఈ దాడి జరగడం విశేషం. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ, ఎర్ర సముద్రంలో నౌకలపై జరుగుతున్న దాడులపై చర్చించేందుకు పశ్చిమాసియాలోని రక్షణ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నౌకల రక్షణ కోసం తాము 'ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్'ను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ బహుళపక్ష భద్రతా కార్యక్రమంలో వివిధ దేశాలతో సంయుక్త సముద్ర బలగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి ఎర్ర సముద్రంలో కార్యకలాపాలు పర్యవేక్షించే 'టాస్క్ ఫోర్స్ 153' నాయకత్వం వహిస్తుందని చెప్పారు. ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న వివిధ దేశాల నౌకలపై జరుగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ప్రాంతీయ శక్తులు సమష్టిగా పోరాడాలని పేర్కొన్నారు. యెమెన్ నుంచి హౌతీ తిరుగుబాటుదారులు నిర్లక్ష్యంగా చేస్తున్న దాడులు వాణిజ్యానికి, నౌకల్లోని అమాయక సిబ్బందికి, అంతర్జాతీయ చట్టాలకు ప్రమాదకరంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ప్రారంభించిన




కార్యక్రమంలో బ్రిటన్, బహ్రెయిన్, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, సీషెల్స్, స్పెయిన్ భాగస్వాములు కానున్నాయి.

# ఆరు నెలల్లో రూ.3వేల కోట్లు స్వాహా!



## పేలుడు పదార్థాలు ఉన్నా పట్టించుకోని అధికారులు

## పోలీసులు ప్రజారక్షకులా, వైఎస్సార్సీతొత్తులా?: సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** దేశంలోనే అతిపెద్ద కుంభకోణం నెల్లూరు జిల్లా మైనింగులో జరిగిందని, తెల్లరాయి (క్వాడ్జ్) పై సుమారు రూ.3వేలకోట్లు, సిలికాలో రూ. 5వేలకోట్ల పైచిలుకు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. తాడిపర్తి గ్రామంలో సత్యాగ్రహ శాంతియుత నిసనన చేస్తున్న సోమిరెడ్డిని అర్ధరాత్రి రెండుగంటలకు చొక్కాపట్టుకుని వ్యానులో వేసుకుని చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో వేసిన దానిపై, మంగళవారం అల్లీపురంలోని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుస్తుం మైన్స్ 37 ఎకరాలు, భారత్ మైన్ దాదాపు 70 ఎకరాలని వాటికి మైనింగ్ లీజులేదని, కనీసం వారికి రెన్యువల్ కూడా చేయలేదన్నారు. ఆయా మైన్లలో క్వాడ్జ్‌ని దోపిడీ చేస్తుంటే అక్కడ వెళ్ళామన్నారు. దోపిడీ చేస్తున్న వారిపై హైకోర్టు చర్యలు తీసుకోమని చెప్పినా అధికారులు, పోలీసులుకాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. మైనింగ్ వద్దకు తాను వెళ్ళానని అక్కడ కేజీఎఫ్-3సినిమా కనిపించిందన్నారు. 14హిటాచ్‌లు, పేలుడు పధార్థాలు అన్నింటిని జిపిఎస్ పెట్టిమరీ చీఫ్ సెక్రెటరీ, డిజిపి, డిఎంజికి అందరికి ఆధారాలను పంపించానని, అక్కడ నుండే ఫోనులో కలెక్టర్, ఎస్పీలకి మైనింగ్ దగ్గర పరిస్థితులను వివరించానని వారికి చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారికి సిగ్గుగా అనిపించడం లేదాని ఆయన ప్రశ్నించాడు. ప్రాణాంతకమైన ఇల్లీగల్‌గా పేలుడు పధార్థాలను వాడుతుంటే ఎస్పీ ఏమి చేస్తున్నాడని మండిపడ్డాడు. ఈపేలుడు పధార్థాలు అసంఘటిత వ్యక్తులకు దొరికితే ఏమౌతుందనే ఆలోచన భయాన్ని గొలుపుతోందని, ఐఏఎస్, ఐపిఎస్‌ల పవర్ ఏమైపోయిందని ఆయన ప్రశ్నించాడు. కాకాణి బాస్‌కి ప్రతినెల లోటస్‌పాండ్‌కి కమిషన్‌లు చేరుతున్నాయన్నారు. జగన్ పేరు చెప్పుకుని సైదాపురం, పొదలకూరు, గూడూరు మండలాలను ఎమ్మెల్యే నుంచి ఇన్‌చార్జులు ఊర్లు పంచుకున్నారని సోమిరెడ్డి మండిపడ్డాడు. అధికారులు అవేమీ పట్టించుకోకుండా కిమ్మనకుండడాన్ని చూస్తూంటే ప్రజాప్రతినిధులా లేక వైసీపీ తొత్తులో అర్థం కావడంలేదన్నారు. శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తుంటే అర్ధరాత్రి నన్ను ఒక దోపిడీ దొంగలాగా పోలీసులు ఎత్తి జీపులో వేస్తారని చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ట్రాన్స్‌జెండర్‌తో కలిసి వైసీపీ రౌడీమూకలతో తనను కొట్టేందుకు పంపాడంటే ఎంత నికృష్టుడో ఈ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అర్థం చేసుకోవచ్చన్నాడు.

ట్రాన్స్‌జెండర్స్ తనను ఆశీర్వదించి అక్కడ వెళ్ళిపోయారన్నారు. మరలా పోలీసులు వాళ్ళని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే ఎన్నోచోట్ల న్యాయంకోసం పోరాటం చేస్తుంటే కేసులు పెడుతున్నారని, ఇక్కడ కూడా పేలుడు పధార్థాలు మేమే అక్కడ పెట్టినట్లు మామీదే కాకాణి ఆధ్వర్యంలో పోలీసులు కేసులు పెడతారేమోనని, ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి వెనకాడబోనని ఆయన తెలిపారు. త్వరలోనే మా ప్రభుత్వం వస్తోందని, కాకాణితో సహా ఎవరిపైనా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. సీఎంకి ప్రత్యేకమైన చట్టాలు ఏమీలేవని, ఆయన అవినీతికి పాల్పడితే శిక్షపడకుండా ఉండేందుకు చట్టం ఉందాని సోమిరెడ్డి నిలదీశారు. కలెక్టర్ స్పందన కార్యక్రమంలో మీడియా సమక్షంలో డిడి మైనింగ్ అధికారే స్వయానా క్వారీల్లో తవ్వకాలకి ఎలాంటి అనుమతులు లేవని చెప్పినా కలెక్టర్, ఎస్పీలకి ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడానికి మీకు సిగ్గులేదాని చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తాడు. పార్టీలకి అతీతంగా కలిసికట్టుగా అవినీతిని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించాడు.

# ఏపిని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

- ఎస్ ఇబి అబ్కారీ శాఖ అధికార యంత్రాంగానికి సిఎం జగన్ ఆదేశాలు
- డ్రగ్స్, గంజాయిలకు సంబంధించి ఫిర్యాదులకు 14500 టోల్ ఫ్రీ నెంబరు



**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు, రాష్ట్రంలో ఎక్కడా నార్కోటిక్స్ ఎక్కడా కన్పించకూడదన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలన్నారు. ఆ మేరకు సీఎం జగన్ ఎస్ఈబీ అబ్కారీ శాఖ అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు, అబ్కారీ శాఖ దృష్టి పెట్టాలన్నారు.ఈ విషయాన్ని రెండు శాఖలు దృష్టిపెట్టి నియంత్రించాలన్నారు.రెండు శాఖలు కలిసి సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా.విక్రయంపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు.యువత మత్తు పదార్థాలు,,మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజి,విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు.విద్యాసంస్థల్లో మాదక ద్రవా ్యల ఆనవాళ ్ళ ఉండకూడదన్నారు,పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే.అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టా ్టలన్నారు. అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ ్డకట్ట వేస్తోంది.ఎక్కడికక్కడ మత్తుపద్దారాలను నియంత్రించే దశలో చర్యలను చేపట్టింది. క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాలు,కాలేజీలపైన పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యచరణ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామో ఎప్పటికప్పుడు తనకు కచి ్చతంగా సమాచారం అందించాలన్నారు.గంజాయి విషయంలో చాలా నిశితంగా దృష్టి పెట్టి చర ్యలు తీసుకోవాలన్నారు,రా ష్ట్రంలో గంజాయి వినియోగం,అక్రమ రవాణా అధికంగా ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయనే ప్రచారం విస్తృతంగా ఉంది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నివేదికలో రాష్ట్రంలో అత్యధికంగా మాదక ద్రవ్యాలు పట్టివేత,సంబంధిత కేసులు అధికంగా ఉన్నాయనే విషయం వెల్లడైంది.ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టింది.ఎక్కడిక్కడ నిఘాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుంది.విశాఖ,విజయవాడలో యువత డ్రగ్స్ ప్రభావం అధికంగా ఉందనే అంశంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎక్కడెక్కడ డ్రగ్స్,గంజాయిల లభ్యతపై ప్రభుత్వం ఆరా తీసిమరి చర్యలు చేపట్టింది. నార్కోటిక్స్‌కు వ్యతిరేకంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో భారీ హోర్డింగ్స్ పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.విద్యా సంస్థల ప్రాంగణంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి నిఘా చర్యలు ఉండాలన్నారు.

# పెనుకొండ వైఎస్సార్సీలో టెన్షన్.. టెన్షన్..

- పార్టీ ముఖ్యులతో సమాలోచనలు - పరిశీలనలో బోయ మురళీ కృష్ణ, పొగాకు రామచంద్ర పేర్లు

**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** పెనుకొండ రాజకీయం చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ తరుపున ఎవరిని బరిలోకి దింపుతారన్నది హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు దేశం పార్టీ నుంచి పెనుకొండ స్థానానికి బికె.పార్థసారధి పేరు దాదాపు ఖరారైందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్న నేపథ్యంలో ఆ స్థానానికి వైసీపీ తరుపున ఎవరిని బరిలోకి దింపుతారో నన్నది టిడిపి, వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయం నుంచి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పిలుపు వచ్చింది. సోమవారం నుంచి విజయవాడలో శంకర్‌నారాయణ మకాం వేశారు. సోమ, మంగళవారాల్లో పార్టీ ముఖ్యులతో చర్చలు జరగలేదని, ఇంకా కొలిక్కి రావాల్సి ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీ తరుపున శంకర్‌నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లేనని శంకర్‌నారాయణ మద్దతు దారులు చెబుతున్నారు. ఆ మేరకు శంకర్‌నారాయణ మద్దతు దారులకు సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో కూడా మంగళవారం పెట్టినట్లు తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాకు వైసీపీ తరుపున పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న శంకర్‌నారాయణ ప్రస్తుతం పెనుకొండ టికెట్టే ఆశిస్తున్నారు. నాలుగు నెలల క్రిందట హిందూపురం ఎంపిగా వెళ్లేందుకు సిద్ధంగా ఉండని, వైసీపీ రీజనల్ ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేకు చెప్పారు. అయితే తాను పెనుకొండ నుంచే పోటీ చేస్తానని సీఎం సార్‌ని ఒప్పిస్తానని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ చెబుతూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో శంకర్‌నారాయణను వైసీపీ అధిష్టాన వర్గం విజయవాడకు పిలిపించింది. ఆయనకు ఏం చెప్పి పంపిస్తారో వేచి చూడాలి. పెనుకొండ నుంచి వైసీపీ టికెట్టును ఆశిస్తున్న వారిలో బోయ మురళీ కృష్ణ, పొగాకు రామచంద్ర, రమాకాంత్‌రెడ్డి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. బోయ మురళీ కృష్ణ, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఒక ఉన్నత పోలీస్ అధికారికి సమీప బంధువు, రొద్దం మండలం దంచెపల్లి వద్ద మురళీ కృష్ణ ఒక ఆలయాన్ని కూడా కట్టించినట్లు తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఓబిసి సెల్‌లో పని చేసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలియవచ్చింది. పెనుకొండ మండలం అమ్మవారి పల్లికి చెందిన పొగాకు రామచంద్ర కూడా టికెట్ ఆశిస్తున్నారు. వాల్మీకి సామాజిక రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా పొగాకు రామచంద్రను వైసీపీ అధిష్టాన వర్గం గతంలో నియమించింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలతో వాల్మీకి కారో ్పరేషన్ చైర్మన్ అయ్యారు. అదే విధంగా సోమందేపల్లి మండలానికి చెందిన రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.రమణారెడ్డి సోదరి సానే ఉమాదేవిలు కూడా టికెట్టు ఆశిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రస్తుతం వైసీపీ అధిష్టానం వద్ద మాలగుండ్ల శంకర్‌నారాయణ, బోయ మురళీకృష్ణ, పొగాకు రామచంద్ర పేర్లు ప్రముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ మళ్లీ టికెట్ తెచ్చుకుని ఎన్నికల బరిలో దిగాలని తహతహలాడుతున్నారు. మాలగుండ్ల శంకర్‌నారాయణ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూడాలి. ఇదే సమయంలో మాలగుండ్ల శంకర్‌నారాయణ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసే ముందుగా ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు టిడిపిలోకి వెళ్లే అవకాశం ఉందని అలాంటి వారితో వైసీపీ పార్టీ ముఖ్యులు సమావేశం ఏర్పాటు చేసి మమేము మీకు అండగా ఉంటామని చెప్పిన తర్వాతే అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేస్తే బాగుంటుందని పెనుకొండ ప్రాంతానికి చెందిన వైసీపీ సానుభూతి పరులు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో మాలగుండ్ల శంకర్‌నారాయణ ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకులపై యాదృచ్ఛికమో.. కక్ష పూరితమో.. కానీ దాదాపు 36 కేసులు నమోదు అయ్యాయని, ఆ సామాజిక వర్గానికి చెందిన మండల నాయకులు ఎమ్మెల్యేపై కోపంగా ఉన్నారని కొందరు వైసీపీ నాయకులు చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో అన్ని వైపుల నుంచి ఆలోచించి, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని నియమించాలని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, వైసీపీ సానుభూతి పరులైన ఎ మ్మెల్యే వ్యతిరేక వర్గం చెబుతోంది. ఎమ్మెల్యే అనుకూల వర్గం నాయకులు ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు చేపట్టలేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఎన్నో మేలు చేశారని ఎమ్మెల్యే శంకర్ నారాయణను అభినందించే వారు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధిష్టాన వర్గం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



## ముఖ్యమంత్రి చొరవతో రేణిగుంట చేరిన గుండె

## అవయవదానంతో చిరంజీవి అయిన రాజేశ్వరరావు

**రేణిగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఓ నిండు ప్రాణాన్ని కాపాడడానికి అధికారులు గ్రీన్ ఛానల్ ఆపరేషన్ ద్వారా గుండెను ప్రత్యేక విమానంలో మంగళవారం విశాఖపట్నం నుంచి రేణిగుంటకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి ప్రాణపాయ స్థితిలో వారికి అమర్చడానికి తిరుపతి పద్మావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. వివరాలు ఇలా... శ్రీకాకుళం జిల్లా టెక్కిలి మండలం రావివలసకి చెందిన రాజేశ్వరరావుకు బ్రెయిన్ డెడ్ అయింది. ఆయన కుటుంబ సభ్యులు అవయవదానినిక అంగీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

దీంతో శ్రీకాకుళం నుంచి ఆయన గుండె హెలికాప్టర్‌లో వైజాగ్ చేరుకుంది. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి పంపారు. రేణిగుంట విమానాశ్రయం వచ్చిన అవయవాన్ని విమానాశ్రయం నుంచి గుండె అవసరం ఉన్న వారికి అమర్చడానికి రోడ్డు మార్గంలో యుద్ధ ప్రాతిపదికన తిరుపతి పద్మావతి ఆస్పత్రికి పంపించారు.

# 22న జోనల్ రైల్వే వారోత్సవాలు

- జిఎం అవార్డులకు 77 మంది ఎంపిక

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 19 ప్రభాతవార్త** భారతీయ రైల్వే 68వ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 22న దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ విశిష్ట రైల్ సేవా పురస్కారాలను ప్రధానం చేయనున్నారు. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 22న శుక్రవారం రైల్ నిలయంలోని ఆడిటోరియంలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వివిధ విభాగాలకు ఇప్పటికే సమర్థత షీల్డులను ప్రకటించిన విషయం విధితమే. అలాగే జోన్ పరిధిలోని వివిధ డివిజన్లలోని ఆయా విభాగాల్లో పని చేస్తున్న 77 మంది సిబ్బందికి జిఎం వ్యక్తిగత అవార్డులను జైన్ అందజేస్తారు. గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఇ (టిఆర్‌డి)గా పని చేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డితో పాటు, గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేసిన వై.బాలాజీ కిరణ్, గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో డిఎంఓగా వైద్య సేవలు అందించిన డాక్టర్ కె.శశికాంత్‌రెడ్డి, డిజిఎంగా పని చేస్తున్న ఎ.శ్రీధర్, డిఇఎన్‌లుగా పనిచేస్తున్న రితీష్‌కుమార్ (నాందేడ్), కె.శ్రీధర్ (విజయవాడ), కె.దినకర్ ప్రణీత్ (సికింద్రాబాద్), నిర్మాణాల విభాగంలో ఏఎన్‌టిఇగా పని చేస్తున్న కె.రామకృష్ణలు ఎంపికయ్యారు.

అలాగే జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఇద్దరు, అకౌంట్స్‌లో ఒకరు కమర్షియల్05 మంది, విద్యుత్ విభాగంలో-13, ఇంజినీరింగ్-17 మంది, నిర్మాణాల విభాగంలో ఇద్దరు, మెకానికల్-13, పర్సనల్ విభాగంలో ఇద్దరు, మెడికల్‌లో ఇద్దరు, ఆపరేటింగ్ విభాగంలో 11, యస్ అండ్ టి విభాగంలో నలుగురు,

సెక్యురిటీ విభాగంలో ఇద్దరు, స్టోర్స్‌లో ఇద్దరు, క్రీడల విభాగంలో ఒకరికి చొప్పున మొత్తం 14 విభాగాలలో పని చేస్తున్న 77 మంది సిబ్బందికి జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ 2023 విశిష్ట రైల్ సేవ పురస్కారాలను ప్రధానం చేయనున్నారు.

# కేంద్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరో రూ.5858 కోట్లు అప్ప

- వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**విజయవాడ,డిసంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరో రూ.5858 కోట్లు అప్పుగా తీసుకునే అవకాశం లభించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ స ్వయంగా ఈ విషయాన్ని వెల్లడిచేసారు.కేంద్రం ఈ మొత్తాన్ని ఏపీకి ప్రభుత్వానికి అందేవిధంగా చర్యలు తీసుకుంటుంది.విద్యుత్తు రంగంలో సంస్కరణలను అమలు చేసినందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఏపీకి 0.5శాతం రుణాలు పొందేందుకు ఆంధ్రప్రదేశ్‌కు ఈ అవకాశం కల్పించింది.విద్యుత్తు సంస్కరణల్లో ప్రధానంగా మూడు అంశాలను అమలులోకి తీసుకుని వచ్చినందుకుగాను కేంద్ర ఆర్థిక శాఖ ఈ అవకాశం కల్పించింది.2021-22 ఆర్థిక సంవత్సరంలో 12 రాష్ట్రాలు ఈ అవకాశాన్ని దక్కించుకోగా 2022-23 ఆర్థిక సంవత్సరం ఆరు రా ష్ట్రాలకే ఈ అవకాశం దక్కింది.15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మార్కెట్ నుంచి అదనపు రుణాలు పొందేందుకు కేంద్రం ఆర్థిక శాఖ అనుమతిని ఇస్తున్నట్లు వివరించారు.అస్సాం,కేరళ, రాజస్థాన్,సిక్కిం,పశ్చిమబెంగాల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు అదనపు రుణాలను పొందేందుకు అవకాశం కల్పించారు.దాంతో రూ.3716 కోట్లు రుణం తీసుకుంది.

## అటవీ ఫలసాయం రూ.14 లక్షల లక్ష్యం పూర్తి

## : డివిజనల్ మేనేజర్ పార్వతీశం

**రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజనల్ జిసిసి కార్యాలయం పరిధిలో ఈఏడాది జిసిసి లక్ష్యం రూ.30 కోట్లు 30 లక్షలు కాగా, ఇప్పటివరకూ రూ.20 కోట్ల 65 లక్షలు ప్రగతినిసాదించడం జరిగిందని రంపచోడవరం డివిజనల్ మేనేజర్ పార్వతీశం అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా జరిగిన ఉజ్వల పథకంలో జిసిసి భారత్ గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ అల్లూరి జిల్లా పరిధిలో రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, మారేడుమిల్లి సొసైటీలు, ఏలూరు జిల్లాలో కె.ఆర్.పురం సొసైటీలు రంపచోడవరం డివిజనల్ కార్యాలయం పరిధిలో ఉన్నాయన్నారు. ఈఏడాది ఏప్రిల్ నుండి నవంబరు నెలాఖరు వరకూ రూ.18లక్షలు అటవీ ఫలసాయ లక్ష్యం కాగా, రూ.14 లక్షలు లక్ష్యం పూర్తి అయ్యిందన్నారు.భద్రాచలంలో కిలో రూ.220లు, కిలో రూ.109లు వంతున మిర్చిని రూ.90లక్షలు విలువైన 1000 క్వింటాళ్ల మిర్చిని జిసిసి ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈమిర్చిని కె.ఆర్.పురంలో మిర్చి యూనిట్ ద్వారా పౌడర్ తయారు చేసి ప్యాకింగ్ అనంతరం మార్కెట్‌కు తరలించడం జరుగుతుందన్నారు. కె.ఆర్.పురంలో సూపర్ బజారు, కాఫీ యూనిట్ రూ.18లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయడం పూర్తి అయ్యిందన్నారు. ముసిడి పిక్కలు రూ.60లు నుండి రూ.70ల ధర పెరిగిందని అన్నారు. తిప్పతీగకు డిమాండ్ ఉందన్నారు. 2లారీలు తిప్పతీగ కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. కిలో రూ.10లు తీగ ధర అని వెల్లడించారు. జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు హైవే నుండి క్లియిరెన్స్ ఆదేశాలు రావాలన్నారు. ఈకార్యక్రమంలో మారేడుమిల్లి జిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజారెడ్డి, అడ్డతీగల బారత్ గ్యాస్ మేనేజర్ జి.చంద్రశేఖర్, అక్కౌండెంట్ జి.గౌరమ్మ, గ్యాస్ సిబ్బంది బ్రహ్మాజీ, వెంకటేష్, ముంగారి శ్రీనివాస్, అప్పారావు పాల్గొన్నారు.

# ఎన్నారైల సేవలను జనసేన మరవదు: పవన్‌కళ్యాణ్



మంగళవారం రాత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎన్నారైలు

**అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ఎదుగుదల కోసం ప్రవాసభారతీయులు, ముఖ్యంగా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సహకారం ఎన్నటికీ మరువలేనని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. ఆశయాలను కాపాడుకుంటూ, రాష్ట్ర భవిషనయత్‌కోసం చేసే ఈ ప్రయాణంలో ఎన్నారైలు తమ వంతు సహకారం అందిస్తూ ముందడుగు వేయటం జనసేన ప్రస్థానంలో గుర్తుండిపతుందని అన్నారు. మంగళవారం సాయంత్రం ఇక్కడి జనసేన కేంద్రకార్యాలయంలో పార్టీ ఆస్ట్రేలియా కన్వీనర్ కొలికొండ శశిధర్ ఆధ్వరనయంలో యూకే, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, జర్మనీ, నెదర్లాండ్‌కు చెందిన జనసేన ఎన్నారై బృందం పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను కలిశారు.. పార్టీ సహాయనిధికి రూ.1.30 కోట్లను విరాళంగా అందించారు.. రాష్ట్ర భవిష్యత్‌కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎన్నారైలు పేర్కొన్నారు... అనంతరం పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రవాస భారతీయుల సేవలను జనసేన ఎప్పటికీ మరవదు అని అన్నారు. పార్టీ ముందుకు వెళ్లటంలో ఎన్నారైలు అందిస్తున్న మద్దతు, చేస్తున్న కృషి అమోఘం అని అన్నారు.

# ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల బకాయి రూ.వెయ్యి కోట్లు

- మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి
- రాష్ట్రంలో విచ్చలవిడగా కల్తీమద్యం, మాదకద్రవ్యాల అమ్మకాలు

అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో తాండవిస్తున్న ఆరోగ్య విపత్తుని కప్పిపుచ్చుకోవటానికే జగన్‌రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష, ఆరోగ్యశ్రీ పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి విమర్శించారు..

57నెలల వైకాపా పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన 35లక్షల మంది జగన్‌రెడ్డి అమ్మిస్తున్న కల్తీమద్యంతో ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు.

మంగళవారం ఆయన ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. తమ ఆరోగ్యాలు కాపాడుకోవటానికి ఆస్తులు అమ్ముకునే దుస్థితి నేడు రాష్ట్రంలోఉందన్నారు. ఆ మాత్రం స్తోమత లేక 30వేల మంది ప్రాణాలుకోల్పోయారన్నారు.

సిఎం తన ధనదాహంతో కల్తీ మద్యం అమ్మిస్తూ లక్షలాది ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారని దుయ్యబట్టారు. రూ.2లక్షల కోట్ల విలువైన నాసిరకం మద్యాన్ని జగన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో అమ్మించారని అన్నారు. ఈమొత్తంలో లక్ష కోట్ల సొమ్ము జగన్‌రెడ్డి, వైకాపామద్యం మాఫియాకు చేరిందన్నారు. రూ.2లక్షలకోట్ల విలువైన మద్యాన్ని పేదలతో తాగించి, 30వేల మంది ప్రాణాలు తీసి, 30లక్షల మందిని అనారోగ్యంపాలుచేసిన ఘనత జగన్‌రెడ్డిదే అన్నారు.

పేదల కష్టార్జితం వారి భార్యాపిల్లలు తినాలని, కానీ ఆసొమ్మును జగన్‌రెడ్డి కల్తీమద్యం అమ్మకాల ద్వారా తన ఖజానాకు చేర్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో వైద్యప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలియజేస్తూ నీతి ఆయోగ్ వెల్లడించిన ర్యాంకింగ్స్ సమాచారం చూస్తే జగన్‌రెడ్డి పాలనలో ప్రజారోగ్యం ఎంత అధమంగా ఉందో తెలుస్తోందన్నారు.

ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు హయాంలో దేశంలో4వస్థానంలో ఉన్న ఏపి ఇపుడు జగన్ జమానాలో10వ స్థానానికి దిగజారిందన్నారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు ఉన్న బకాయిల సంగతి గురించి సిఎం మాట్లాడాలని అన్నారు. జగన్‌రెడ్డి అసమర్థతతో కరోనా సమయంలో 50వేల మంది ప్రాణాలు పోయాయన్నారు.

అంతేకాకుండా రాష్ట్రంలో సాగుతున్న మాదకద్రవ్యాల అమ్మకాలతో దాదాపు 1750మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తెదేపా హయాంలో చంద్రబాబు 22 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారని, ఇపుడు జగన్ కేవలం 5 మాత్రమే తీసుకొచ్చారన్నారు.

పేదల ఆరోగ్యం, వారి ప్రాణాలు కాపాడాలనే చిత్తశుద్ధి జగన్‌కు ఉంటే తక్షణమే కల్తీమద్యం, మాదక ద్రవ్యాలను రాష్ట్రంలో లేకుండా చేయాలన్నారు.

ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల బకాయిలు రూ.వెయ్యి కోట్లను వెంటనేచెల్లించాలన్నారు.

ప్రచారపిచ్చి,

అక్రమార్జన కోసం ప్రజల ఆరోగ్యాన్ని గాల్లో దీపంలా మార్చిన జగన్‌రెడ్డికి వచ్చేఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెబుతారని మాల్యాద్రి వ్యాఖ్యానించారు.

# వైద్యరంగంలో నూతన విప్లవానికి నాందిపలికిన సిఎం జగన్

## రూ.25లక్షలు విలువచేసే వైద్యం ఉచితంగా అందేలాచర్యలు

## వైద్యరంగంలో పెద్దఎత్తున్న నియామకాల్లో రోల్‌మోడల్‌గా ఏపి

## వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డుల పంపిణీలో మంత్రి రజనీ



**అమరావతి, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యశాఖలో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలను తీసుకొచ్చారని ఆరోగ్య, వైద్య విద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజనీ అన్నారు.. మంగళవారం గుంటూరు భారత్‌పేటలోని 140వ వార్డు సచివాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు రూ.25లక్షల వరకు పెంపుదలపై అవగాహన కార్యక్రమం,. ఆధునీకరించిన స్మార్ట్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి రజనీముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు రూ.25 లక్షల విలువైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందేలాచర్యలు తీసుకోవటం ద్వారా సిఎం జగన్ సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు.. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతోజీవించాలన్న మహోన్నతమైన ఆలోచనలతో దివంగత సిఎం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి ప్రాణంపోస్తే,సిఎం జగన్ మరింత బలోపేతం చేస్తున్నారని అన్నారు.. గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో1059 ఉన్న వైద్య చికిత్సలను సిఎం 3,257కు పెంచి పేదల ఆరోగ్యం, ఉచిత వైద్యంకు అడుగులు ముందుకు వేస్తున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 2007లో దివంగత సిఎం వైఎస్సార్ ప్రారంభిస్తే,పది సంవత్సరాల తర్వాత ఇదే పథకాన్ని ఆయుష్మాన్ భారత్ పేరుతో కేంద్రం అమలు చేయటంతో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.. గత ప్రభుత్వంలోఐదు సంవత్సరాల్లో ఆరోగ్యశ్రీ పథకానికి దాదాపు రూ.5,100 కోట్లు ఖర్చుపెడితే ప్రస్తుతం పేదల ఆరోగ్యానికి భరోసాకల్పించేందుకు మనసున్న సిఎం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.4000 కోట్లు ఖర్చు చేయటం జరుగుతుందన్నారు.. గతంలో నెట్‌వర్క్ ఆసుపత్రులు 715 ఉంటే, ప్రస్తుతం 2,350కి ఊగా ఎన్ ప్యానెల్ ఆసుపత్రులను పెంచి పేదలకు పూర్తిస్థాయిలో ఉచితంగా మెరుగైన వైద్యం అందించటం జరుగుతోందన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

**ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం**
**'ఇండియా'ను జీర్ణించుకోని ప్రధాని మోడీ సర్కార్**
**గ్యాస్‌దాడి పార్లమెంటరీ వ్యవస్థకు మచ్చ**
**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్**


మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆయన అనుచర బృందం 'ఇండియా' అనే పదాన్ని కూడా జీర్ణించుకోవడంలేదని దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు ప్రజల కోసం ఒక్కటై నిరసిస్తున్నాయని తెలంగాణ రవాణశాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లోకి ప్రవేశించిన అగంతకులు సభ్యులపై టియర్‌గ్యాస్ వదిలిన ఘటన దేశ పార్లమెంటరీ వ్యవస్థకే మచ్చ అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ భద్రతపై ప్రశ్నిస్తే 77 మందిని మోడి ప్రభుత్వం చట్టసభల నుంచి సస్పెండ్ చేయడం దారుణమని ఆవేదన చెందారు. విద్వేషాలు నింపుతూ నియంతవలే మోడీ ఈ దేశాన్ని పరిపాలిస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా విద్వేషాలకు వ్యతి రేకంగా ప్రజాస్వామ్యం రావాలని ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పాదయాత్ర చేశారు. భారతదేశ వ్యవస్థని చిన్నాభిన్నం చేస్తున్నారని ఎవరైనా ప్రజల పక్షంగా గొంతు విప్పితే బిజెపి అనుబంధ సంస్థలు సిబిఐ, ఇడి, ఐటి దాడులు చేసి అణిచివేత ప్రయోగి స్తున్నాయని ఆరోపించారు.

బిజెపి కార్యకర్తలను రక్షించు కోవడానికి ప్రభుత్వం ప్రయ త్నం చేస్తున్నదని మేం దేశభక్తులమని చెప్పుకొనే ఎంపిలు ఈ సంఘటనపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తెలంగాణకు వ్యతిరేకంగా బిజెపి మాట్లాడినా బిఆర్ఎస్ ఎందుకు నోరు మెదపడంలేదని ప్రశ్నించారు. పార్లమెంటు మీద దాడి జరిగినా ప్రతిపక్షాల ఎంపిలను సస్పెండ్ చేసినా బిఆర్ఎస్ ఎంపిలు మాట్లాడరు అని అన్నారు. గతంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు టిఆర్ఎస్ ప్రభుత్వం లేదా బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిఇందా అని పొన్నం ప్రభాకర్ నిలదీశారు. రాష్ట్రఆర్థిక పరిస్థితి ఏవిధంగా వుందో శ్వేతపత్రం ద్వారా ప్రజలకు తెలుపుతాం అని ఆయన ప్రకటించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడిన మాటలు కెటిఆర్ హరీశ్‌రావులు చెప్పించారా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుతం మారింది, దానికి అనుగుణంగా వ్యవహరించాలి అని ఆయన చెప్పారు. మీరు చేసింది బంగారమైతే ప్రజలు మార్పు కోరుకునేవారు కాదని భాష్యంచెప్పారు. ఆటో కార్మికులకు అండగా వుంటాం ఆరుగ్యారెంటీ స్కీంలు వంద రోజుల్లో అమలు చేస్తాం అని ఆయన ప్రకటించారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని రద్దు చేయాలి

**బస్‌భవన్ ముట్టడికి ఆటో కార్మికుల యత్నం**

**సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తాం : మంత్రి పొన్నం**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని వెంటనే రద్దు చేయాలన్న డిమాండ్‌తో మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఆటో కార్మికులు బస్ భవన్ ముట్టడికి యత్నించారు. పలు డిమాండ్ల పరిష్కరించాలంటూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ క్రమంలో బస్ భవన్ వైపు ఆటో కార్మికులు దూసుకెళ్లే యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుండటంతో తమ కుటుంబాలు ఇబ్బందులలో పడుతున్నాయని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు, ప్రైవేటు సంస్థల నుంచి రుణాలు తీసుకుని ఆటోలు, సెవన్ సీటర్లను కొనుగోలు చేశామనీ, ఇప్పుడు మహాలక్ష్మి పథకంతో ప్యాసింజర్లు లేక ఆర్థికంగా నష్టాల పాలయ్యామని పేర్కొన్నారు. తమ ఆటోలలో ఎక్కువగా మహిళలు, కళాశాల విద్యార్థినులే ప్రయాణిస్తుంటారనీ, ఇప్పుడు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో వారంతా బస్సుల్లోనే ప్రయాణిస్తు న్నారని వెల్లడించారు. తమ జీవనోపాధిని దెబ్బ తీస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగా ఓలా, ఊబెర్, రాపిడోలతో కూడా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వాటిని కూడా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఆటో డ్రైవర్ల సమస్యపై దృష్టి సారిస్తాం : మంత్రి పొన్నం**

ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఆయన స్పందించారు. ఈ మేరకు ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

## కొవిడ్ కొత్త వేరియంట్‌పై ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

**మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్**



**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** కొత్త కోవిడ్ వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 13న పార్లమెంటులో నిందితుల కలర్ స్ప్రే అటాక్ చేశారని, రెండు దశాబ్దాల క్రితం అందే రోజున పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అటాక్ చేశారన్నారు. ఈ రెండు ఘటనల్లో కుట్రకోణం దాగి ఉందన్నారు. ఇందులో పాత్రదారులు, కుట్రదారులు ఎవరో తెలుసుకోవాలని స్పీకర్ దర్యాప్తు సంస్థలను ఆదేశించిందన్నారు. నిందితులు తాము వాడిన ఫోన్‌లు పగులగొట్టి దర్యాప్తు సంస్థలకు ఆదారాలు దొరకకుండా చేశారన్నారు. ఇటీవల శాసనసభకు జరిగిన రాష్ట్రాల్లో పరాజయం పాలైన కాంగ్రెస్ ఈ ప్రయత్నం చేస్తుందన్నారు. పాత్రదారులు, కుట్రదారులు ఎవరనేది త్వరలోనే తెలుస్తుందన్నారు. దర్యాప్తు సంస్థలకు ప్రతిపక్షాలు సమయం ఇవ్వాలన్నారు. కరోనా వేరియంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలని, ప్రజల భయాందోళన చెందవద్దన్నారు. జెఎన్ 1 వేరియంట్‌పై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నారు. కొత్త వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదన్నారు. ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా మాస్కు ధరించాలన్నారు.

గతంలో వ్యాక్సిన్ తీసుకున్న వారికి కొత్త వేరియంట్‌ను తట్టుకునే శక్తి ఉందన్నారు. కేంద్రం విడుదల చేసిన గైడ్‌లైన్స్‌ను ప్రజలు తప్పక పాటించా లన్నారు. కోవిడ్ వ్యాప్తి చెందకుండా అందరూ సహకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## సిసిఎస్, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై కొత్వాల్ సమీక్ష

**మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులకు ఆదేశం**


సిసిఎస్, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో నేరాల నివారణ, సైబర్ నేరాల కట్టడికి తీసుకోవాల్సి న చర్యలు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నాడు ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో తన కార్యాలయంలో కమిషనర్ ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, డిసిపి శిల్పవల్లి, మహిళా భద్రతా విభాగం డిసిపి కవిత ఇతర అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సాధారణ నేరాల నివారణకు తీసుకుం టున్న చర్యలను మరింత పగడ్బందీగా అమలు చేయాలని, నేరగాళ్ల పట్టివేత, శిక్షల అమలు విషయంలో తాత్సా రం చేయరాదని ఆదేశించారు. కేసుల విచారణ లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా ఆలస్యం జరగరాదని, శిక్షల శాత ం మరింత పెంచాలని ఆయన కోరారు. సైబర్ నేరాల నివారణకు మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, ఈ విభాగం పోలీసులు వృత్తి పరంగా మరింత నైపుణ్యం పెంపొందించుకోవాలని కొత్వాల్ ఆదేశించారు. విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించే వారు, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.

## మేడిగడ్డ అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించాలి

**కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లోపాలను దాచిన గత ప్రభుత్వం**
**పార్లమెంట్ భద్రతపై చర్చకు భయపడుతున్న బిజెపి సర్కారు**
**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుకు కారణమైన అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపి అసలు నిందితులను చట్టపరంగా శిక్షించాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ సిబిఐ విచాణకు ఆదేశించాలని ఢిల్లీ హైకోర్టులో నవంబర్ 25న మేం పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. మేడిగడ్డ నిర్మాణంలో జరిగిన లోపాలను బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో దాచిపెట్టిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయనని కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటి సంస్థ నివేదిక ఇచ్చింది కాని ఆనాటి ప్రభుత్వం అటువంటిది జరుగలేదనని బుకాయించిందని విమర్శించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు దానికి అనుబంధంగా ఏర్పాటుచేసి అనేక నిర్మాణాల లోపాలను గత ప్రభుత్వం దాచిపెట్టింది. పార్లమెంట్ భద్రతపై చర్చకు బిజెపి మోడి పాలకులు భయపడుతున్నారని హేళన చేశారు. 78 మంది ఎంపిలను ఒకే రోజు సస్పెండ్ చేయడం పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారి అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో ఇద్దరు అగంతకులు ప్రవేశించి భయభ్రాంతులు చేయడం దానిపై స్పందిచేవారిని అడ్డుకోవడం ఇదేనా వికసిత భారత్ అంటే అని ఎకసెక్కాలు చేశారు. హోమ్‌మంత్రి ఎందుకు స్పందించడంలేదు పార్లమెంట్‌పై దాడి జరిగిన రోజునే ఇది జరగడం సిగ్గుచేటు అని అన్నారు.

## కండక్టర్ కుటుంబానికి బాసటగా టిఎస్ఆర్టీసి

**ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం : సజ్జనార్**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమానికి టీఎస్ఆర్టీసీ అదిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్థిక ప్రయోజనాలతో కూడిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్‌గా ఉద్యోగుల ఖాతాలను యాజమాన్యం మార్చడం జరిగిందని చెప్పారు. మంగళవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన కండక్టర్ అంజయ్య కుటుంబానికి సజ్జన్నార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూ.40 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్‌తో ర్యాష్ డ్రైవింగ్ కారణంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించే అంజయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. ఇంటిపెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలిచిందనీ, వారు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఉచిత ప్రమాద బీమా ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు.

## ఓటమి జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదు

**సభ్యులను సస్పెండ్‌చేసి సమావేశాలు నడుపుతున్న కేంద్రం**
**కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మృత్యుంజయం**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు ప్రభుత్వం వచ్చి 10 రోజులు కూడా కాలేదు అపుడే శాపనార్థాలు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్వేషం కక్కుతున్నారని కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మృత్యుంజయం విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తే మాకు కూడా అవకాశం ఇవ్వాలని హరీష్‌రావు వాదించడం విడ్డూరంగా వుందని అన్నారు.

పది సంవత్సరాలు మీరు దోచుకున్నది ప్రజలకు కనిపిస్తున్నది కాబట్టే ప్రజలు మిమ్మల్ని ఓడించారు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆయన వివరించారు. నీటిపారుదల, ఆర్థిక, విద్యుత్ శాఖలలో తీవ్ర దోపిడి జరిగిందని మృత్యుంజయం తెలిపారు. ఎందరో ముఖ్యమంత్రులను దగ్గర నుంచి చూశా కానీ రేవంత్‌రెడ్డిలా వేగంగా చురుకుగా గతంలో ఎవరు పనిచేయలేదని మృత్యుంజయం కితాబు ఇచ్చారు. ఒక్కొక్క హామీ అమలు చేస్తుంటే బిఆర్ఎస్ బెంబేలెత్తుతున్నారు. ప్రపంచంలో గొప్ప ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తో ఎన్ని వేల ఎకరాలకు నీరు ఇచ్చారని నిలదీశారు. కాళేశ్వం నుంచి కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్లనుంచి కెసిఆర్ కుటుంబానికి ముడుపులు ముట్టాయని అన్నారు. బిజెపి మదం ఎక్కి 94 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి సమావేశాలు నడుపుకుంటున్నదని విమర్శించారు.

## రికార్డుల మాయం.. తలసాని ఓఎస్డీపై విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని తెలిసి పశుసంవర్ధక కార్యాలయంలో రికార్డుల మాయమైన కేసుకు సంబంధించి మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్‌డీ గుండమరాజు కళ్యాణ్‌ను నాంపల్లి పోలీ సులు మరోమారు విచారించారు. నగరంలోని మాసాబ్‌టాంక్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కీలకమైన డాక్యుమెంట్లు తస్కరించడంతోపాటు ఫర్నీచర్‌ను ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి కళ్యాణ్‌తో పాటు మరో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి వారం రోజుల క్రితమే కళ్యాణ్‌ను పోలీసులు విచారించారు. ఆదనపు సమాచారం కోసం సోమవారం కళ్యాణ్ న్యాయవాదుల సమక్షంలో సుదీర్ఘంగా విచారించారు. డిసిపీ శ్రీనివాస్, ఎసిపి సంజయ్ కుమార్, సిఐ బేగరి అభిలాష్ విచారించి మొత్తం రికార్డు చేశారు. కేసుకు సంబంధించి కళ్యాణ్ నుంచి కీలకసమాచారంరాబట్టినట్లు సమాచారం.

## నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

**రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జెఎసి డిమాండ్**


అభివాదం చేస్తున్న జెఎసి నాయకులు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయినందున తక్షణమే అదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. వారం రోజుల్లోగా ప్రభుత్వం అదుకోకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని జెఎసి హెచ్చరించింది. మంగళవారం ఎఐటియుసి భవన్‌లో జెఎసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో జెఎసి నాయకులు బి.వెంకటేశం, వి.కిరణ్ తదితరులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకానికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆటో వృత్తిని నమ్ముకున్న తమకు న్యాయం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆటో డ్రైవర్లకు ఇఎస్ఐతో కూడా ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచాలని, ఆటోలకు ప్రభుత్వమే బీమా సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో నిరుద్యోగులకు, గ్రేటర్ హైదరాబాద్‌లో కొత్త ఆటోలకు పర్మిట్లు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు అశోక్‌మాదిగ, బిక్షపతియాదవ్, లతీఫ్, ఉమర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లాసెట్ కౌన్సెలింగ్ తుది విడతలో 3,331 సీట్ల కేటాయింపు

**23 వరకు కాలేజీల్లో చేరాలి**

**అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్‌బాబు**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిం చిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ రెండో, ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. తుది విడతలో లాసెట్‌లో 3331 సీట్ల కేటాయింపు చేసినట్టు లా సెట్ కౌన్సెలింగ్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో విడతలో కన్వీనర్ కోటాలో 34447 సీట్లు ఉండగా.. వాటిలో 3331 సీట్లను కేటాయించారు. సీటు పొందిన వారు నేటి(బుధవారం) నుంచి 23 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మొత్తం 10,375 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 3331 మందికి సీట్ల కేటాయింపు చేశారు. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 4064 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 1903 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో 927 సీట్లు అందబాటులో ఉండగా.. వాటిలో మూడు సంవత్సరాల కోర్సులో 3589 సీట్లను.. 5 సంవత్సరాల కోర్సులో 1579 సీట్లను.. ఎల్ఎల్ఎంలో 744 సీట్లను కేటాయించారు. మొత్తంగా 5912 సీట్లను మొదటి విడత సీట్ల కేటాయింపులో చేపట్టగా అందులో 3729 మంది కాలేజీల్లో చేరారు. రెండో విడతలో 3 సంవత్సరాల కోర్సులో 2097 సీట్లను, 5 సంవత్సరాల కోర్సులో 793 సీట్లు, ఎల్ఎల్ఎంలో 441 సీట్లను కలిపి మొత్తం 3331 సీట్లను కేటాయించారు.

## సిసిఎస్ జాయింట్ సిపిగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్


సిసిఎస్ జాయింట్ సిపిగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాత వార్త:** నగర సిసిఎస్ జాయింట్ పోలీసు కమిషనర్‌గా నియమితులైన ఎ.వి రంగనాథ్ మంగళవారం బాధ్యతలు చేబట్టారు. బషీర్ బాగ్‌లోని సిసిఎస్ కార్యాలయంలో ఇప్పటి వరకు ఆ బాధ్యతలు నిర్వహించిన గజారావు భూపాల్ నుంచి ఆయన బాధ్యతలు చేబట్టారు. ఇంతకు ముందు రంగనాథ్ సిటీ ట్రాఫిక్ డిసిపిగానూ, జాయింట్ పోలీసు కమిషనర్‌గానూ పనిచేయడం తెలిసిందే. కొంతకాలం వరంగల్ కమిషనర్‌గా కూడా ఆయ న పనిచేశారు. ఈ సందర్భంగా సిసిఎస్ అధికారులు రంగనాథ్‌కు స్వాగతం పలికి అభినందించారు.

**ట్రాఫిక్ డిసిపిగా బాధ్యతలు చేబట్టిన సుబ్బరాయుడు**


ట్రాఫిక్ 1 డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బరాయుడు

ఇదిలావుండగా హైదరాబాద్ నగర ట్రాఫిక్ డిసిపి 1 గా సుబ్బరాయుడు మంగళవారం బాధ్యతలు చేబట్టారు. ఎన్నికల సమయంలో రామగుండం కమిషనర్‌గా వున్న ఆయనను ఎన్ని కల సంఘం బదలీ చేయడం తెలిసిందే. దీని తరువాత కొత్త సర్కారు ఆయనను సిటీ ట్రాఫిక్ డిసిపిగా ని యమించింది. పబ్లిక్ గార్డెన్స్ వద్ద గల సిటీ ట్రాఫిక్ కాంప్లెక్స్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేబట్టారు.

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా

**పరిశ్రమ ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి**


మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన దిల్ రాజు, రాఘవేంద్రరావు, సి.కల్యాణ్, గొట్టిముక్కల పాండురంగారావు తదితరులు

**హైదరాబాద్ డిసెంబరు 19, ప్రభాతవార్త:** సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి (టిఎఫ్‌సిసి) అధ్యక్షుడు, నిర్మాత దిల్‌రాజు ఆధ్వర్యంలో లోటస్‌పాండ్‌లోని మంత్రి నివాసంలో కలిసి సత్కరించారు. దర్శకులు కె.రాఘవేంద్ర రావు, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ గొట్టిముక్కల పాండురంగారావు, ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేశ్ బాబు, సుధాకర్‌రెడ్డి, సునీల్ నారంగ్, దామోదర్, ప్రసాద్, సి.కల్యాణ్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ఫిల్మ్‌ఛాంబర్ సభ్యుడు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు మంత్రిని కలిసి వారిలో ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రితో చర్చించిన సినీపెద్దలు, సిఎం రేవంత్‌రెడ్డికి సినీపరిశ్రమ తరపున ఘన సన్మానం చేయాలని నిర్ణయించుకున్నట్లు మంత్రికి వివరించారు. సినీ పరిశ్రమ సమస్యలపై సాను కూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిశ్రమ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేయమన్నట్లు హామీ ఇచ్చారు.

# ఐపిఎల్ వేలంలో రికార్డు బ్రేక్

## రూ.24.75 కోట్లు కొల్లగొట్టిన స్పీడ్‌స్టర్ స్టార్క్

## కమిన్స్‌ను రూ.20.5 కోట్లకు దక్కించుకున్న హైదరాబాద్ సన్‌రైజర్స్




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ 17వ సీజన్ మినీ వేలంలో ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ సంచలనం సృష్టించాడు. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన 2024 ఐపీఎల్ వేలంలో గత రికార్డులన్నింటినీ స్టార్క్ బద్దలు కొట్టాడు. ఈ లెఫ్ట్‌ర్మా పేసర్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికాడు. 24.75 కోట్ల రూపాయలతో తన సహచరుడు ప్యాట్ కమిన్స్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ వేలంలో ఇప్పటి వరకూ 20.5 కోట్ల రూపాయలతో ప్యాట్ కమిన్స్‌ను రికార్డును తాజాగా స్టార్క్ అధికమించాడు. 2 కోట్ల రూపాయల కనీస ధర ఉన్న ఈ యార్కర్ కింగ్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటాన్స్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు తగ్గేదేలే అన్నట్లు స్టార్క్ కోసం ప్రయత్నించాయి. కానీ చివరకు కోల్‌కతా భారీ ధరకు స్టార్క్‌ను కొనుగోలు చేసింది. ఇదే వేలంలో ఆసిస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 20.50 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. 2 కోట్ల రూపాయల బేస్ ప్రైజ్ వద్ద ప్రారంభమైన బిడ్డింగ్‌లో సన్‌రైజర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు కమిన్స్‌ను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాయి. చివరకు ఈ బిడ్డింగ్ నుండి బెంగుళూరు డ్రాప్ అవ్వడం వల్ల కమిన్స్‌ను హైదరాబాద్ సొంతం చేసుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధిక ధరకి కొనుగోలైన ఆటగాళ్లుగా స్టార్క్, కమిషన్స్ నిలిచారు. కాగా వీరిద్దరూ ఆస్ట్రేలియా బౌలర్లే కావడం విశేషం. మరోపక్క న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ కూడా తొలిసారి వేలంలోనే భారీ ధరకు అమ్ముడయ్యాడు. అతడిని చెన్నై సూపర్ కింగ్స్ 14 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో మిచెల్ అద్భుతమైన ప్రదర్శన కనపర్చాడు. 9 ఇన్నింగ్స్‌లో 60 సగటుతో 552 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో టాప్ 5 భారీ కొనుగోళ్లలో స్టార్క్, కమిన్స్ కాకుండా ఇంగ్లాండ్‌కు చెందిన శామ్ కరన్ 18.50 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా, ఆస్ట్రేలియాకు చెందిన కామెరూన్ గ్రీన్‌ను 17.50 కోట్ల రూపాయలకు ముంబాయి ఇండియన్స్, ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకున్నాయి. అలాగే భారత్‌కు చెందిన హర్షల్ పటేల్‌ను 11.75 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్, వెస్టిండీస్‌కు చెందిన అల్జారి జోసెఫ్‌ను 11.50 కోట్ల రూపాయలకు బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ వేలంలో పాడుకున్నాయి. కాగా యువ ఆటగాళ్లు సమీర్ రిజ్వీ, శుభమ్ దూబేలు జాక్ పాక్ కొట్టారు. జాతీయ జట్టుకు ఇంత వరకూ ఆడని ఈ అన్‌క్యాప్డ్ ప్లేయర్స్‌ను వేలంలో ఎవరూ ఊహించని ధర దక్కించుకున్నారు. ఫినిషర్ అయిన శుభమ్ దూబేను రాజస్థాన్ రాయల్స్ 5.8 కోట్ల రూపాయలతో దక్కించుకోగా, సమీర్ రిజ్వీని చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 8.4 కోట్లతో సొంతం చేసుకుంది. దేశవాళీలో విదర్భకు ఆడే శుభమ్ దూబే ఎడమ చేతి వాటం బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. ఫినిషర్‌గా గుర్తింపు దక్కించుకున్న దూబేను దర్కించుకోవడానికి రాజస్థాన్ రాయల్స్‌తో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్‌లు పోటీ పడ్డాయి. అయినా చివరకు రాయల్స్ అతడిని పాడుకుంది. అన్ క్యాప్ట్ బ్యాటర్ల జాబితాలో 20 లక్షల రూపాయల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన దూబే ఏకంగా 5.8 కోట్ల రూపాయలు దక్కించుకోవడం గమనార్హం. అతడి కనీస ధరకు ఇది 29 రెట్లు అధికం. మిడిలార్డర్‌లో మెరుపులు మెరిపించే దూబే ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఏడు ఇన్నింగ్స్‌లో 221 పరుగులు చేశాడు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన రిజ్వీ కోసం చెన్నై, గుజరాత్‌లు పోటీ పడ్డాయి. అన్‌క్యాప్డ్ లిస్ట్‌లో ఉన్న రిజ్వీ కూడా 20 లక్షల రూపాయలతో బరిలోకి దిగి ఏకంగా 8.4 కోట్ల రూపాయల ధర దక్కించుకున్నాడు. రిజ్వీ కోసం ఢిల్లీ కూడా పోటీలోకి వచ్చినా ఆల్ రౌండర్ కోసం చూస్తున్న సీఎస్‌కే అతడి కోసం భారీ ధరకు కూడా వెనుకాడ లేదు. ఇటీవలే ముగిసిన యూపీ టీ 20 లీగ్‌లో 9 ఇన్నింగ్స్‌లోనే 455 పరుగులు చేశాడు. అదే విధంగా వెస్టిండీస్ ఆటగాడు రోవ్‌మన్‌ను 7.4 కోట్ల రూపాయలకు ఢిల్లీ క్యాపిటల్స్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్‌ను 6.80 కోట్ల రూపాయలకు హైదరాబాద్ సన్‌రైజర్స్, భారత్ ఆటగాడు ఉమేశ్‌యాదవ్‌ను 5.8 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్, దక్షిణాఫ్రికాకు చెందిన గెరాల్డ్ కోయెట్జీను 5 కోట్ల రూపాయలకు ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. అలాగే ఇంగ్లాండుకు చెందిన క్రిస్ వోక్స్‌ను 4.2 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్, హ్యారీ బ్రూక్‌ను 4 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్, భారత్‌కు చెందిన శార్దూల్ ఠాకూర్‌కు 4 కోట్ల రూపాయలతో చెన్నై సూపర్ కింగ్స్, న్యూజిలాండ్ రచిన్ రవీంద్రను 1.8 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ వేలంలో దక్కించుకున్నాయి.

# వార్నర్‌ను బ్లాక్ చేసిన సన్ రైజర్స్

## అభిమానుల ఆగ్రహం




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ అభిమానులంతా వార్నర్ బాయ్ అని పిలుచుకునే ఈ ఆసిస్ ఓపెనర్‌ను సన్ రైజర్స్ తన ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాలలో బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని స్వయంగా వర్నేరే స్క్రీన్ షాట్స్ తీసి మరీ వెల్లడించాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఏకైక ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని అందించిన డేవిడ్ వార్నర్‌కు మరో అవమానం జరిగినట్లయింది. దీంతో హైదరాబాద్ అభిమానులు ఈ ఫ్రాంచైజీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2021లో అతడిన కెప్టెన్సీ నుండి తప్పించి దారుణంగా అవమానించిన హైదరాబాద్ సన్స్ రైజర్స్ మరోసారి ఇప్పుడు అదే పనిచేసింది. అసలేం జరిగిందనేఇ తెలుసుకుంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం-2024 సందర్భంగా ఆసీస్ సూపర్ స్టార్స్ పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్‌లు భారీ ధర దక్కించుకున్న విషయం తెలిసిందే కమిన్స్‌కు 20.50 కోట్ల రూపాయలు వెచ్చించిన హైదరాబాద్ సన్ రైజర్స్ ట్రావిస్ హెడ్‌కు 6.8 కోట్ల రూపాయలకు పెట్టింది. ఈ ఇద్దరికీ శుభాకాంక్షలు చెప్పేందుకు గాను వార్నర్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలని చూశాడు. కానీ సన్ రైజర్స్ మాత్రం వార్నర్‌ను బ్లాక్ చేసింది. సన్ రైజర్స్ తనను బ్లాక్ చేసిందని స్క్రీన్ షాట్స్ షేర్ చేస్తూ ట్రావిస్ హెడ్ షేర్ చేసిన పోస్టును రీపోస్ట్ చేయాలని ప్రయత్నిస్తే సన్ రైజర్స్ నన్ను బ్లాక్ చేసిందని ట్విట్టర్ వేదికగా వెల్లడించాడు. వార్నర్ ఈ పోస్టు చేసిన వెంటనే అతడి అభిమానులు హైదాబాద్ ఫ్రాంఛైజీపై తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వార్నర్‌ను సారధిగా తప్పించిన అతడిని అవమానించింది చాలక ఇప్పుడు ఇలా కూడా చేసి సన్ రైజర్స్ మరింత దిగజారిందని మండిపడుతున్నారు. తమ జట్టుకు ఆడి ట్రోఫీ కూడా అందించిన సారధిపై ఆ జట్టుకు ఏ మాత్రం గౌరవం లేదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.


# బౌలర్లకు అనుకూలంగా క్రికెట్‌లో కొత్త రూల్

## బ్యాట్, బంతి మధ్య రసవత్తర పోరు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** టీ 20 క్రికెట్ అంటే సాధారణంగా బౌండరీల వర్షం కురుస్తుంది. ఎంతటి బౌలర్ అయినా 20 ఓవర్ల ఆటలో బ్యాటర్లపై ఆధిపత్యం చూపించడం చాలా అరుదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అయితే బ్యాటర్ల దెబ్బకు బౌలర్లు బలవ్వాల్సిందే. ఫ్రీ హిట్, పవర్ ప్లే అంటూ బ్యాటర్లకు ఎన్నో అనుకూల మార్పులు చేయడం బౌలర్ల పాలిట శాపంగా మారింది. అయితే బౌలర్లకు ఊరటనిస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) ఒక కొత్త రూల్‌ను ప్రతిపాదించింది. ప్రధానంగా బ్యాట్, బంతి మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఇకపై ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించారు. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే నిబంధన ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు చాన్స్ ఇచ్చారు. ఈ ప్రయోగాత్మక నిబంధన విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు ఈ నిబంధన కొనసాగనుందని బారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఇంపాక్ట్ రూల్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఫిట్ నెస్ లేని ఆటగాళ్లతో పాటు, విశ్రాంతి కావాలనుకున్న వారికీ ఈ రూల్ బాగా కలిసొచ్చింది. అయితే ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్లకు అవసకాలు రావట్లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మరి ఓవర్‌కు రెండు బౌన్సర్ల నిబంధన బౌలర్లకు మారుతుందో లేదో చూడాల్సి ఉంది.

# అంతరిక్షం నుంచి తొలిసారి విడియో ప్రసారం

## లేజర్ కమ్యూనికేషన్‌తో సాధ్యం చేసిన నాసా!



**వాషింగ్టన్, డిసెంబర్ 19:** అంతరిక్ష పరిశోధనల్లో నాసా కీలక పురోగతిని సాధించింది. లేజర్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా అంతరిక్షం నుంచి తొలి అల్ట్రా హెచ్‌డీ వీడియోను భూమికి పంపింది. సుమారు 31 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ వీడియో ప్రసారం కావడం విశేషం. ఇది భూమి, చంద్రుడి మధ్య దూరం కంటే 80 రెట్లు ఎక్కువ 15 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో అంతరిక్షంలోని వ్యోమనౌకలో ఉన్న టాటర్స్ అనే పిల్లి లేజర్ లైట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. డీప్‌స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్ ప్రయోగం లో భాగంగా ఈ వీడియోను ప్రసారం చేసినట్లు ట్వీట్ చేసింది. ఈ సాంకేతికత ద్వారా భవిష్యత్తులో అంతరిక్షం నుంచి భూమి మీదకు డేటా, పొటో/వీడియోలు పంపేందుకు మానవుల అంగారక యాత్రకు ఉపయోగపడుతుందని తెలిపింది. అంతరిక్షంలో అంగారక -గురు గ్రహాల మధ్య ఉంటూ సూర్యుని కక్ష్యలో తిరుగుతున్న గ్రహ శకలం పైకి ఈ ఏడాది అక్టోబరులో నాసో సైక్లీ అనే వ్యోమనౌకను పంపింది. కొద్ది రోజుల క్రితం దీనిలో ట్రాన్సీవర్ భూమి మీదకు విజయవంతంగా లేజర్ సంకేతాన్ని పంపింది. వ్యోమనౌక నుంచి ఎన్‌కోడెడ్ ఇన్‌ఫ్రారెడ్ సిగ్నల్‌ను అమెరికాలోని శాన్ డియాగో కంటీలో ఉన్న కాల్‌టెక్ పలోమర్ అబ్జర్వేటరీ కేంద్రంలోని హాలే టెలిస్కోప్ అందుకుంది. ఆ తర్వాత దానిని కాలిఫోర్నియాలోని నాసా జెట్ ప్రొపల్షన్ పరిశోధనా కళాశాలకు పంపింది. అక్కడ వీకీడ్ చేసినట్లు డీకోడ్‌చేసినట్లు జేపీఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ బిల్ క్లిప్ స్టేయిన్ తెలిపారు. దీంతో మిలియన్ మైళ్ల దూరం నుంచి బ్రాండ్ బ్యాండ్ వీడియోలను ప్రసారం చేయాలన్న తమ లక్ష్యం నెరవేరిందని వెల్లడించారు.

# 255 సార్లు ట్రాఫిక్ ఉల్లంఘించిన స్కూటీ!

## రూ. 1.34 లక్షల జరిమానా

**బెంగళూరు, డిసెంబరు 19:** వాహనాలు రోడ్డు ఎక్కుతున్నాయంటే చాలు.. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిని ట్రాఫిక్ పోలీసులు నిఘా వేసి మరీ పట్టుకుంటారు. తమ వద్ద ఉన్న కెమెరాలతో నెంబర్ ప్లేట్లను క్లిక్‌మనించి చలాన్లు వేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే వాహనదారులు కూడా ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ఓ వ్యక్తి మాత్రం ఏకంగా 255 సార్లు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. దీంతో అతడి స్కూటీపై భారీగా జరిమానాలు విధించారు. ఎంతలా అంటే ఆ స్కూటీ మీద ఉన్న ట్రాఫిక్ చలాన్ల మొత్తం చూసి పోలీసులే నోరెళ్ల బెట్టారు. ఎందుకంటే 255 చలాన్లకు మొత్తంగా రూ. 1.34 లక్షల జరిమానాలు వేశారు. ఈ సంఘటన కర్ణాటక రాష్ట్రంలో జరిగింది. బెంగళూరుకు చెందిన ఎలుమలై అనే వ్యక్తి పేరుమీద ఉన్న స్కూటీ గత రెండేళ్ల నుంచి 255 సార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించింది. ఇందుకు ఆ వ్యక్తికి బెంగ ళూరు ట్రాఫిక్ పోలీసులు రూ. 1.34 లక్షల జరిమానా విధించారు. అయితే ఇటీవల పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల లెక్క తీసిన బెంగళూరు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్.. ఈ వ్యక్తిపై నమోదైన చలాన్లను చూసి ఖంగుతిన్నారు. దీంతో వెంటనే బకాయిలు చెల్లించాలని ఎలుమలైకి నోటీసులు జారీ చేశారు.

# ఆర్థిక వ్యవస్థలను కుదిపేసిన ద్రవ్యోల్బణం!




**ముంబై, డిసెంబరు 19:** కేవలం భారత ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని ద్రవ్యోల్బణం కుదిపేసింది. ప్రజలు కూడా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణ భారాన్ని మోశారు. అక్టోబరులో నాలుగు నెలల కనిష్ట స్థాయి అయిన 4.8శాతానికి పడిపోయింది. అయితే నవంబర్‌లో భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం పుంజుకుని 5.55 శాతానికి పెరిగింది. ముఖ్యంగా ఈ నెలలో ఆహార ద్రవ్యోల్బణం 8.70శాతంగా నమోదైంది. టోకు ద్రవ్యోల్బణం నవంబరులో పెరుగుదలకు యంత్రాలు, ఖనిజాలు, ఆహార వస్తువులతో పాటు ఇతర రంగాలు దోహదపడినట్లు ఇటీవల వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. రిటైల్ ద్రవ్యోల్బణం కాకుండా ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18శాతానికి పెరిగింది. అంతే కాకుండా ఉల్లిపాయల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 101.24శాతానికి పెరిగింది. వరి, పండ్ల ద్రవ్యోల్బణం వరుసగా 10.44 శాతం, 8.37శాతంగా ఉంది. నవంబర్‌లో బంగాళదుంపల ద్రవ్యోల్బణం 27.22శాతం వద్ద తక్కువగా ఉంది. ప్రస్తుతం దేశంలో రిటైల్ ఆహార ధరల కంటే హోల్‌సేల్ ఆహార ధరలలో పెరుగుదల ఎక్కువగా ఉందని బార్క్లేస్ పేర్కొంది. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం ప్రజల జీవన వ్యయాన్ని ప్రభావితం చేసింది. దీని కారణంగా తరచుగా వస్తువులు, సేవల ధరలుపెరుగుదల నమోదైంది. తద్వారా ప్రజలు, కుటుంబాల జీవన వ్యయాలు అనూహ్యంగా పెరుగుతుంది. అలాగే వారి కొనుగోలు స్థోమత తగ్గుతుంది. పెరుగుతున్న ఇంధన ధరలు నేరుగా వస్తువులు, సేవల ధరలను పెంచడం ద్వారా ద్రవ్యోల్బణానికి దోహదం చేస్తాయి. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెరగకపోతే ప్రజలు ఇబ్బందిపడతారని నిపుణులు అంటున్నారు.

# జెఎస్ లాజిస్టిక్స్ లిస్టింగ్ అదుర్స్




**ముంబై, డిసెంబరు 19:** లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ సొల్యూషన్ ప్రొవైడర్ ఎస్‌జె లాజిస్టిక్స్ ఐపిఒ మంగళవారం స్టాక్ మార్కెట్ల లో విజయవంతంగా జాబితా చేయబడింది. ఈ క్రమంలో కంపెనీ గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ షేర్లు ఇష్యూ ధర కంటే 40 శాతం ప్రీమియం రేటు రూ.175 వద్ద ఎన్ఎస్ఇలో జాబితా చేయబడ్డాయి. లిస్టింగ్ అయిన వెంటనే స్టాక్ రూ.181 రేటుకు చేరాయి. అయితే ఐపిఒ లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే ఇన్వెస్ట ర్లు లాభాల స్వీకరణ కోసం అమ్మకాలకు దిగడంతో స్టాక్ ధర 4శాతం మేర తగ్గించి రూ.167.50 వద్దకు చేరుకుంది. ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఐపిఒ డిసెంబరు 12న ప్రారంభమై డిసెంబరు 14న ముగిసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందనను పొందింది. బిడ్డింగ్ చివరి రోజున ఇష్యూ 316 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడి మంగళవారం ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడ్డాయి. దీని ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.48 కోట్లను సమీకరించింది. ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను 121-125 రూపాయలుగా కంపెనీ నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. జెఎస్ లాజిస్టిక్స్ అనేది లాజిస్టిక్స్, సరఫరా గొలుసు పరిష్కారాలను అందించే వ్యాపారంలో నిమగ్నమైన మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్. సంస్థ ముఖ్య సేవల్లో ఫ్రైట్ ఫార్వార్డింగ్, కస్టమ్ క్లియరెన్స్, రవాణా నిర్వహణ సేవలు ఉన్నాయి. పైగా కంపెనీకి రెండు సబ్సిడరీ కంపెనీలు కూడా ఉన్నాయి.

# బియ్యం ధరలపై కేంద్రం కీలక నిర్ణయం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బియ్యం ఎగుమతులపై కేంద్రం గతంలోనే ఆంక్షలు విధించింది. అయినా అంతకంతకూ పెరుగుతూ పోతున్న బియ్యం ధరలు సామాన్యుడికి షాక్ ఇస్తూనే ఉన్నాయి. ఈ పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బియ్యం రిటైల్ ధరను తక్షణమే తగ్గించాలని రైస్ ఇండస్ట్రీ అసోసియేషన్లను కేంద్రం ఆదేశించింది. బాస్మతీయేతర బియ్యం ధరలను సమీక్షించడానికి ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రాను రంగంలోకి దింపింది. రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్‌లో మంచి దిగుబడి, ఎఫ్‌సిఐలో పుష్కలంగా నిల్వలు, ఎగుమతులపై పరిమితులు ఉన్నప్పటికీ బియ్యం ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా బియ్యం వార్షిక ద్రవ్యోల్బణం దాదాపు 12శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశీయ మార్కెట్లో ధరలను సరైన స్థాయికి తగ్గించాలని కోరారు. ఈ ప్రయోజనాన్ని త్వరితగతిన వినియోగ దారులకు అందచేయాలని సూచించారు. అదే సమయంలో లాభార్జనపై ఆచితూచి వ్యవహరించాలన్నారు. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. తగినంత స్థాయిలో నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉన్నట్లు రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ఎఫ్‌సిఐ స్పష్టం చేసింది. ఒఎంఎస్ఎస్ కింద రిజర్వ్ ధర కిలో 29 చొప్పున అందచేయగలమని వెల్లడించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సహేతుకమైన మార్జిన్‌తో వినియోగదారులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని కోరింది. తద్వారా రాబోయే రోజుల్లో బియ్యం ధరలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, ఐటిసి, నెస్లే ఇండియా వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 122.10 పాయింట్లు పెరిగి 71,437.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.45 పాయింట్లు పెరిగి 21,453.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18గా ఉంది. నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. విప్రో, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎఫ్ఎంసిజి వంటి షేర్లు రాణించగా, ఆయిల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఐటి షేర్లు డీలాపడ్డాయి. దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న విమానయాన సంస్థ గోఫస్ట్‌ను కొనుగోలు చేసేందుకు స్పైస్‌జెట్ ఆసక్తి చూపుతున్నట్లు ఆ సంస్థ ధృవీకరించింది. దీంతో మంగళవారం కూడా ఆ కంపెనీ షేర్లు లాభపడ్డాయి.

# వాణిజ్యం

# రెండవ డివిడెండ్‌ను ప్రకటించిన వేదాంత



**ముంబై, డిసెంబరు 19:** వేదాంత సంస్థ తాజాగా రెండవ మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇన్వెస్టర్లకు కంపెనీ ఒక్కో షేరుపై ఏకంగా రూ.11 చొప్పున డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీని కోసం రికార్డు తేదీని ఫిక్స్ చేసింది. కంపెనీ చేసిన అతిపెద్ద ప్రకటనతో సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి స్టాక్ 1.34 శాతం పెరిగి రూ.260.60 వద్ద ఉంది. అయితే మంగళవారం ఎన్ఎస్ఇలో రూ.262.40 వద్ద స్టాక్ ట్రేడింగ్ కొనసాగించింది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం డిసెంబరు 18న మార్కెట్ ముగిసిన తర్వాత అర్హత గల పెట్టుబడిదారులకు రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై 1100శాతం డివిడెండ్ ఇవ్వబడనుంది. రెండవ మధ్యంతర డివిడెండ్ కోసంకంపెనీ డిసెంబరు 27, 2023 ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. అంటే ఈ తేదీ నాటికి షేర్లు కలిగి ఉన్న అర్హులైన ఇన్వెస్టర్లకు డివిడెండ్ సొమ్ము చెల్లించబడుతుంది. దీనికి ముందర మే నెలలో కంపెనీ తన పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.18.50 డివిడెండ్ చెల్లించింది. పైగా ఏప్రిల్ నెలలో అర్హత గల ఇన్వెస్టర్లకు రూ.20.50 డివిడెండ్ ఒక్కో షేరుపై ప్రకటించింది. అంటే మొత్తంగా ఈ యేడాది ఇప్పటి వరకు కేవలం డివిడెండ్ రూపంలోనే ఒక్కో షేరుపై కంపెనీ రూ.50 పెట్టుబడిదారులు అందుకున్నారు. గత నెలలో వేదాంత షేరు ధరలు దాదాపు 9శాతం పెరిగాయి. అలాగే గత యేడాది కాలంలో ఈ షేరు 17శాతం పడి పోయింది. అయిదేళ్లలో వేదాంత కేవలం 30శాతం రాబడిని ఇవ్వడంలో విజయం సాధించింది. వేదాంతా యేడాది గరిష్ట ధర 340.75 రూపాయలుగా ఉండగా, యేడాది కనిష్ట ధర 207.85 రూపాయలుగా ఉంది.

# 'గోఫస్ట్' ఎయిర్‌లైన్స్‌పై స్పైస్‌జెట్ ఫోకస్




**ముంబై, డిసెంబరు 19:** బడ్జెట్ విమానసేవల సంస్థ గోఫస్ట్ నగదు కొరతతో ఈ యేడాది గ్రౌండ్ అయిన సంగతి విదితమే. అయితే దీనిని కొనుగోలు చేసేందుకు తాజాగా స్పైస్‌జెట్ చూస్తున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బలమైన విమానయాన సంస్థను నిర్మించడంలో ఈ కొనుగోలు సహాయపడుతుందని స్పైస్‌జెట్ భావిస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ ఆర్థిక స్థితిని బలోపేతం చేసేందుకు అనుకూలంగా 270 మిలియన్ డాలర్ల మూలధనాన్ని సేకరించేందుకు డైరెక్టర్ల బోర్డు కూడా ఆమోదం తెలిపింది. ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ల సరఫరాలో సమస్యల కారణంగా గో ఫస్ట్ మే 3 నుంచి విమాన సేవలను నిలిపి వేసింది. కంపెనీ ప్రస్తుతం దివాలా పరిష్కార ప్రక్రియను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో స్పైస్‌జెట్ కాకుండా మరో రెండు సంస్థలు గో ఫస్ట్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తిని కనబరిచినట్లు వెల్లడైంది. వీటిలో ఆఫ్రికాకు చెందిన సఫ్రిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, షార్జాకు చెందిన స్పైవన్ ఉన్నాయి. గతంలో గోఫస్ట్ దివాలా ప్రక్రియ కింద ఆఫర్ చేయడానికి గడువు 22 నవంబరు 2023న ముగిసింది. అయితే ఇచ్చిన గడువు సమయంలో ఎవరూ గోఫస్ట్‌ను కొనుగోలుచేసేందుకు ఆసక్తి చూపలేదు. గడువు ముగిసిన తర్వాత రుణదాతలకు గడువును పొడిగించడానికి లేదా లిక్విడేషన్ మార్గంలో కొనసాగడానికి రెండు ఆప్షన్లు ఉన్నాయి. అయితే ఇప్పుడు స్పైస్‌జెట్ దీనిపై ఆసక్తి చూపింది. ఈ వార్తల నేపథ్యంలో గత రెండు రోజులుగా కంపెనీ షేర్లు 29శాతానికిపైగా పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14